

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను


సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 163 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 20 అక్టోబర్ 2025 | వెల : 4/-

పాఠకులకు
ప్రకటనకర్తలకు
ఏజెంట్లకు
దీపావళి
శుభాకాంక్షలు



నేడు దీపావళి సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. కావున రేపు మంగళవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం

# గాంధీ కుటుంబం దేశానికి స్ఫూర్తినిచ్చింది



- ఆ కుట్రలను తిప్పి కొట్టాలి: సీఎం రేవంత్
- గాంధీ కుటుంబం దేశానికి స్ఫూర్తినిచ్చింది
- దేశంలో గాంధీ అనే పదం భారతదేశానికి పర్యాయ పదం
- మూడు తరాలుగా గాంధీ కుటుంబం దేశం కోసం పనిచేస్తోంది
- "గాంధీ కుటుంబంతో సల్మాన్ ఖుర్షీద్ అనుబంధం ఈనాటిది కాదు
- మూడు తరాలుగా వారి కుటుంబం గాంధీ కుటుంబంతో కలిసి పనిచేస్తోంది
- బీఆర్ఎస్ ఓటమికి అసలు కారణం అదే!
- బీఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణమన్న సీఎం రేవంత్
- కొంతమంది దొరల కోసమే ధరణిని తెచ్చారని తీవ్ర ఆరోపణ

హైదరాబాద్

భూమి మీద ఆధిపత్యం కోసం గతంలో యుద్ధాలు జరిగాయని, సర్వేలో తప్పులు చేస్తే ప్రజలు తిరగబడే అవకాశం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సర్వేయర్లుగా శిక్షణ పొందిన అభ్యర్థులకు లైసెన్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టం.. కొంతమంది దొరలకు చుట్టంగా మారిందన్నారు. ఆ చట్టాన్ని అడ్డుపెట్టుకొని భూమి - మిగతా3లో



# రెండేళ్ల తర్వాత బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుంది

- కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలిందే
- తెలంగాణ మళ్లీ పట్టాలు ఎక్కాల్సిందే
- కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ మొదటి దెబ్బ అక్కడే కొట్టబోతుంది
- ఇంతకు ముందు లెక్క ఉండది.. అందరి లెక్కలు తేలుస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు
- ఇంతకు ముందు లెక్క ఉండదు.. అందరి లెక్కలు తేలస్తాం

హైదరాబాద్

పార్టీ ఫిరాయింపులపై మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ మొదటి దెబ్బ జూబ్లీహిల్స్‌లో కొట్టబోతుందన్న కేటీఆర్.. రెండో దెబ్బ రాజేంద్రనగర్ లేదా ఖైరతాబాద్‌లో కొడతాం. కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని దౌర్భాగస్థితిలో ఉన్నాడు. దమ్ముంటే ఉప ఎన్నికకు రావాలి" అంటూ సవాల్ విసిరారు. "రెండేళ్ల - మిగతా3లో

# ఎంఐఎం తొలి జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు చాన్స్



- బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఎంఐఎం తొలి జాబితా విడుదల
- మొత్తం 25 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించిన పార్టీ
- జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు టికెట్లు కేటాయింపు
- ధాకా నుంచి రాణా రంజిత్ సింగ్, సికంద్రా నుంచి మనోజ్ కుమార్ దాస్ పోటీ
- ఆజాద్ సమాజ్ పార్టీ, జనతా పార్టీలతో కలిసి కూటమిగా బరిలోకి
- నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతలుగా జరగనున్న పోలింగ్



## చంద్రుడిపై వాతావరణంపై సూర్యుడి ప్రభావం!

- ఇస్రోకు కీలక సమాచారం పంపిన చంద్రయాన్-2!
- చంద్రుని ఎక్సోస్పియర్, వాతావరణం, ఉపరితలంపై అంతరిక్ష వాతావరణం ప్రభావాన్ని అర్థం చేసుకునేందుకు ఈ సమాచారం సహాయపడుతుంది
- ఇస్రోకు చెందిన చంద్రయాన్-2 లూనార్ ఆర్బిటర్ అంతరిక్ష శాస్త్ర రంగంలో తొలిసారిగా ఈ సమాచారాన్ని సేకరించినట్లుగా వెల్లడి

## మహారాష్ట్రలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు

- అవకతవకలతో కూడిన ఓటర్ల జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే.. అది ఓటర్లకు అవమానకరం
- నకిలీలను గుర్తించేందుకు ఓటర్ లిస్ట్‌లను పరిశీలించాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- "ప్రాంతీయ పార్టీలను అంతం చేసే కుట్ర జరుగుతోంది
- రానున్న ఎన్నికల కోసం రాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు చేరారని తెలిసింది




# మావోయిస్టులకు మద్దతిస్తారా?

- బండి సంజయ్ సంచలన ట్వీట్
- మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోండి
- కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరిక
- లేనిపక్షంలో మీ గుట్టు బయటపడుతుంది
- దేశభద్రతకు ముప్పుగా పరిణమించే వాళ్లు ఎవరైనా సరే తప్పించుకోలేరు
- కేంద్ర సంస్థలు కఠిన చర్యలు తీసుకోబోతున్నాయి
- అంతర్గత భద్రత విషయంలో రాజీలేదు



హైదరాబాద్

ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మార్గదర్శకత్వంలో కేంద్ర సంస్థలు మావోయిస్టు నిర్మూలనకే పరిమితం కావడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. అవినీతి, నేరం, ఉగ్రవాద సంబంధాల నెట్‌వర్క్‌ను సైతం వెలికితీస్తున్నాయని చెప్పారు. మావోయిస్టులకు మద్దతిస్తున్న నేతలు సాయుధ వర్గాలతో సంబంధాలను తెంచుకోవాలని కోరారు. ఈ మేరకు 'ఎక్స్'లో బండి సంజయ్ సంచలన పోస్ట్ పెట్టారు. కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో మావోయిస్టులకు మద్దతిస్తున్న నేతలను హెచ్చరించారు. దేశ భద్రతకు ముప్పుగా పరిగణించే వాళ్లు ఎవరైనా సరే తప్పించుకోలేరు.. అంతర్గత భద్రత విషయంలో - మిగతా3లో




## తమిళనాడులో కొత్త రాజకీయ పార్టీ

- ఈసీకి ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు
- తమిళనాడులో కొత్తగా ఏర్పాటైన రాజకీయ పార్టీ
- రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని హైకోర్టులో పిటిషన్
- 2026 ఎన్నికల్లోపు ఉమ్మడి గుర్తు కోసమే ఈ ప్రయత్నం
- విచారణ చేపట్టిన ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు
- ఆరు వారాల్లోగా వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఈసీకి స్పష్టం
- తమిళనాడు సీఈఓ నుంచి నివేదిక కోసం ఎదురుచూస్తున్నామన్న ఈసీ

# ఆర్టీఏ చెక్‌పోస్టులపై ఏసీబీ దాడులు

## పండుగ టైంలో భారీగా పట్టుబడ్డ అక్రమ నగదు!

- తెలంగాణ ఆర్టీఏ చెక్‌పోస్టులపై ఏసీబీ మెరుపు దాడులు
- దీపావళి పండుగ రద్దీని ఆసరాగా చేసుకుని అక్రమ వసూళ్ల ఆరోపణలు
- సంగారెడ్డి, కొత్తగూడెం, కామారెడ్డి సహా పలు జిల్లాల్లో ఏకకాలంలో సోదాలు
- బోరాజ్ చెక్‌పోస్టులో రూ. 1,26,000 అక్రమ నగదు స్వాధీనం
- వివిధ ప్రాంతాల్లో ప్రైవేట్ వ్యక్తుల నుంచి కూడా భారీగా నగదు సీజ్




హైదరాబాద్

దీపావళి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని ఆర్టీఏ చెక్‌పోస్టుల వద్ద అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రంగంలోకి దిగారు. తెలంగాణ వ్యాప్తంగా పలు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులపై శనివారం రాత్రి నుంచి ఆదివారం వరకు ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో పలుచోట్ల లెక్కల్లో చూపని భారీ మొత్తంలో నగదును స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీఏ చెక్‌పోస్టులపై ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించడం సంచలనం రేపింది. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సలాబత్ పూర్ ఆర్టీఏ చెక్ పాయింట్ వద్ద ఏసీబీ అధికారులు అర్ధరాత్రి సోదాలు నిర్వహించారు. ప్రైవేటు వ్యక్తులు వాహనాల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన ఏసీబీ అధికారులు వారి వద్ద నుంచి రూ. 36 వేలను స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని - మిగతా3లో

# తమిళనాడులో కొత్త రాజకీయ పార్టీ


తమిళనాడులో కొత్తగా ఏర్పాటైన ఒక రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఢిల్లీ హైకోర్టు కేంద్ర ఎన్నికల సంఘాన్ని (ఈసీఐ) ఆదేశించింది. సభ్యుల వెరిఫికేషన్ ప్రక్రియను ఆరు వారాల్లోగా పూర్తి చేసి, రిజిస్ట్రేషన్‌పై తదుపరి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ ఆదేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వివరాల్లోకి వెళితే, తమిళనాడులోని కోయంబత్తూరులో ఈ ఏడాది ఏప్రిల్ 9న 'పార్టీ ఫర్ ది రైట్స్ ఆఫ్ అదర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్' అనే రాజకీయ పార్టీ ఏర్పాటైంది. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 29ఏ కింద పార్టీ రిజిస్ట్రేషన్ కోసం దాని అధ్యక్షుడు రత్న సభాపతి ఏప్రిల్ 29న ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ ప్రక్రియలో జాప్యం జరుగుతోందని, త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ



పార్టీ ఉమ్మడి గుర్తుపై పోటీ చేసే అవకాశాన్ని కోల్పోతుందని ఆందోళన చెందుతూ ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మినీ పుష్కర్ణ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. "తమిళనాడులో 2026 జనవరిలో అసెంబ్లీ ఎన్నికల ప్రకటన వెలువడే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్‌లో జాప్యం జరిగితే, పార్టీ ఉమ్మడి గుర్తుపై పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు" అని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. విచారణ సందర్భంగా, పార్టీ దరఖాస్తుకు సంబంధించిన భౌతిక వెరిఫికేషన్ కోసం అక్టోబర్ 13నే తమిళనాడు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌కు (సీఈఓ) లేఖ రాశామని, అయితే వారి నుంచి ఇంకా సమాచారం అందలేదని ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, వెరిఫికేషన్ ప్రక్రియను వీలైనంత వేగంగా, ఆరు వారాల్లోగా పూర్తి చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఆ తర్వాత రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేసింది.

# చంద్రుడిపై వాతావరణంపై సూర్యుడి ప్రభావం!

చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగి చరిత్ర సృష్టించిన చంద్రయాన్-2.. తాజాగా మరో కొత్త సమాచారాన్ని పంపింది. చంద్రుడిపై సూర్యుడి ప్రభావాన్ని గురించింది. ఈ విషయాన్ని భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ వెల్లడించింది. చంద్రుని ఎక్సోస్పియర్, వాతావరణం, ఉపరితలంపై అంతరిక్ష వాతావరణం ప్రభావాన్ని అర్థం చేసుకునేందుకు ఈ సమాచారం సహాయపడుతుందని ఇస్రో పేర్కొంది. ఇస్రోకు చెందిన చంద్రయాన్-2 లూనార్ ఆర్బిటర్ అంతరిక్ష శాస్త్ర రంగంలో తొలిసారిగా ఈ సమాచారాన్ని సేకరించినట్లుగా వెల్లడించింది. చంద్రయాన్-2 లోని సాంకేతిక పరికరం అయిన ఛేస్-2 సూర్యుడి నుంచి వెలువడే కరోనల్ మాస్ ఎజెక్షన్ చంద్రుడి ఎక్సోస్పియర్‌పై ప్రభావాన్ని పరిశీలించింది. ఈ భారీ సౌర తుఫాను చంద్రుడిని తాకిన సమయంలో చంద్రుని పగటిపూట ఎక్సోస్పియర్‌లో మొత్తం పీడనం అకస్మాత్తుగా పెరిగిందని చంద్రయాన్-2 డేటా తెలిపింది. వాతావరణంలోని అణువులు, వాటి సాంద్రత పది రెట్లు ఎక్కువ పెరిగిందని ఛేస్-2 నమోదు చేసిందని ఇస్రో పేర్కొంది. ఈ సంఘటన 10 మే 2024న జరిగింది. ఈ సమయంలో సూర్యుడి కరోనల్ మాస్ ఎజెక్షన్ల ప్రభావం చంద్రుడిపై పడినట్లుగా ఇస్రో పేర్కొంది. చంద్రుడికి భూమిలా అయస్కాంత క్షేత్రం, దట్టమైన వాతావరణం లేనందున ఈ కరోనల్ మాస్ ఎజెక్షన్‌ల వెలువడిన కణాలు నేరుగా చంద్రుడి ఉపరితలాన్ని ఢీకొట్టినట్లుగా పేర్కొంది. ఈ కణాల ప్రభావం వల్ల చంద్రుని ఉపరితలం నుంచి పెద్ద సంఖ్యలో అణువులు ఎక్సోస్పియర్‌లోకి వెళ్లాయని.. దాంతో అత్యంత సన్నని పొర ప్రతికూలంగా ప్రభావితమైందని ఇస్రో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. సూర్యుడి నుంచి వచ్చే శక్తి, పేలుడు అయిన కరోనల్ మాస్ ఎజెక్షన్‌లు చంద్రుడి వాతావరణాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో చంద్రయాన్-2 మొదటిసారిగా



శాస్త్రీయంగా పరిశీలించిందని చెప్పింది.
ఇది చంద్రుడి ఎక్సోస్పియర్‌ను బాగా అర్థం చేసుకునేందుకు, ఉపరితలంపై అంతరిక్ష వాతావరణాన్ని అధ్యయనం చేసేందుకు ఉపకరిస్తుందని ఇస్రో తెలిపింది. చంద్రయాన్-2 మిషన్‌ను జూలై 22, 2019న శ్రీహరికోట నుంచి %+జూఎ-వీఎ×××-వీ%1 రాకెట్ ద్వారా ప్రయోగించారు. ఈ మిషన్ ఎనిమిది శాస్త్రీయ పరికరాలను మోసుకెళ్లి 20 ఆగస్టు 2019న చంద్ర కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించింది. విక్రమ్ ల్యాండర్‌తో 7 సెప్టెంబర్ 2019న సంబంధాలు కోల్పోయినప్పటికీ.. ఆర్బిటర్ ఇప్పటికీ 100 కి.మీ %ఇ% 100 కి.మీ చంద్ర కక్ష్యలో తిరుగుతూనే ఉన్నది. ఎప్పటికప్పుడు డేటాను సేకరించి ఇస్రోకు పంపుతుంది. చంద్రుడిపై సూర్యుడి ప్రభావాన్ని శాస్త్రవేత్తలు లోతుగా అర్థం చేసుకోవడానికి ఈ డేటా ఎంతో ఉపయోగపడుతుంది శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. భవిష్యత్‌లో చంద్రుడిపైకి పరిశోధనా కేంద్రాలను, మానవ ఆవాసాలను ఏర్పాటు చేయాలని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ క్రమంలో సూర్యుడి కరోనల్ మాస్ ఎజెక్షన్లు పెద్ద సవాల్‌గా నిలిచే అవకావం ఉందని.. వీటిని దృష్టిలో పెట్టుకొని ముందుకెళ్లాల్సి ఉంటుందని ఇస్రో పేర్కొంది.

# ఎంఐఎం తొలి జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు చాన్స్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల రాజకీయాలు వేగంగా మారుతున్న తరుణంలో, అసదు ద్దీన్ ఓవైసీ నేతృత్వంలోని ఏఐఎంఐఎం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఆదివారం నాడు 25 మంది అభ్యర్థులతో తన తొలి జాబితాను విడుదల చేసింది. అయితే, ఈ జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు స్థానం కల్పించడం ఆసక్తికరంగా మారింది. ఎక్కువగా ముస్లిం ఓటు బ్యాంకుపై ఆధారపడే పార్టీగా పేరున్న ఎంఐఎం, ఈసారి భిన్నమైన పంథాను ఎంచుకుంది. తమ పార్టీ అభ్యర్థుల జాబితాను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. రాష్ట్రంలోని బలహీన, అణగారిన వర్గాల గొంతుకగా నిలుస్తామని ఈ సందర్భంగా పార్టీ స్పష్టం చేసింది. గత ఎన్నికల్లో సీమాంచల్ ప్రాంతంలో మంచి ఫలితాలు సాధించిన ఎంఐఎం, ఈసారి తన ప్రభావాన్ని మరింత విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. విడుదలైన జాబితా ప్రకారం, ఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అక్తరుల్ ఇమాన్ అమౌర్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. ఇక హిందూ అభ్యర్థులైన రాణా రంజిత్ సింగ్‌కు ఢాకా స్థానం, మనోజ్ కుమార్ దాస్‌కు సికంద్రా స్థానం కేటాయించారు. వీరితో పాటు జోకిహత్ నుంచి ముర్షిద్ ఆలం, బహదూర్‌గంజ్ నుంచి తౌసిఫ్ ఆలం, కిషన్‌గంజ్ నుంచి షమ్స్ ఆగాజ్ వంటి కీలక నేతలకు కూడా టికెట్లు దక్కాయి. ఈ ఎన్నికల్లో ఎంఐఎం ఒంటరిగా కాకుండా, ఆజాద్ సమాజ్ పార్టీ మరియు జనతా పార్టీలతో



కలిసి కూటమిగా పోటీ చేస్తోంది. దళితులు, మైనారిటీలు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం తమ కూటమి పోరాడుతుందని ఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అక్తరుల్ ఇమాన్ తెలిపారు. కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతల్లో జరగనున్నాయి. నవంబర్ 6న తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ నిర్వహించనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# మా నేషనల్ టైమ్ సెంటర్‌పై అమెరికా సైబర్ దాడి

తమ దేశంలో ప్రామాణిక సమయాన్ని పర్యవేక్షించే నేషనల్ టైమ్ సెంటర్‌పై అమెరికా సైబర్ దాడి చేసినట్లు చైనాకు చెందిన మినిస్ట్రీ ఆఫ్ స్టేట్ సెక్యూరిటీ ఆరోపించింది. ఈ విషయాన్ని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పత్రిక కథనంలో పేర్కొంది. ఈ హ్యాకింగ్ వెనుక అమెరికా నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ హస్తం ఉన్నట్లు వెల్లడించింది. మార్చి 2022లో తొలిసారి ఈ సైబర్ దాడులు మొదలైనట్లు పేర్కొంది. నేషనల్ టైమ్ సెంటర్‌లోని ఉద్యోగుల ఫోన్లు, కంప్యూటర్ల నుంచి సున్నితమైన సమాచారాన్ని అమెరికన్లు తస్కరించినట్లు చెప్పింది. ఈ ఆరోపణలపై అమెరికా ఇప్పటి వరకు స్పందించలేదు. టైమ్ సెంటర్ ఉద్యోగులు వాడే విదేశీ ఫోన్లలోని మెసేజింగ్ యాప్‌లో ఉన్న బలహీనతలను ఆధారంగా చేసుకొని హ్యాకింగ్‌కు పాల్పడినట్లు చైనా పేర్కొంది. అమెరికా, ఐరోపా, ఆసియా వ్యాప్తంగా ఉన్న వర్చువల్ సర్వర్లను దాడులకు వాడుకొన్నట్లు పేర్కొంది. దీనికి సంబంధించిన బలమైన ఆధారాలను చైనా సైబర్ సెక్యూరిటీ సంస్థలు సేకరించినట్లు వెల్లడించింది. దీంతో పాటు తమ రక్షణ వ్యవస్థను కూడా అప్‌గ్రేడ్ చేసుకొన్నట్లు చెప్పింది. చైనాలోని షాంక్సీ ప్రావిన్స్‌లోని షియాన్ నగరంలో నేషనల్ టైమ్ సర్వీస్ సెంటర్ ఉంది. చైనీస్ ఆకాడమీ ఆఫ్ సైన్సెస్ దీనిని నిర్వహిస్తోంది. దేశంలోని ప్రామాణిక సమయాన్ని అత్యంత కచ్చితత్వంతో నిర్వహిస్తుంది. ముఖ్యంగా కమ్యూనికేషన్స్, ఫైనాన్స్, పవర్, ట్రాన్స్‌పోర్ట్, మ్యాపింగ్ డిఫెన్స్ రంగాలకు ఇది అత్యంత కీలకమైంది.




## మహారాష్ట్రలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు



మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు చేరారని ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ ఠాక్రే ఆరోపించారు. ఓటర్ల జాబితాను సరిచేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలను ఎలా నిర్వహిస్తారని ఎన్నికల సం ఘాన్ని ప్రశ్నించారు. పార్టీ బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశంలో ఆయన ఈమేరకు ప్రసంగిం చారు. అవకతవకలతో కూడిన ఓటర్ల జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే.. అది ఓటర్లకు అవమానకరమని పేర్కొన్నారు. నకిలీలను గుర్తించేందుకు ఓటర్ లిస్టులను పరిశీలించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. "ప్రాంతీయ పార్టీలను అంతం చేసే కుట్ర జరుగుతోంది. రానున్న ఎన్నికల కోసం రాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు చేరారని తెలిసింది. ముంబయిలో 8-10 లక్షల మంది, ఠాణె, పుణె, నాసిక్‌లలో 8-8.5 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇదే జరిగింది. ఇలాగే ఎన్నికలు నిర్వహిస్తే.. అది ఓటర్లను, దేశాన్ని అవమానించడమే అవుతుంది" అని రాజ్ ఠాక్రే వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘాన్ని విమర్శిస్తే అధికార పార్టీలు కలత చెందుతున్నాయని, ఇది వారిని బాధపెడుతోందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగాలంటే.. తొలుత ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయాలని రాజ్ ఠాక్రే డిమాండ్ చేశారు. నకిలీ ఓటర్లను చేర్చడం ద్వారా ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటోందని నేరుగా భాజపా పేరు ప్రస్తావించకుండా ఆరోపించారు. ఓటేసినా.. వేయకపోయినా.. మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోందని, ఇది ఎటువంటి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్ఎస్‌కు దారుణ ఫలితాలు రావడంపై స్పందిస్తూ.. ఓటింగ్ ప్రక్రియే రాజీపడితే తమకు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎలా ఉంటారన్నారు. ఆ ఎన్నికల్లో అధికార పార్టీ ఎలా గెలిచిందో అందరికీ తెలుసన్నారు. మహారాష్ట్రలో గతేడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకొన్నట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పలుమార్లు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. 2019-24 మధ్య మహారాష్ట్రలో 31 లక్షల మంది ఓటర్లు పెరిగితే.. ఆ తర్వాత ఐదు నెలల్లోనే 41 లక్షలమంది పెరిగారన్నారు. ఇటీవల కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ), ఎంఎన్ఎస్ తదితర ప్రతిపక్ష పార్టీల నేతలు రాష్ట్ర ఎన్నికల అధికారులను కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాను సరిదిద్దాలని డిమాండ్ చేశారు.


## 3 లక్షలు దాటిన డిస్‌లైక్‌లు.. యూట్యూబ్‌లో మోదీ 'చెత్త రికార్డు'



భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. తాజాగా మోదీని కీర్తిస్తూ ఒక పాట విడుదల కాగా.. ఆ పాటకు దాదాపు 3 లక్షలకు పైగా డిస్‌లైక్‌లు (వ్యతిరేకంగా) వచ్చాయి. ప్రధాని మోదీ రాజకీయ రంగంలో కీలక పదవుల్లో సేవలందిస్తూ ఇటీవల 25 ఏళ్ల మైలురాయిని అడుగుపెట్టిన విషయం తెలిసిందే. 2000లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమై, 2014 నుంచి దేశ ప్రధానిగా కొనసాగుతూ మోదీ జీ ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, అభిమానులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు. అయితే మోదీ నాయకత్వాన్ని కీర్తిస్తూ బాలీవుడ్‌కి చెందిన స్టార్ నిర్మాణ సంస్థ టీ సిరీస్ ఒక పాటను విడుదల చేసింది. 'మోదీ హై తో ముంకిన్ హై' అనే పాటను విడుదల చేయగా.. ఇందులో మోదీ పాలన గురించి వివరించారు. అయితే ఈ ప్రచార గీతం నెటిజన్లను ఆగ్రహానికి గురి చేసింది. ఇది 'పొలిటికల్ ప్రాపగాండా' అని ప్రజల పన్ను డబ్బును ప్రధాని గత 11 ఏండ్లుగా వృథా చేస్తున్నాడని నెటిజన్లు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ పాట మరో రికార్డును అందుకుంది. యూట్యూబ్‌లో విడుదలైన ఈ పాటకు వారం రోజుల్లోనే లక్షకు పైగా డిస్‌లైక్‌లు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ రికార్డును మళ్లీ చెరిపివేస్తూ.. తాజాగా 3 లక్షలకు చేరింది. ప్రస్తుతం 'మోదీ హై తో ముంకిన్ హై' పాటను 35 వేల మంది లైక్ చేయగా.. 3 లక్షల 13 వేల మంది డిస్‌లైక్ (వ్యతిరేకంగా)బటన్‌ని లైక్ చేశారు. దీంతో మోడీపై వ్యతిరేకత ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చని ప్రజలు కామెంట్లు పెడుతున్నారు.

## దీపావళి వేళ ఢిల్లీలో తీవ్రంగా వాయు కాలుష్యం

దీపావళి వేళ ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమైంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అనేక ప్రాంతాల్లో 280కి పైగా అధ్వాన్నంగా ఉంది. ఇది అధ్వాన్నస్థాయి కాలుష్య కేటగిరీ పరిధిలోకి వస్తుంది. వాయు నాణ్యత భారీగా పడిపోవడంతో కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ఆందోళన వ్యక్తంచేసింది. ఇక అక్షరధామ్ ప్రాంతంలో అయితే వాయు నాణ్యత ఏకంగా 426గా ఉంది. ఈ సీజన్‌లో ఢిల్లీలో ఇదే అత్యధిక కాలుష్య స్థాయి అని సీపీసీబీ వెల్లడించింది. ఆనంద్ విహార్ ప్రాంతం 418 ఏక్యూఐతో తర్వాతి స్థానంలో ఉంది. పెరుగుతున్న కాలుష్య స్థాయులను అరికట్టడానికి ఇండియా గేట్ వద్ద వాటర్ స్ప్రింక్లర్లను మోహరించినట్లు పీసీబీ అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో ఇవాళ వాయు నాణ్యత 269గా నమోదైంది. ఢిల్లీలోని 38 వాయు పర్యవేక్షణ కేంద్రాలలో తొమ్మిది కేంద్రాల పరిధిలో ఇప్పటికే వాయు నాణ్యత అత్యంత పేలవమైన కేటగిరిలోకి వచ్చింది. ఆనంద్ విహార్‌లో (389), వజీర్‌పూర్ (351), జహంగీర్‌పురి (310), ద్వారక (310) ఏక్యూఐలతో అత్యంత ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయి. శీతాకాలం గాలితో తేమ పెరగడం, వాహన ఉద్గారాలు పెరగడంవల్ల కాలుష్యం తీవ్రమైనట్లు కాలుష్య నియంత్రణ అధికారులు చెబుతున్నారు. పలు ప్రాంతాల్లో కాలుష్య స్థాయులు తీవ్రమైన జోన్‌లోకి ప్రవేశిస్తున్నందున నియంత్రణ చర్యలను ముమ్మరం చేస్తున్నామని చెప్పారు. దీపావళి పండగ నేపథ్యంలో పెద్ద మొత్తంలో టపాసులు కాల్చడం, పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనంవల్ల వాయు నాణ్యత మరింత క్షీణించే అవకాశం ఉన్నట్లు ఎయిర్ క్వాలిటీ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ అంచనా వేసింది.



# రెండేళ్ల తర్వాత బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుంది

-మొదటిపేజీ తరువాయి

తర్వాత బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుంది. కేసీఆర్ సీఎం కాబోతున్నారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు తథ్యం" అంటూ కేటీఆర్ జోస్యం చెప్పారు

**ఇంతకు ముందు లెక్క ఉండది..**

**అందరి లెక్కలు తేలుస్తాం**

కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలిందేనని.. తెలంగాణ మళ్లీ పట్టాలు ఎక్కాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఇంతకు ముందు లెక్క ఉండదని.. అందరి లెక్కలు తేలస్తామన్నారు. రాజేంద్ర నియోజకవర్గానికి చెందిన మాజీ డీసీఎంఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, ఆయన కుమారుడు పెద్దషాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్, 2018లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసిన అంజిబాబు దంపతులు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఆక్రమణల పేరుతో పేదల ఇండ్లను కూలుతున్నారని.. ఇప్పటివరకు ఒక్క బడా వ్యక్తి ఇంటిని కూల్చలేకపోయిందని.. మూసీకి అడ్డంగా కడుతున్నవారిని ఎవరూ పట్టించుకోవట్లేదని విమర్శించారు. బడా నేతల ఇళ్లు కూల్చివేసేందుకు హైడ్రాకు దారి దొరకడం



లేదని.. కానీ, పేదల వద్ద నివాస పత్రాలు ఉన్నా రాత్రికి రాత్రే కూల్చివేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు చెరువులోనే ఉందని.. ఆ ఇంటి జోలికి మాత్రం వెళ్లడం లేదన్నారు. పట్నం మహేందర్‌రెడ్డి గెస్ట్‌హౌస్ చెరువులో ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ ఇళ్లు చెరువులోనే ఉన్నా వాటిని ముట్టుకోవడం లేదని.. కేవీపీ రామచంద్రరావు ఇంటి జోలికి కూడా వెళ్లడం లేదని.. పెద్ద ఇండ్ల అడ్రస్‌లు కూడా హైడ్రాకు తెలియదంటూ సెటైర్లు వేశారు. పేదల ఇళ్లు కూలిస్తే అడిగేవారే లేరని భావిస్తున్నారన్నారు. పెద్దల వద్ద డబ్బులు గుంజి బెదిరింపులకు దిగుతున్నారని.. రియల్ ఎస్టేట్ కుప్పకూలడానికి ప్రభుత్వ విధానాలే కారణమని మండిపడ్డారు.

ఈ దిక్కుమాలిన ఆలోచనలు, విధానాలతోనే రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిపోయిందని విమర్శించారు. అధికారంలోకి రాగానే సీఎం మొదట దెబ్బకొట్టింది రాజేంద్రనగర్ నియోజకవర్గాన్నేనన్నారు. 2023 కేబినెట్ భేటీలో 400 కిలోమీటర్ల మెట్రో మంజూరు చేశామని.. ఎయిర్‌పోర్టు మెట్రోకు టెండర్లు పూర్తి చేస్తే రేవంత్ వచ్చాక రద్దు చేశారని.. తనకు భూములు ఉన్నాయనే అనుమానంతో ఆ పని చేశారని విమర్శించారు. రాజేంద్రనగర్‌లో భూములున్నాయని సబితా ఇంద్రారెడ్డిపై ఆరోపణలు చేశారని.. భూములు చూపితే రాసిస్తానని సబితా ఇంద్రారెడ్డి చెబుతున్నారన్నారు. రేవంత్‌రెడ్డికి తాను బంపర్ ఆఫర్ ఇస్తున్నా.. భూములు ఎక్కడున్నాయో చూపించాలని.. కంపెనీలు, భవనాలు నావేనని చెబుతూ రెండేళ్లుగా జల్లెడ పడుతున్నారన్నారు. గత దీపావళికి మంత్రి బాంబులేటి.. బాంబులు పేలుతాయని చెప్పారని.. మళ్లీ దీపావళి వచ్చిందంటూ చురకలంటించారు. బీఆర్ఎస్ హయాంలో పారిశ్రామికవేత్తలకు గొడుగులు పట్టి తీసుకువెళ్లామని.. కాంగ్రెస్ పాలనలో పారిశ్రామివేత్తలకు తుపాకులు పెడుతున్నారని.. ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా దందాలు చేస్తోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# గాంధీ కుటుంబం దేశానికి స్ఫూర్తినిచ్చింది

-మొదటిపేజీ తరువాయి

మీద అధిపత్యం చెలాయించాలని చూశారన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ధరణి చట్టమే ప్రధాన కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఒక్క చట్టం వల్లే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సర్వేయర్లకు లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. " మా గెలుపునకు అనేక కారణాలు ఉండొచ్చు. కానీ, భారత రాష్ట్ర సమితి ఓటమికి ధరణి చట్టమే కారణం. అధికారంలోకి వస్తే ధరణి నుంచి విముక్తి కలిగిస్తామని హామీ ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం మా ప్రభుత్వం రాగానే ఆ చట్టాన్ని తొలగించి భూ భారతి తీసుకొచ్చాం. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వలేదు. ఇచ్చినా పరీక్షలు పెట్టలేదు. ఒకవేళ పరీక్షలు పెట్టినా ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో దొరికేవి. గత ప్రభుత్వ హయాంలో టీజీపీఎస్సీ పునరావస కేంద్రంగా ఉండేది. మా ప్రభుత్వం రాగానే ప్రక్షాళన చేశాం. ఏడాదిలోనే 60వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. మేం ఉద్యోగాలు ఇస్తుంటే.. కోర్టులో కేసులు వేసి అపాలని చూస్తున్నారు. కోర్టుల్లో పోరాడి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తున్నాం. త్వరలోనే గ్రూప్-3, గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తాం. లైసెన్స్ పొందిన సర్వేయర్లంతా బాధ్యతా యుతంగా వ్యవహరించి, రైతులకు సాయం చేయాలి" అని రేవంత్ అన్నారు.

కొంతమంది దొరలు భూములపై పెత్తనం చెలాయించేందుకే గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీ గెలుపునకు చాలా కారణాలు ఉండవచ్చని, కానీ బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ధరణి మాత్రమే కారణమని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణి నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని గుర్తుచేశారు. ఆ మాట ప్రకారమే, అధికారం చేపట్టిన వెంటనే ధరణిని రద్దు చేసి 'భూ భారతి' అనే కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వివరించారు.

ఉద్యోగ నియామకాల విషయంలోనూ గత ప్రభుత్వంపై సీఎం విమర్శలు గుప్పించారు. వారి హయాంలో టీజీపీఎస్సీ ఓ పునరావాస కేంద్రంగా మారిందని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో లీక్ అయ్యేవని ఆరోపించారు. కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. కొందరు కావాలనే కోర్టుల్లో కేసులు వేసి నియామక ప్రక్రియను అడ్డుకుంటున్నారని, అయినప్పటికీ న్యాయపోరాటం చేసి అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. త్వరలోనే గ్రూప్-3, గ్రూప్-4 నియామకాలు కూడా పూర్తి చేస్తామని



హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా, లైసెన్సులు పొందిన కొత్త సర్వేయర్లను సీఎం అభినందించారు. చరిత్రలో భూమి కోసమే ఎన్నో యుద్ధాలు జరిగాయని, సర్వేలో చిన్న తప్పు జరిగినా ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. సర్వేయర్లందరూ బాధ్యతాయుతంగా పనిచేసి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.

**హైదరాబాద్ అభివృద్ధికి యాదవుల చేయూత అవసరం: సీఎం రేవంత్ రెడ్డి**

తెలంగాణ అభివృద్ధిలో యాదవులకు సముచిత స్థానం కల్పించడంతో పాటు, వారికి రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు తన ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా యాదవ సోదరులు ఎదురుచూస్తున్న సదర్ ఉత్సవాన్ని తమ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తించిందని ఆయన ప్రకటించారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సమాజం పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారి సహకారంతోనే నగరాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలమని అభిప్రాయపడ్డారు.

**మూడు తరాలుగా వారి కుటుంబం గాంధీ కుటుంబంతో కలిసి పనిచేస్తోంది**

మన దేశంలో అన్ని మతాల సహజీవనం స్ఫూర్తినిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గాంధీ కుటుంబం కూడా దేశానికి అదే విధంగా స్ఫూర్తినిచ్చిందని చెప్పారు. చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ సభ నిర్వహించారు. రాజీవ్ చిత్రపటం వద్ద సీఎం, మంత్రులు నివాళులర్పించారు. మూడు తరాలుగా గాంధీ కుటుంబం దేశం కోసం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ కార్యక్రమంలో మాట్లాడుతూ.. దేశ సమగ్రతను కాపాడేందుకు ఆనాడు రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేశారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తిని కొనసాగించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు.

రాజీవ్ గాంధీ సద్భావన అవార్డును సల్మాన్ ఖుర్షీద్‌కు అందించిన నిర్వాహకులను అభినందిస్తున్నా. దేశంలో గాంధీ అనే పదం భారతదేశానికి పర్యాయ పదం. గాంధీ కుటుంబం దేశానికి స్ఫూర్తినిచ్చింది. దేశ సమగ్రతను కాపాడేందుకు ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ప్రాణాలు అర్పించారు. ఇందిర వారసత్వాన్ని కొనసాగిస్తూ రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించారు. దేశం కోసం మూడు తరాలు ప్రాణాలర్పించిన చరిత్ర గాంధీ కుటుంబానిది" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

"గాంధీ కుటుంబంతో సల్మాన్ ఖుర్షీద్ అనుబంధం ఈనాటిది కాదు. మూడు తరాలుగా వారి కుటుంబం గాంధీ కుటుంబంతో కలిసి పనిచేస్తోంది. సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ సద్భావన అవార్డ్ అందించడం మనందరికీ గర్వకారణం. 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ. 21 ఏళ్లకే శాసనసభ్యుడిగా పోటీ చేసే అవకాశం కల్పిస్తూ రాజ్యాంగ సవరణ తీసుకు రావాల్సిన అవసరం ఉంది. రాజీవ్ స్ఫూర్తితో రాహుల్ గాంధీ దేశ సమగ్రత కోసం భారత్ జోడో యాత్ర చేశారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి బీ టీమ్‌గా మారింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో రహస్య ఒప్పందంతో బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు ఇచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో 21 శాతం బీఆర్ఎస్ ఓట్లు ఎవరికి చేరాయి?. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ అదే చేయాలని కుట్రలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఓట్లు చీల్చాలని కుట్ర చేస్తున్నారు. ఈ కుట్రలను తెలంగాణ సమాజం తిప్పి కొట్టాలి" అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యాదవుల ఆకాంక్షను నెరవేర్చిందని తెలిపారు. "తెలంగాణ ప్రభుత్వంలో యాదవులది అత్యంత కీలకమైన పాత్ర. వారికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు పార్టీ అధిష్ఠానానికి సిఫార్సు చేస్తాను" అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి యాదవులకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో ముందుందని గుర్తుచేశారు. హైదరాబాద్ అభివృద్ధి, తెలంగాణ ప్రగతికి యాదవుల సహకారం ఎంతో అవసరమని, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రకటనతో సదర్ ఉత్సవ ప్రాంగణంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

# మంత్రి కుమార్తె ఏకంగా సీఎంపైనే ఆరోపణలు చేస్తే వివరణ ఎందుకు ఇవ్వలేదు?

**హైదరాబాద్:** సిట్టింగ్ మంత్రి కూతురు ఏకంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేస్తే ఎందుకు వివరణ ఇవ్వలేదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. ఆరోపణలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డికి ఉందన్నారు. ముఖ్య మంత్రికి అత్యంత సన్నిహితుడే ఈ సెటిల్‌మెంట్‌లో కూర్చు న్నాడంటే కచ్చితంగా రేవంత్ రెడ్డికి ఇందులో హస్తం ఉంటుం దని చెప్పారు. ఏ సిమెంట్ కంపెనీ డైరెక్టర్‌ను బెదిరించారో అతని స్టేట్మెంట్ పోలీసులు తీసుకున్నారా, ఒక వేళ తీసు కుంటే అది ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. నిందితుడు మంత్రి కొండా సురేఖ ఇంట్లో ఎందుకు ఉన్నాడని, అతని ఎందుకు ఆశ్రయం ఇవ్వడం సరైనదేనా అని ప్రశ్నించా రు. నిందితుడిని మంత్రి తన కారులో తీసుకెళ్తే పోలీసులు చర్యలు తీసుకోరా అన్నారు. ఈ అంశంలో అసలేం జరిగింది, ఎక్కడ సెటిల్‌మెంట్ జరిగిందన్నారు. టేబుల్‌పై గన్ పెట్టి బెదిరించారని, ముఖ్యమంత్రే స్వయంగా తుపాకీ ఇచ్చా రని చెబుతున్నారని, ఈ గన్ కల్చర్ ఎక్కడి నుంచి వచ్చిందని, ఎందుకు ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మహిళా నేతలతో కలిసి తెలంగాణ భవన్‌లో సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'మిస్ వరల్డ్ పోటీల్లో మహిళకు అన్యాయం జరిగితే దానిపై క్లారిటీ లేదు. సీఎం సొంత నియోజకవర్గంలో మహిళా జర్నలిస్టులపై కేసులు పెట్టారు. నిండు సభలో మహిళా ఎమ్మెల్యేలను సీఎం అవమానించారు. తాజాగా మాగంటి సునీతపై మంత్రులు అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణం. క్యాబినెట్ మంత్రి ఇంటిపైకి పోలీసులు వెళ్లారు. రాష్ట్రంలో మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి ఇది నిదర్శనం. నాడు కేసీఆర్ హయాంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయి. నేడు రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతున్నది. రాష్ట్రంలో గన్ కల్చర్ తెచ్చారు. మంత్రి ఇంటి పైకి అర్థ రాత్రి పోలీసులు వెళితే దానిపై ఎఫ్ఐఆర్ ఉందా, పోలీసులు దీనిపై ఎందుకు మౌనం వహిస్తున్నారు. డీజీపీ దీనిపై సమాధానం చెప్పాలి. నిందితుడిని మంత్రి కారులో తీసుకుపోతే ఎందుకు కేసు పెట్టలేదు?. సీఎం స్వయంగా గన్ ఇచ్చారని మంత్రి కూతురు ఆరోపిస్తే ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?. సిమెంట్ కంపెనీ యజమాని దగ్గర ఫిర్యాదు తీసుకున్నారా?. ఈ అంశంలో ఎన్నో ప్రశ్నలు ఉన్నాయి. డీజీపీ అధికారంలోకి వచ్చాక ఏ బుక్ లేదు.. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం అన్నారు. స్వయంగా సీఎంపైనే ఆరోపణలు వస్తున్నాయి. మంత్రులపై ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. క్యాబినెట్ సమావేశంలో ఏ మంత్రి వాటా ఎంత అనే దానిపై చర్చిస్తున్నారు. దీనిపై గవర్నర్ జోక్యం చేసుకోవాలి. కాంగ్రెస్ ఇన్‌చార్జితో మాట్లాడుకున్నామరి ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇది పార్టీ వ్యవహారం కాదు. ప్రజలకు సంబంధించింది. మేడారం జాతర పనులు ఒక శాఖ నుంచి మరో శాఖకి ఎందుకు మార్చారు?. సిమెంట్ కంపెనీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలి. మంచిరేవుల భూముల వ్యవహారంలో సీఎం సోదరులపై ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్రంలో ఇంత జరుగుతుంటే బీజేపీ నేతలు ఎందుకు స్పందించడం లేదు. కేంద్ర మంత్రులు ఇద్దరు ఉండి ఎందుకు విచారణ జరపరు?. బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉండి గన్ కల్చర్‌పై ఎందుకు విచారణకు ఆదేశించరు' అని సబిత ప్రశ్నించారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సీఎం ఇంటి సమీపంలో గన్‌తో బెదిరించే పరిస్థితి నెలకొందని చెప్పారు. హరీశ్ రావు కాబినెట్ సమా వేశంపై మాట్లాడితే మంత్రి సీతక్క తల్లిదం డ్రులపై ఎందుకు ప్రమాణం చెయ్యాలన్నారు. మేడారం పనులు తమకు దక్కలేదని మీరు అనలే దా అని ప్రశ్నించారు. మీ నియోజ కవర్గంలోని కలెక్టరేట్‌లో మహిళా ఉద్యోగి పట్ల లైంగిక వేధింపులపై ఎందుకు స్పందించలేదని నిలదీశారు. మాగం టి సునీతపై మంత్రుల వ్యాఖ్యలు దౌర్భాగ్యం. మంత్రి కూతురే ఆరోపణలు చేస్తుంటే మీ పాలన ఎలా ఉందో ప్రజలకి అర్థం అవుతుందన్నారు. హామీలు అమలు చేయకుండా ఏ ముఖంతో సంబురాలు చేసుకుంటారని మండిపడ్డారు.

## మావోయిస్టులకు మద్దతిస్తారా?

-మొదటిపేజీ తరువాయి

రాలే లేదు అంటూ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ట్విట్టర్ వేదికగా..'రాజకీయ రంగ స్థలంలో ప్రజాస్వామ్యం గురించి వల్లె వేస్తూ.. మావోయిస్టులకు మద్దతిస్తున్న నేతలారా.. ఇదే మా హెచ్చరిక. సాయుధ వర్గాలతో సంబంధాలను తెంచుకోండి. లేనిపక్షంలో మీ గుట్టు బయటపడుతుంది. ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో, అమిత్ షా మార్గదర్శకత్వంలో కేంద్ర సంస్థలు మావోయిస్టు నిర్మూలనకే పరిమితం కావడం లేదు. అవినీతి, మాఫియా, ఉగ్రవాద సంబంధాల నెట్‌వర్క్‌ను సైతం వెలికి తీస్తున్నాయి. దేశ భద్రతకు ముప్పుగా పరిగణించే వాళ్లు ఎవరైనా సరే తప్పించుకోలేరు. కరుణ లేకుండా కఠిన చర్యలు తీసుకోబోతున్నాయి. ఎంత పెద్ద వారైనా సరే అంతర్గత భద్రత విషయంలో రాజీ లేదు. మావోయిస్టుల వైపు నిలబడే వారెవరైనా సరే పడిపోక తప్పదు అంటూ వ్యాఖ్యలు చేశారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇదే సమయంలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ హిడ్మా కర్రెగుట్టల నుంచి తెలంగాణ వైపు వెళ్లినట్లు ఆయన అనుచరుడు పోలీసులకు తెలిపినట్లు వచ్చిన వార్త కథనాన్ని కూడా ఇవాళ బండి సంజయ్ పోస్టు చేయడం సంచలనంగా మారింది.

ఇదిలా ఉండగా.. మావోయిస్టులతో తెలంగాణ ప్రాంతానికి చెందిన పలువురు రాజకీయ నాయకులకు సంబంధాలు ఉన్నాయని ఇటీవల సరెండర్ అయిన మావోయిస్టు అగ్రనేత మల్లోజుల తెలిపిన విషయం ఇపుడు సంచలనంగా మారింది. అసలు మావోయిస్టులతో సంబంధాలున్న నాయకులు ఎవరా? అని చర్చ మొదలైంది. ఒకవేళ ఈ పేర్లు బహిర్గతమైతే పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనే విషయం ఆసక్తికరంగా మారింది. మరోవైపు.. ఇటీవల లొంగిపోయిన మావోయిస్ట్ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి, మావోయిస్ట్ పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నాయని వెల్లడించారు. మావోయిస్టు గెరిల్లాలు ,కొంతమంది తెలంగాణ రాజకీయ నాయకుల మధ్య రహస్య కుమ్మక్కు జరిగిందని ఆయన వివరించినట్లు జాతీయ మీడియా తన కథనంలో పేర్కొంది. అలాగే హిడ్మా తెలంగాణ వైపు వచ్చారని ఆయన సన్నిహితులు పోలీసులకు వెల్లడించినట్లు మరో కథనం పేర్కొంది. ఈ నేపథ్యంలో బండి సంజయ్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో దుమారం లేపుతున్నాయి.

## ఆర్టీఏ చెక్‌పోస్టులపై ఏసీబీ దాడులు




-మొదటిపేజీ తరువాయి

రవాణా శాఖ చెక్ పోస్టులపై ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం, అశ్వారావుపేట, పాల్వంచ, ఖమ్మం జిల్లా ముత్తగూడెం చెక్ పోస్ట్‌లపై శనివారం అర్ధరాత్రి నుంచి దాడులు నిర్వహించారు. వారి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం చెక్‌పోస్ట్ లు ఎత్తి వేసినా చెక్‌పోస్ట్‌లు కొనసాగిస్తుండడం పట్ల అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**నారాయణపేట జిల్లాలో..**

జిల్లా పరిధిలోని కర్ణాటక, తెలంగాణ సరిహద్దులో గల కృష్ణ ఆర్టీఏ చెక్ పోస్టులో శనివారం అర్ధరాత్రి నుంచి ఏసీబీ అధికారులు విస్తృతంగా సోదాలు చేశారు. అర్ధరాత్రి 12:30నుంచి ఉదయం 6గంటల వరకు మహబూబ్ నగర్ ఏసీబీ డీఎస్పీతో పది మంది బృందంలోని సభ్యులు తనిఖీలు చేపట్టారు. అక్రమంగా ఉన్న రూ.30,450 నగదును స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో..**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి రాష్ట్ర సరిహద్దు రవాణా శాఖ చెక్‌పోస్టు పై ఏసీబీ అధికారులు అర్ధరాత్రి దాడులు నిర్వహించారు.వాహనాల నుంచి ప్రైవేట్ సిబ్బంది అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ దాడులు చేసి నగదును పట్టుకున్నట్లు సమాచారం. ఇటీవల కాలంలో రవాణా శాఖ చెకోపోస్టుల పై ఏకకాలంలో ఏసీబీ దాడులు నిర్వహించడం ఇది రెండోసారి.

**సంగారెడ్డి జిల్లాలో..**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లోని మొగుడంపల్లి మండలం మాడి అంతర్రాష్ట్ర ఆర్టీ చెక్ పోస్ట్ పై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఈ దాడిలో రూ.43,300 నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ చెక్‌పోస్ట్ మీదుగా ముంబై, హైదరాబాద్ 65వ జాతీయ రహదారిపై వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి.

**ఆదిలాబాద్ జిల్లాలో ..**

ఆదిలాబాద్ జిల్లా బోరజ్ అంతర్రాష్ట్ర రవాణా శాఖ చెక్‌పోస్టు రాత్రి 12 గంటల నుంచి ఉదయం వరకు సోదాలు నిర్వహించి రూ.1.26 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.

## బాలుడి దగ్గర బుల్లెట్..

## మెట్రో స్టేషన్‌లో కలకలం



హైదరాబాద్: కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుల్లెట్ కలకలం రేపింది. మూసాపేట్ మెట్రోలో ప్రయాణించేందుకు వచ్చిన ఓ బాలుడు వద్ద బుల్లెట్ లభించింది. దీంతో మెట్రో సిబ్బంది.. పోలీసులకు సమాచారం అందించారు. బుల్లెట్‌ను స్వాధీనం చేసున్న కూకట్‌పల్లి పోలీసులు.. బాలుడిని విచారిస్తున్నారు. నిన్న రాత్రి(అక్టోబర్ 18, శనివారం) మెట్రోలో ప్రయాణించేందుకు బాలుడు మూసాపేటలోని స్టేషన్‌కు రాగా.. మెట్రో భద్రతా సిబ్బంది ఆ బాలుడిని తనిఖీ చేశారు. ఆ బాలుడి వద్ద ఏదో అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు బీప్ సౌండ్ రావడంతో సిబ్బంది అలర్ట్ అయ్యారు. బాలుడి వద్ద 9 ఎంఎం బుల్లెట్‌ను గుర్తించారు. బుల్లెట్ ఎలా వచ్చిందంటూ ఆ బాలుడిని మెట్రో సిబ్బంది ప్రశ్నించారు. సరైన సమాధానం చెప్పకపోవడంతో మెట్రో సిబ్బంది.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు.. ఆ బుల్లెట్‌పై ఆరా తీశారు. పలు కోణాల్లో ఆ బాలుడిని విచారిస్తున్నారు. ఆ బాలుడి తల్లిదండ్రులను కూడా పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

## సంపాదకీయం

# తీరని మానసిక ఆరోగ్య సంక్షోభం

కోచింగ్ సెంటర్ల హబ్‌గా పేరు పొందిన రాజస్థాన్‌లోని కోటలో విద్యార్థులు తరచుగా ఆత్మహత్యలకు పాల్పడుతుండడం సంచలనం కలిగిస్తున్న సంగతి తెలిసిందే. ఉత్తరప్రదేశ్ లోని షాజహాన్‌పూర్‌లో యువదంపతులు తమ నాలుగునెలల పసివాడికి విషం ఇచ్చి తరువాత ఆత్మహత్య చేసుకోవడం హృదయ విదారక సంఘటన. వారి సూసైడ్ నోట్‌లో తమ ఇల్లు, కారు అమ్మి అప్పులు తీర్చాలని రాశారు. ఈ వైపరీత్యాలను వ్యక్తిగతంగా పరిశీలిస్తే ఈ విషాదాంతాలు దేశంలోని సంక్షోభాన్ని తెరపైకి తీసుకొస్తాయి. ఈ భయంకరమైన జాతీయ మానసిక ఆరోగ్య సంక్షోభం గ్రామాలు, నగరాలు, పాఠశాల తరగతులు, బోర్డు రూమ్స్, పొలాలు, ఇళ్ల వరకు వ్యాపించింది. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో యాక్సిడెంటల్ డెత్స్, సూసైడ్స్ ఇన్ ఇండియా (ఎడిఎస్ఐ) 2023 నివేదిక ప్రకారం దేశంలో 1,71,418 ఆత్మహత్యలు సంభవించాయి. తెలంగాణ ఉద్యోగాలు అంతకు ముందటి సంవత్సరం కన్నా 0.38 శాతం ఎక్కువ పెరిగాయి. అండమాన్, నికోబార్‌దీవులు, సిక్కిం, కేరళలలో ఆత్మహత్యల సంఖ్య ఎక్కువగా ఉండగా, మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్, కర్ణాటక, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో 40 శాతం కన్నా ఎక్కువగా ఆత్మహత్యల మరణాలు సంభవించాయి. గ్రామీణ భారతం కన్నా నగరాల్లో ఆత్మహత్యలు ఎక్కువగా కొనసాగుతున్నాయి. ఇది నగరజీవితంలో ఒత్తిళ్లను ప్రతిబింబిస్తోంది. ఆత్మహత్యలకు బలైన వారిలో 72.8% పురుషులు ఉండటం లింగ ఆధారిత ఆర్థిక, సామాజిక ఒత్తిడిని వెల్లడిస్తుంది. ఆత్మహత్యల్లో 31.9% కుటుంబ సమస్యలే కారణం అవుతుండగా, రోగాల బారినపడి అస్వస్థులు కావడం వల్ల 19%, మాదకద్రవ్యాలకు (డ్రగ్స్) బానిసై 7% మంది, ప్రేమ సంబంధాలు, వివాహాల సమస్యలతో 10% మంది ఆత్మహత్యలకు పాల్పడినట్టు తెలుస్తోంది. 2023 లో సంభవించిన మొత్తం ఆత్మహత్యల్లో దాదాపు 6.3% అంటే 10,786 మంది రైతుల ఆత్మహత్యలే. వీటిలో ఎక్కువగా మహారాష్ట్ర, కర్ణాటకల్లోనే రైతుల ఆత్మహత్యలు జరిగాయి. 2014 నుంచి ఈ వ్యవసాయ సంక్షోభం తీవ్రంగా ఉండడంతో 1,00,000 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 1995 2015 మధ్య దాదాపు 2,96,000 కేసులు అప్పుల పాలవ్వడం, పంటలు దెబ్బతినడం, మార్కెట్ షాక్, వ్యవస్థాపరమైన నిర్లక్షం వల్లనే సంభవించాయి. ఇళ్ల యజమానులు, సంరక్షకుల మరణాల సంగతి కూడా బయటపడకపోయినా పరిస్థితి అదే విధంగా ఉంటుంది. ముఖ్యంగా మహిళలు ఎక్కువ మనస్తాపానికి, వైవాహిక సమస్యలకు, గృహహింసకు గురవుతున్నారు. ఈ సమస్యలు అధికారిక గణాంకాల్లో ఇవి స్పష్టం కావడం లేదు. ఈ నేపథ్యంలోనే మనలో ఒకరికి ఒక సామాన్య ఉదయం అకస్మాత్తుగా మనుగడ బరువు భరించలేనంతగా అనిపించింది. అనారోగ్యం లేదా అలసట వల్ల కాదు. కానీ ప్రతి చిన్న పనికి తిమ్మిరి భావన అంటే అలసత్వం కనిపిస్తోంది. తమ పని పురోగతిలో ఉంది. కనిపించే సంక్షోభం లేదు. అయినప్పటికీ భరించలేనంత భారం అనిపిస్తోంది. అటువంటి నిశ్శబ్ద భయాందోళన క్షణంలో ఎవరితోనో మాట్లాడడం కన్నా ఆర్టిఫిషియల్ ఇంటెలెజెన్స్ ప్లాట్‌ఫారమ్‌ను చేరువకావడం సురక్షితం అనిపిస్తోంది. మనుషులకు చేరువ అవడం కన్నా టెక్నాలజీ ఎందుకు అందుబాటులో ఉంది? అది ఒక బాధాకరమైన సత్యం లెక్కలేనంతమంది భారతీయులు ఆల్గోరిథమ్స్‌ను నమ్ముతున్నారు ఎందుకంటే వారికి వేరే ఎవరూ లేరు. ఇది సాంకేతిక వైఫల్యం కాదు, మానవ వైఫల్యం. దాదాపు 230 మిలియన్ మంది భారతీయులు మానసిక రుగ్మతలతో అల్లాడుతున్నారు. ఆధ్యాత్మిక పుస్తకాలు మానసిక కుంగుబాటు, ఆందోళననుంచి మానసిక రుగ్మత, డ్రగ్స్‌కు బానిసవ్వడం వరకు పట్టిపీడిస్తున్నాయి. ప్రతి ఐదుగురిలో నలుగురు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నా సామాజిక కళంకం, తలకు మించిన ఖర్చు, వైద్య నిపుణుల తీవ్ర కొరత కారణంగా అధికారిక లేదా వృత్తిపరమైన సంరక్షణ ఉండడం లేదు. ఈ విధంగా వ్యక్తి తన జీవిత కాలంలో కుంగుబాటుకు గురయ్యే పరిస్థితి 10.6% వరకు ఉండగా, నిర్దిష్ట చికిత్సల మధ్య అంతరం అంటే చికిత్స సరిగ్గా అందని సమయాలు 70% నుంచి 92% వరకు ఉంటోంది. ఆత్మహత్యల అధికారిక గణాంకాలు స్థిరంగా ఉంటున్నట్టు కనిపిస్తున్నా, ప్రతి లక్షమందిలో 16.3% ఆత్మహత్యల మరణాలు భారతదేశ అత్యధిక మానసిక ఆరోగ్య భారాన్ని తెలియజేస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వెల్లడించింది. ఈ సంఖ్యల వెనుక యువ యూనివర్శిటీ విద్యార్థిని తాను జీవించడానికి అనర్హురాలునంటూ సూసైడ్ నోట్‌రాసి బ్రిడ్జిపైనుంచి కిందకు దూకేయడం వంటి నిశ్శబ్ద నిరాశామయమైన గాథలున్నాయి. అనర్హురాలిని లేదా అనర్హుడను అన్న మాట హాస్టళ్లు, ఆఫీసుల్లో ఆత్మహత్యల నోట్‌ల్లో ప్రతిధ్వనించడం నిశ్శబ్ద నిరాశామయ పరిస్థితిని ప్రతిబింబిస్తోంది. భారత మానసిక ఆరోగ్య వ్యవస్థలో అప్రమత్తత అవసరం. ప్రతి లక్షమంది జనాభాకు ముగ్గురు సైకియాట్రిస్టులు తప్పనిసరి కాగా, కనీసం 1.7 మంది సైకియాట్రిస్టులైనా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తుండగా, భారత్‌లో కేవలం 0.75 మంది మాత్రమే సైకియాట్రిస్టులు ఉండడం చూస్తే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో తెలుస్తుంది. అలాగే నర్సులు, సైకాలజిస్టులు, సోషల్ వర్కర్లు కూడా చాలా తక్కువగా ఉంటున్నారు. కాలేజీలు, స్కూళ్లలో వేలాదిమంది విద్యార్థులకు 'కౌన్సెలింగ్' ఇవ్వడానికి పార్ట్‌టైమ్ టీచర్ అరుదుగా ఉంటుంటారు. యూనివర్శిటీలు, కోచింగ్ హబ్‌ల్లో కౌన్సెలింగ్ ఇచ్చేవారు నామమాత్రం. వారిని నియమించడానికి సరిగ్గా నిధులు కూడా ఉండవు. కాగితం మీద మాత్రం, చట్టాలు చాలా ప్రగతిదాయకంగా ఉంటాయి. ఆత్మహత్యల నేరరహితానికి, మానసిక ఆరోగ్యం హామీ ఇవ్వడానికి 2017 లో మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ అమలులోకి తెచ్చినా ఆత్మహత్యల మరణాలను 10% వరకైనా తగ్గించాలని 2022 లో నేషనల్ సూసైడ్ ప్రివెన్షన్ స్ట్రాటజీ లక్షంగా పెట్టుకున్నప్పటికీ ఆత్మహత్యలు పెరుగుతూనే ఉన్నాయి. పాఠశాలల ఆధారంగా సైకొలాజికల్ సపోర్టు స్కీమ్ 'మనోదర్పణ్' అమలులోకి తెచ్చినప్పటికీ చాలా అచేతనంగా మిగిలిపోయింది. ఇవికాక 47 పోస్ట్‌గ్రాడ్యుయేట్ సైకియాట్రీ విభాగాలు, 25 ఎక్సెలెన్స్ (శ్రేష్ఠత) సెంటర్లు మంజూరైనా, సిబ్బంది నియామకం, వేతనాల చెల్లింపు, శిక్షణ సమస్యల అంతరాలు అలాగే కొనసాగుతున్నాయి. మానసిక ఆరోగ్యానికి ప్రత్యేకించి రూ. 270 కోట్ల బడ్జెట్ కేటాయించినా, అధిక శాతం ఏమాత్రం ఖర్చు కాకుండా ఉండిపోయింది. విధానాలు శుష్క వాగ్దానాలుగా మిగిలిపోయాయి. ఈ రోజు కొన్ని కోట్లమంది భారతీయులు చాట్‌జిపిటి వంటి కృత్రిమమేధ (ఎఐ) సాధనాల వినియోగంలో నిమగ్నమవుతున్నారు. ఇది నమ్మకం వల్ల కాదు ఒంటరితనం వల్లనే. ఈ ఎఐ ప్లాట్‌ఫారమ్‌ను జోక్యం, గోప్యత హామీలు లేకపోయినా సంక్షోభమైనా, అనేక మంది యువ వినియోగదారులు చికిత్స అందించే వైద్యునిగా లేదా జీవిత తోడుగా పరిగణిస్తున్నారని ది ఓపెన్ ఎఐ సిఇఒ సామ్ ఆల్ట్‌మన్ అభిప్రాయం వెలిబుచ్చారు. ఎఐ సహకరిస్తుంది. కానీ క్రమబద్ధీకరణ లేకుంటే ఈ రిస్కులు వాస్తవానికి, మానవ భద్రతకు ప్రమాదకరమైన ప్రత్యామ్నాయంగా పరిణమిస్తాయి. భారతదేశం మానసిక ఆరోగ్యాన్ని తరువాతి ఆలోచనగా కాకుండా అత్యవసరమైనదిగా గుర్తించాలి. మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చి అంతర మంత్రిత్వ టాస్క్‌ఫోర్స్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి. అది ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, మహిళా శిశు సంక్షేమం రంగాలకు విస్తరించాలి. స్వయం ప్రతిపత్తిగల, స్వతంత్ర నిధుల కేటాయింపు వ్యవస్థగా స్పష్టమైన జవాబుదారీతనంతో నిర్వహించాలి. ఐదేళ్లలో ప్రతి లక్షమందికి కనీసం ముగ్గురు నుంచి ఐదుగురు వరకు మానసిక ఆరోగ్య వైద్య నిపుణులు ఉండేలా నియామకం చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో నియామకమైన వైద్యనిపుణులకు శిక్షణ పొడిగించి, స్కాలర్‌షిప్‌లు, రాయితీలు కల్పించాలి. కౌన్సెలింగ్‌ను స్వచ్ఛంద సంస్థలా కాకుండా ప్రజామౌలిక సదుపాయంగా పరిగణించాలి. ప్రతిస్కూలు, కాలేజీ, జిల్లా ఆసుపత్రి, వ్యవసాయ విభాగాల్లో పూర్తికాల శిక్షణ కౌన్సెలర్ ఉండాలి. ప్రతివారితో ప్రత్యక్ష అనుబంధం ఉండాలి. భారత్ తప్పనిసరిగా అత్యవసరంగా డిజిటల్ మెంటల్ హెల్త్ పర్యావరణ వ్యవస్థను క్రమబద్ధం చేయాలి. భావోద్వేగ సహాయ యాప్స్, ఎఐ సాధనాలు గోప్యతా రిస్కులను బహిర్గతం చేయాలి. పటిష్టమైన, నైతిక, చట్టపరమైన, నిబంధనల చట్రం ఉంటేకానీ, ఆ సాధనాలు నాణ్యమైన మానవ భద్రతను కల్పించలేవు.

# సముద్రతీరంలో సాంకేతిక అద్భుతం




కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రపంచాన్ని చాలా వేగంగా మారుస్తోంది. మనిషిలా ఆలోచించి నేర్చుకోవడమే కాదు.. మనిషిలానే తర్కించడం, సామర్థ్యం పెంచుకోవడం వంటి ఎన్నో ప్రత్యేకతలు కలిగి ఉంది. అలుపు, విరామం అన్నది లేకుండా పనిచేసే ఈ సాంకేతిక పరిజ్ఞానం మనిషి సృష్టించిన మరో అద్భుతం. ఈ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయడంలో, వినియోగంలో భారతదేశం కూడా దూసుకెళుతోంది. ప్రస్తుతం కృత్రిమ మేధస్సు వినియోగం అన్ని రంగాల్లోనూ తప్పనిసరి అవసరంగా మారిపోయింది. ఇప్పటికే దేశంలోని కీలక రంగాల్లో దాదాపు 48 శాతం పని కృత్రిమ మేధతోనే నిర్వహిస్తున్నారు. ఇది 55 శాతానికి పెరుగుతుందని అంచనా. చాలా రంగాలు 75 శాతం పైగా కార్యకలాపాలు ఏఐ సాయంతోనే నిర్వహిస్తున్నారని సమాచార సాంకేతిక నిపుణులు అంచనా వేస్తున్నారు. కృత్రిమ మేధస్సు వినియోగంలో ప్రస్తుతం భారతదేశం అభివృద్ధి చెందుతున్న దశలో ఉంది. అనేక రంగాలు ఇప్పుడిప్పుడే ఏఐ సామర్థ్యాన్ని వినియోగించుకునే మార్గాలను అన్వేషించడం ప్రారంభించాయి. రోబోటిక్స్, మెషిన్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ ఫ్లాట్‌ఫారాలు రోజురోజుకూ వేగంగా అభి వృద్ధి చెందుతున్నాయి. పెరుగుతున్న వినియోగం.. అవగాహన ఓ పక్క ఆరోగ్య సంరక్షణ, విద్య, బ్యాంకింగ్, వ్యవసాయంతో సహా అనేక పరిశ్రమలలో ఏఐ ఉపయోగిస్తుంటే ప్రపంచం నేడు నాలుగో పారిశ్రామిక విప్లవ దశలో ప్రవేశించింది. ఈ దశకు వెన్నుదన్నుగా నిలవడంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తోంది. విశాఖ ఈ సాంకేతిక విజ్ఞాన వికాసానికి వేదికై కృత్రిమ మేధస్సుకు పట్టం కట్టే విశాఖపట్నం ఇప్పుడు ప్రపంచ యవనికపై ఓ ప్రముఖ పాత్ర పోషించనుంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం, ఈ సాంకేతిక విప్ల వానికి ప్రధాన కేంద్రంగా ఎదగబోతోంది. గూగుల్ సంస్థ ఇక్కడ భారీ పెట్టుబడితో కృత్రిమ మేధస్సు కేంద్రాన్ని నిర్మించబోతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడితో దేశంలో ఇప్పటి వరకు వచ్చిన అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ప్రాజెక్ట్‌గా నిలబడనుంది. దీని ఫలితంగా రాష్ట్రానికి భారీ ఆర్థిక లాభాలు, సుమారు 1.88 లక్షల ఉద్యోగావకాశాలు కలుగనున్నాయి. విశాఖపట్నం కేవలం ఒక తీరప్రాంత నగరం మాత్రమే కాకుండా, గూగుల్ గ్లోబల్ నెట్‌వర్క్‌తో అనుసంధానమైన అంత ర్జాతీయ కృత్రిమ మేధస్సు, సాంకేతిక పరిజ్ఞానం కేంద్రంగా ఎదగబోతోంది. సముద్రగర్భ సబ్‌సీ కేబుల్స్ ద్వారా సింగపూర్, మలేసియా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో ఈ కేంద్రం నేరుగా సముద్ర గర్భం నుంచి అనుసంధానించ బడుతుంది. ఇది అంతర్జాతీయ డిజిటల్ మార్కెట్లో స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ కృత్రిమ మేధస్సు కేంద్రం ద్వారా విశాఖ, సమీప ప్రాంత యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకునే, కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే విస్తృత అవకాశాలు లభిస్తాయి. కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాల్లో నైపుణ్యాలు సాధించడం ద్వారా యువత ప్రపంచవ్యాప్తంగా సాంకే తిక రంగంలో పోటీ పడగలుగుతుంది. ప్రాంతీయ విద్యాసంస్థలతో భాగస్వామ్యం చేసి, వర్క్‌షాప్‌లు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ కేంద్రం నైపుణ్య అభివృద్ధికి దోహదపడుతుంది. చిన్న మధ్య తరహా ఐటీ సంస్థలు అదనంగా, స్థానిక అంకుర సంస్థలు కూడా కృత్రిమ మేధస్సు సేవలను ఉపయోగించి తమ వ్యాపారాలను విస్తరించుకోవచ్చు. కృత్రిమ మేధస్సు కేంద్రం ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాంకేతిక పరిజ్ఞాన రంగంలో ముందంజ వేసి, దేశ ఆర్థికాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తుంది. విశాఖపట్నం క్షేత్రంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో సృష్టించే ఉద్యోగాలు, నైపుణ్యాల అభివృద్ధి రాష్ట్ర యువతకు సుదీర్ఘ ప్రయోజనాలు కలిగిస్తాయి. సముద్ర తీర నగరం కావడంతో విశాఖ ప్రత్యేకతను సంతరించుకుంది. కేంద్ర రాష్ట్ర విధానాల వల్ల ఇప్పటికే ప్రముఖ దిగ్గజ సంస్థలు విశాఖను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్నారు. పర్యావరణహిత ఆధారంగా రూపొం దిన ఈ కేంద్రం పర్యావరణ పరిరక్షణకు కూడా ముఖ్య భాగస్వామ్యం అవుతుంది. దేశం అంతటా డిజిటల్ వృద్ధిని ప్రేరేపించడంతోపాటు, విశాఖను ప్రపంచ కృత్రిమ మేధస్సు మ్యాప్‌లో కీలక కేంద్రంగా నిలబెట్టడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. మొత్తం మీద, విశాఖలో ఏర్పడనున్న ఈ కృత్రిమ మేధస్సు కేంద్రం రాష్ట్ర యువతకు నైపుణ్య వికాసానికి వేదికగా నిలవడం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తును కొత్త తీరాలకు తీసుకెళ్తుంది.

# అసమాన కలం యోధుడు

పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయోగించి, నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికించిన షోయబ్ ఉల్లా ఖాన్ అక్షర వీరుడు. ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణప్రాయంగా వదలిన ధీరుడు. పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయితీ పరుడు. తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడు. లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు. నిఖార్సైన వాడి వేడితో కూడిన తన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడు. తన స్వేచ్ఛా రచన జీవితానికి చరమగీతం పాడుతుందని తెలిసినా వెనుకంజ వేయని మేరు నగ ధీరుడు. అపూర్వ త్యాగ ధనుడు.షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించాడు. తండ్రి హబీబుల్లా ఖాన్. తల్లి లాయహున్నీసా బేగం. వారి కుటుంబం ఉత్తర ప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది. షోయబ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి బిఎ, జర్నలిజం డిగ్రీ పూర్తి చేశాడు. బొంబాయిలో ఇంటర్మీడియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా ఉత్తీర్ణుడైనాడు. తన కుమారునిలో గాంధీ మహాత్ముని పోలికలున్నాయని భావించి హబీబుల్లాఖాన్... 'షోయబుల్లా గాంధీ' అని ముద్దుగా పిలుచుకునే వాడు. గాంధీ లాగానే షోయబ్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణించడంలో నిబద్ధతను, మొండితనాన్ని ప్రదర్శించాడు. తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. నిరంకుశ పాలన, దోపిడీ, దౌర్జన్యాలు సాగదంటూ సామాన్యుడు సమరం సాగిస్తున్న సమయమది. అది పత్రికలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న కాలం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తా ప్రచురణ చేయడానికి సాహసించని గడ్డుకాలం. ఉస్మానియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, ప్రజాస్వామ్య కాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుండి షోయబుల్లా ఖాన్ బయట కొచ్చాడు. సమ సమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా



ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచు కున్నాడు. చిత్తశుద్ధి, అంకితభావం, నిబద్ధత కలిగిన జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు. మొదట షోయబ్ 'తేజ్ 'అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాదకుడిగా చేరాడు. నిరంకుశ నిజాం ప్రభుత్వం, ఆయన తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచ కాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించాడు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు. కణకణ మండుతున్న నిప్పుకణికల్లాంటి షోయబుల్లాఖాన్ అక్షరాలకు ప్రచురణ అవకాశం అప్పటికే ముందుముల నర్సింగ రావు నిర్వహణ లోని రయ్యత్ పత్రిక కల్పించింది. ఆయన స్వతంత్ర భావ ప్రకటనలకు ఆ పత్రిక వేదిక అయింది. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను మూసి వేయించింది. నిజాం దౌర్జన్యాన్ని ఎదిరించడానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదను కున్నాడు షోయబుల్లా ఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది. బూర్గుల రామకృష్ణారావు ఇంట్లో ఇమ్రోజ్ ఆఫీస్ ఉండేది. ఉర్దూలో ఇమ్రోజ్ అంటే ఈ రోజు. పాలక వర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడు. 'ఇమ్రోజ్' దిన పత్రిక తొలి సంచిక 1947 నవంబరు 17 వ తేదీన వెలువ డింది. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరి అని పేర్కొన్నాడు. పదునైన విమర్శనాస్త్రాలు సంధించాడు. ఎక్కడ ఏ మూలన నిజాం ఏలుబడిలో ఆగడాలు చెలరేగుతున్నా, ఎక్కడ ఆర్మీ క్యాంప్స్ ఉన్నా వాటి గురించి నిర్భయంగా రాసేవాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావాల్సిందేనని తన రాతలతో స్పష్టం చేసేవాడు. నిజాంకు వ్యతిరేకంగా ఉన్న ముస్లిం విద్యావంతుల అభిప్రాయాలను ప్రచురించే వాడు. నిజాం మొండి తనానికి, రజాకార్ల ఉన్మాదానికి ఎక్కువ బలవుతోంది పేద ముస్లిం కుటుంబాలు, యువకులేనని ఎన్నో సార్లు ఆవేదన చెందాడు. రచనల ద్వారా బహిర్గతం చేశాడు.కమ్యూనిస్టులు, ఆర్యసమాజ్ వారు, విద్యార్థులు, యూత్ లీగ్ ఎవరు పోరాటాలు చేసినా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్తలన్నీ ప్రముఖంగా ప్రచురించాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావడమనేది షోయబుల్లా ఖాన్ కల. లక్ష్యం. దాని కోసం ఆత్మార్పణ కైనా సిద్ధ పడ్డాడు. నడి రోడ్డు మీద ప్రాణాలను బలి పెట్టాడు. రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ 1948 ఆగష్టు 19 సభలో షోయబ్ చేతులు నరికి వేస్తామని బహిరంగం గానే హెచ్చరించాడు. 1948 అగష్టు 21న.. కాచిగూడ లోని రైల్వే స్టేషన్ రోడ్ లో ఇమ్రోజ్ ఆఫీసులో పని పూర్తి చేసుకుని అర్ధ రాత్రి బావమరిది ఇస్మాయిల్ ఖాన్ తో కలిసి ఇంటికి బయలు దేరిన షోయబుల్లాను ఒక్కసారిగా పదిమంది దుండగులు చుట్టుముట్టి ఆయన వార్తలు రాసే కుడి అర చేతిని ముష్కరులు నిర్దాక్షిణ్యంగా నరికి వేశారు. అడ్డుకో బోయిన ఇస్మాయిల్ నూ తీవ్రంగా గాయ పరిచి గానీ వదల్లేదు. నెత్తిటి మడుగులో కొట్టుమిట్టాడిన షోయబుల్లాను ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా 1948 ఆగస్టు 22 న తెల్లవారు జామున షోయబ్ తుది శ్వాస విడిచాడు. నిజాం సర్కార్ షోయబ్ అంతిమ యాత్రను నిషేధించింది. అంతిమ యాత్ర పోలీసు బందూకుల మధ్య జరిగింది. గోషామహల్ మాలకుంట శ్మశాన వాటికలో ఆయన ఖననం జరిగింది.

## అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం

అక్టోబర్ 19, 1952లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర డిమాండ్‌తో పొట్టి శ్రీరాములు మద్రాసులో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన దినం. 50రోజుల నిరహార దీక్ష తరువాత, మద్రాసును వదులుకొంటే ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం సాధ్యపడు తుందని ప్రధాని నెహ్రూ ప్రకటించినా, పొట్టి శ్రీరాములు అందుకు అంగీకరించ కుండా తన నిరాహార దీక్షను కొనసాగించి డిసెంబర్ 15వ తేదీన ఆత్మార్పణ చేసుకొన్న నేపథ్యం. అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరు తున్నది. మద్రాసు ప్రెసిడెన్సీలో 40 శాతం జనసంఖ్య, 58 శాతం రాష్ట్ర విస్తీర్ణం తెలుగు వారిదే. రాష్ట్ర రాజకీయాలలో తమకు పలుకుబడి లేదని, తమిళుల చేత అవహేళనకు గురౌతున్నామన్న భావన తెలుగు వారిలో మెదలైంది. 1911 లో ఆనాటి వార్తా పత్రికల వ్యాసాల ద్వారా, సంపాదకీయం ద్వారా తెలుగు ప్రజలలో ప్రత్యేక రాష్ట్ర వాంఛ మొదలైంది. 1911 చివరి నాటికి ప్రత్యేక రాష్ట్ర చర్చ ఊపందుకుంది. తెలుగు మాట్లాడే ప్రజలందరూ ఒకే రాష్ట్రంగా ఏర్పడాలనే అభిప్రాయాలు ఆంధ్రరాష్ట్ర ఉద్యమం ప్రారంభమైనప్పటి నుండి వినబడు తుండేది. హైదరాబాద్ సంస్థానం విమోచన తర్వాత సమైక్య తెలుగు రాష్ట్రం ఏర్పాటుకు అవకాశాలు పెరిగాయి. 1949 లో అయ్యదేవర కాళేశ్వరరావు విశాలాంధ్ర మహాసభ ఏర్పాటు చేశారు. 1951 లో కూడా కాంగ్రెస్ అఖిల భారత సమావేశాలలో ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు విశాలాం ధ్ర విషయాన్ని ప్రస్తావించారు.ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు.ఈ నేపథ్యంలోనే శ్రీరాములు లక్ష్య సాధన కోసం ఆమరణ దీక్ష ప్రారంభించా లని నిర్ణయించారు. "మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి" అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. "ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చా లంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడు తోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది". తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. "ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు" అని సూచించారు.

# ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాల వేడుక







**ఉప్పల్,అక్టోబర్19 (సూర్యరేఖ)**ట్రస్మా ఉప్పల్ మండల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.ట్రస్మా ఉప్పల్ మండలంలోని 110ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జ్ఞాపికల ద్వారా వారిని సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మెగా, ఒమేగా గ్రూప్స్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ మాలతిరెడ్డిలు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల సేవలు వారు చేసె నిరంతర కృషి అని కొనియాడారు.గురువుని నమ్ముకుంటే జీవితంలో ఉన్నత స్థాయిలో ఉంటామని వారు ఈ స్థాయిలో ఉండటానికి తమ గురువుల కారణమన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల ట్రస్మా ప్రెసిడెంట్ బాణాల విజేందర్ రెడ్డి మాట్లాడుతూ...దేశ భవిష్యత్తును రూపుదిద్దే టీచర్లు ఆరోగ్యంగా ఉంటేనే అన్ని సాధ్యమవుతుందని ప్రైవేట్ స్కూల్లో పనిచేసే టీచర్లకు ఆరోగ్య సమస్యల దృష్ట్యా ఎలాంటి సమస్యలు తలెత్తిన హెల్త్ కార్డు, ఇన్సూరెన్సులతో సంబంధం లేకుండా పెద్ద హాస్పిటల్లో ఖర్చుకు భయపడి వెనకడుగు వేసే టీచర్లకు మన ట్రస్మా భరోసాగా ఉంటుందని తక్కువ ఖర్చు ద్వారా పెద్ద సమస్యలు కూడా పరిష్కరించడానికి టి.ఎక్స్. హాస్పిటల్స్ సిఇఒ డా. కిశోర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి ,ట్రస్మా మేడ్చల్ మల్కాజ్గిరి ప్రెసిడెంట్ నాగరాజు ఉప్పల్ మండల ఎంఈఓ పి రామారావు,ట్రస్మా ఉప్పల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,ఉప్పల్ ట్రస్మా జనరల్ సెక్రటరీ లక్ష్మీ దేవమ్మ,ట్రస్మా స్టేట్ జాయింట్ సెక్రటరీ షేక్ మదర్,ట్రస్మా డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ సతీష్ ,ఉప్పల్ ట్రస్మా ఎక్స్ ప్రెసిడెంట్ దన్ సాగర్, రాజు ఎల్,చందన,రాజు కె.ఇస్మాయిల్, అల్తాఫ్ పాఠశాల కరెస్పాండంట్స్ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భరత్ నగర్ బురుజుగల్లి రూ.92లక్షలతో జరుగుతున్న డ్రైనేజ్ నిర్మాణ పనులు





## పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,అక్టోబర్19(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ భరత్ నగర్ బురుజుగల్లిలో రూ.92 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు డ్రైనేజీలను నిర్మాణాలను పనులను ఆదివారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. డివిజన్ లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు డ్రైనేజీలను నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్గా ఆదర్శ డివిజన్గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్, సల్లా ప్రభాకర్ రెడ్డి,పాలడుగు లక్ష్మణ్,యేరా శ్రీనివాస్, సోమ బాలమణి మోత్కూరి శ్రీహిత్ బాబీ,జిత్తురెడ్డి కొత్త వంశీ మేకల రామ్ రెడ్డి మేకల మధుసూదన్ రెడ్డి పిన్నిటి భూపాల్ రెడ్డి కొత్త మలేష్ గౌడ్,ధర్మ రెడ్డి,దశరత్ కురుమ తమ్మాలి రాజు తమ్మాలి కిషోర్,పుల్ల ప్రభాకర్ గొండి ప్రశాంత్ రెడ్డి సుడుగు నవీన్ రెడ్డి ముత్తంగరి రామ్,హరి యాదవ్ సోమ మలేష్ అడపా గౌతమ్ బజార్ నవీన్ గౌడ్, టైసిన్ బురుజు రవి కేమిడి ఇంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం కించపరిచింది.. కావూరి వెంకటేష్

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్19(సూర్యరేఖ)**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన ప్రభుత్వ ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తూ కించపరిచిందని తెలంగాణ జాగృతి కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ కావూరి వెంకటేష్ మండి పడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కావూరి వెంకటేష్ మాట్లాడు తూ...ఎన్నికలకు ముందు ఉద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వారిని పూర్తిగా విస్మరించిందన్నారు. ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డీఏలు విడుదల చేస్తామని చెప్పి కేవలం ఒక్క డీఏ విడుదల చేసారని ప్రభుత్వం తీరుపై ఉద్యోగులంతా తీవ్ర అసంతృప్తితో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే నెరవేర్చాలని పెండింగ్ డీఏలన్నీ విడుదల చేయాలని కావూరి వెంకటేష్ డిమాండ్ చేశారు.

# జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాల సేవలు హర్షనీయం







**ఫైర్ డిపార్ట్మెంట్ అప్రమత్తంగా ఉండాలి..**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**

**రామాయంపేట,అక్టోబర్19 (సూర్యరేఖ)** జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాల సేవలు హర్షనీయం ఫైర్ డిపార్ట్మెంట్ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. ఆదివారం రామాయంపేట మండలంలోని అగ్నిమాపక కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.ఫైర్ స్టేషన్ల కేంద్రంలో పలు రకాల పరికరాల పనితీరు వాహనాల ఉపయోగం సిబ్బంది హాజరు పట్టికలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాల సేవలు హర్షనీయం తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది శిక్షణ పరికరాలు భవన భద్రతా నియమాలు వంటి అంశాలపై అధికారులకు సూచనలు అందించామన్నారు. ఆపద సమయాల్లో ప్రజలనుంచి వచ్చేటు వంటి ఫిర్యాదులకు వెంటనే స్పందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అగ్నిమాపక సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన ఉప్పల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి



**ఉప్పల్,అక్టోబర్ 19(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర పీ.సీ.సీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ శివారెడ్డిని పార్టీపరమైన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఏబ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సుర్వి మురళిగౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశ్వబ్రాహ్మణ సంఘము గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతిచారి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల టెండర్లకు 23వరకు గడువు పొడిగింపు..

**27న డ్రాలు..ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సి.హెచ్.శ్రావణి**

**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్19 (సూర్యరేఖ)**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైన్స్ టెండర్ల దరఖాస్తు గడువు చివరిరోజు బీసీ బంద్ కారణంగా శనివారం బ్యాంకులు మూతపడటంతో కొందరు దరఖాస్తు చేసుకోలేకపోయారని దీంతో దరఖాస్తుల స్వీకరణను ఈనెల 23వ తేదీ వరకు పొడిగిస్తూ ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారని గోల్కొండ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సి.హెచ్.శ్రావణి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గోల్కొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఎస్.హెచ్.ఓ సి.హెచ్.శ్రావణి మాట్లాడుతూ... మద్యం దుకాణాల టెండర్లకు గడువు 23 వరకు పొడిగించడం జరిగిందని ఈ నెల 27వ తేదీన డ్రాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.గతేడాది 1.32 లక్షల దరఖాస్తులు రాగా ఈసారి కేవలం 87 వేల దరఖాస్తులు రావడంతో గడువును పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు.

## వెస్ట్ జోన్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నేతలను సన్మానించిన బీసీ ఐక్యవేదిక.



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్19(సూర్యరేఖ)**జర్నలిస్టుల సమస్యలు పరిష్కరానికి వెస్ట్ జోన్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ కార్వాన్ ఏర్పడిన సందర్భంగా యూనియన్ అధ్యక్షుడి అరవింద్ కుమార్ యాదవ్, సలహాదారు ప్రవీణ్ కుమార్ యాదవ్,లు ఎన్నికైన సందర్భంగా బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ లో నిర్వహించిన సమావేశంలో కార్వాన్ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు అనిల్ కుమార్, ప్ర.కార్యదర్శి అంబటి శ్రీనివాస్,లు మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి,మిఠాయిలు తినిపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు డిజివర్ సింగ్,వేణుగౌడ్,కట్ల అశోక్,శ్రీధర్ సాగర్,బిసి ఐక్య వేదిక కార్యవర్గ సభ్యులు గౌరవ అధ్యక్షులు అడిగి మల్లికార్జున్,పంపి శ్రీనివాస్, వెంకటేష్ సీ.శంకర్ నర్సింగ్ రాకేష్,వెంకటేష్ సాగర్,యశ్వంత్ చారి,ప్రభు పూజారి తదితరులు పాల్గొని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిజాంపేట మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు..

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్**



**నిజాంపేట,అక్టోబర్19(సూర్యరేఖ)** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ మండల ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ దీపావళి చెడుపై మంచిని సాధించి విజయానికి ప్రతీకగా,చీకటిని పారదోలే వెలుగుల పండుగ దీపావళిని ప్రతి ఇంట ఆనందాలను సిరులను కురిపించాలని మండల ప్రజలందరికీ సకల శుభాలు సంపదలు సౌభాగ్యాలు కలగాలని ఆ వరలక్ష్మి అమ్మవారిని కోరుతున్నామన్నారు. అందరికీ ముందస్తుగా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పుట్టినరోజు సందర్భంగా శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకున్న రేగళ్ల సతీష్ రెడ్డి





## పూజారి,అర్చకుల ఆశీర్వాదం తీసుకున్న రేగళ్ల సతీష్ రెడ్డి

**ఉప్పల్,అక్టోబర్19 (సూర్యరేఖ)** బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు,సాయిమల అయ్యప్పస్వామి దేవాలయం చైర్మన్ రేగళ్ళ సతీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. అనంతరం శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రధాన మేల్ శాంతి (పూజారి) శ్రీశ్రీశ్రీ ఎస్.అరుణ్ కుమార్ నంబూత్రి, మాలికాపురోత్తమ దేవి ఆలయ ప్రధాన అర్చకులు మెయిల్ శాంతి టీ.వాసుదేవన్ నంబూద్రి దివ్యమైన ఆశీస్సులతో వారు సతీష్ రెడ్డిని శాలువతో సన్మానం చేసి దీవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గురుస్వామి బాలానగర్ గనుసాల జంగయ్య గురు స్వామి,సురేష్ నేత,రాజశేఖర్ రెడ్డి తదితరులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు.

# రామాయంపేట కేసీఆర్ కాలనీకి కొత్త ఊపు.. రూ.4 కోట్లతో మోడల్ డబుల్ బెడ్రూం రూపం..

రామాయంపేట కేసీఆర్ కాలనీ అభివృద్ధి వేగవంతం.!
రూ.4 కోట్ల ప్రతిపాదనలు,సిసి రోడ్లు,డ్రైనేజీ పనులు ప్రారంభం..
సిసి రోడ్లు,డ్రైనేజీ,విద్యుత్,తాగునీటి పనులు కొనసాగుతున్నాయి..
అభివృద్ధికి కీలక భూమిక..
మైనాంపల్లి రోహిత్ రావ్,హనుమంతరావు, సుప్రబాత్,లు
కాలనీ కొత్త కమిటీ ఏర్పాటు..స్థానిక అభివృద్ధికి పునాది
పార్క్,చెట్ల నాటడం,కాలువల శుభ్రత వంటి ప్రణాళికలు సిద్ధం..
కేసీఆర్ కాలనీని మోడల్ కాలనీగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు..






**రామాయంపేట,అక్టోబర్19(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణ శివారులోని డబుల్ బెడ్రూం కేసీఆర్ కాలనీ అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి.ప్రజల దీర్ఘకాలిక ఆశలు నెరవేరే దిశగా మౌలిక సదుపాయాల మెరుగుదల ప్రారంభమైంది.కాలనీ అధ్యక్షుడు కట్ట ప్రభాకర్ మాట్లాడుతూ...మా కేసీఆర్ కాలనీ అభివృద్ధికి ప్రభుత్వం దృష్టి సారించింది.రూ.4 కోట్ల విలువైన సిసి రోడ్లు,డ్రైనేజీలు,విద్యుత్ లైన్లు,తాగునీటి పైపులు, వీధి దీపాలు వంటి పలు మౌలిక వసతుల ప్రతిపాదనలు ఇప్పటికే పంపించాం..వాటిలో ఎక్కువశాతం పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.ఇది సాధ్యమైనది స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతోనే మెదక్ ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావ్,మాజీ ఎమ్మెల్యే హనుమంత రావు,రాష్ట్ర కార్యదర్శి సుప్రభాతం రమేష్ రెడ్డి,ల సమన్వయం లేకుండా ఈ దశకు చేరుకోవడం అసాధ్యం.వారి పట్ల మా కాలనీ ప్రజలందరం కృతజ్ఞతలు తెలుపుతున్నామని ప్రభాకర్ అన్నారు.కాలనీ అభివృద్ధి కేవలం సిసి రోడ్లకే పరిమితం కాని, కాలువల శుభ్రత,చెరువు సమీప రహదారి విస్తరణ, చెట్ల నాటకం,పార్క్ అభివృద్ధి వంటి ప్రణాళికలు కూడా సిద్ధంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు. ప్రతి కుటుంబానికి సురక్షిత నివాసం,శుభ్రమైన వాతావరణం కల్పించడం మా ప్రధాన లక్ష్యం అని ఆయన తెలిపారు.ఇక తాజాగా కాలనీ అభివృద్ధి పనుల సమన్వయానికి కొత్త కమిటీ ఏర్పాటు.కొత్త కమిటీలో యువత,మహిళా ప్రతినిధులు, పెద్దలు సమానంగా చోటు దక్కించుకున్నారు.ఈ కమిటీ స్థానిక అవసరాలను గుర్తించి,ప్రతీ నెల అభివృద్ధి సమీక్ష సమావేశాలు నిర్వహించనుంది.ప్రజలతో మాట్లాడినప్పుడు చాలా మంది కాలనీ నివాసులు ప్రభుత్వం స్థానిక నాయకుల పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఎన్నేళ్లుగా ఎదురుచూసిన రోడ్లు ఇప్పుడు వాస్తవ రూపం దాల్చాయి.మా పిల్లలు తడిపాదాలతో పాఠశాలకి వెళ్లాల్సిన రోజులు పోతున్నాయని కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు.ఇక మరోవైపు కాలనీ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వ విభాగాలతో సమన్వయం కొనసాగుతోందని అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు. మా లక్ష్యం కేసీఆర్ కాలనీని రామాయంపేట పట్టణంలో మోడల్ కాలనీగా తీర్చిదిద్దడం అని ఆయన నిశ్చయంగా తెలిపారు.

# సురక్షిత దీపావళి కోసం సమగ్ర మార్గదర్శకాలు

**జిలా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు.**
**నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట,అక్టోబర్19(సూర్యరేఖ)** దీపావళి పండుగను సురక్షితంగా ప్రశాంతంగా, ప్రమాదరహితంగా జరుపుకునేందుకు నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ తరపున జిల్లాఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాలమేరకు ప్రజలకు భద్రతా మార్గదర్శకాలు జారీచేయబడ్డాయి. అగ్నిప్రమాదాలు గాయాలు శబ్దకాలుష్యాన్ని నివారించడానికి బాధ్యతాయుతంగా జరుపుకో వాల్సిన అవసరాన్నితెలిపారు.

**-బాణసంచా భద్రతా సూచనలు..**

లైసెన్స్ పొందిన విక్రేతల నుండి మాత్రమే కొనుగోలు చేయాలి..బహిరంగ ప్రదేశాలలో మాత్రమే కాల్చాలి, మండే పదార్థాలకు దూరంగ,సింథటిక్ దుస్తులు కాకుండా కాటన్ దుస్తులు ధరించాలి. పిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పటాకులు కాల్చాలి.నీరు,ఇసుక లేదా అగ్ని మాపక యంత్రం సిద్ధంగా ఉంచాలి.'డడ్' క్రాకర్లను తిరిగి వెలిగించరాదు.15-20 నిమిషాల తరువాత నీటిలో నాన బెట్టాలి.ఇళ్లలో,టెర్రస్‌లపై లేదా మూసి వేసిన ప్రదేశాలలో పటాకులు పేల్చరాదు.జంతువులు లేదా మనుషుల వైపు పటాకులు విసరరాదు.

**దీపాలు,ఇతర లైటింగ్ భద్రత..**

దియాలు,కొవ్వొత్తులుస్థిరమైన,మండని ఉపరితలాలపై ఉంచాలి.కర్టెన్లు,కాగితపు అలంకరణలు,విద్యుత్ వైర్లకు దూరంగా ఉంచాలి. వెలిగించిన దీపాలను గమనించకుండా వదిలి పెట్టరాదు.నాణ్యత కలిగిన విద్యుత్ లైట్లు మాత్రమే ఉపయోగించాలి,సాకెట్లను ఓవర్‌లోడ్ చేయరాదు

**-శబ్దం పర్యావరణ పరిరక్షణ..**

సుప్రీంకోర్టు ఆదేశించిన సమయ పరిమితులు పాటించాలి. ఆసుపత్రులు విద్యాసంస్థల సమీపంలో పటాకులు పేల్చరాదు. గ్రీన్ క్రాకర్లు(పర్యా వరణహిత పటాకులు) వాడటానికి ప్రజలను ప్రోత్సహించారు.


**-అత్యవసర సంప్రదింపు నంబర్లు..**

పోలీస్ కంట్రోల్ రూమ్ (పిసిఆర్) 100 ఇతర 8712670399 ఫైర్ కంట్రోల్ రూమ్,101ఎమర్జెన్సీరెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ (ఈఆర్ ఎస్ఎస్)112,ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ...ప్రజల భద్రత మాకు




అత్యంత ప్రాధాన్యం..పటాకులను జాగ్రత్తగా ఉపయోగించి, చట్టపరంగా బాధ్యతాయుతంగా ఈ దీపావళిని జరుపుకోవాలని తెలిపారు.మీ జాగ్రత్త మీ కుటుంబ సురక్షకు హామీ." నారాయణపేట పోలీస్ శాఖ చట్టం, శాంతి భద్రతలను కాపాడుతూ,ప్రజలకు సురక్షితమైన, ఆనంద భరితమైన దీపావళి కావాలని ఆకాంక్షిస్తోంది.

## బాకీ కార్డులను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు..



**నిజాంపేట,అక్టోబర్19(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఐదవరోజు బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరిచ్చేంతవరకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామన్నారు.రానున్న స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంపత్, వెంకటస్వామి,శేఖర్,ఆకుల మహేష్,బండారి తిరుమల్,స్వామిగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ,బంధుమిత్రులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు..

**గంజి రఘునాథ్.**



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్19(సూర్యరేఖ)** చీకటిని పారదోలుతూ చెడు మీద గెలిచిన మంచిని గుర్తు చేసుకుంటూ దీపావళి పండుగను జరుపుకుంటామని కార్వాన్ పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు గంజి రఘునాథ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంతులు విరజిమ్మే టపాసులు, అందమైన దీపాలతో వెలిగిపోయే ఇళ్లతో యావత్ భారతదేశం సంబరాల్లో మునిగిపోతుందని,ఈ పండుగ వేళ దీపాల కాంతుల నడుమ దీపావళి రోజున లక్ష్మీదేవిని పూజించడం ప్రధాన ఆచారం అన్నారు. లక్ష్మీదేవి సిరిసంపదలు,ఐశ్వర్యానికి ప్రతీకయని ఇంతటి విశిష్టమైన అద్వితీయ క్షణాల వేళ లక్ష్మీదేవి మీ ఇంటికి రావాలని,మీ జీవితంలో వెలుగు పూలు వికసించాలని కోరుకుంటూ ఆత్మీయులకు బంధుమిత్రులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి అభ్యర్థి విజయీభవ అంటూ లంకల దీపక్ రెడ్డి అభినందనలు..



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్19(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు ఈశ్వరప్ప,పారాసోని వెంకటేష్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహా కార్యదర్శి ప్రభు పూజారి,శ్రీనివాస్ యాదవ్,ల బృందం జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ శ్రీనగర్ కాలనీ డివిజన్ బిజెపి కార్యాలయంలో అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయీభవ అంటూ మీ గెలుపుకు కృషిచేస్తామని అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ,బీజేపీ అనుబంధ సంఘాల రాష్ట్ర,జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

## సెంచరీతో చెలరేగిన నైట్.. భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన ఇంగ్లండ్




సెమీఫైనల్ రేసులో వెనకబడిన భారత జట్టు ముందు ఇంగ్లండ్ భారీ లక్ష్యాన్ని ఉంచింది. ఓపెనర్లు శుభారంభమివ్వడంతో మిడిలార్డర్ బ్యాటర్లు దంచేసి జట్టుకు కొండంత స్కోర్ అందించారు. హీథర్ నైట్ (109) సెంచరీతో చెలరేగగా ఇంగ్లండ్ అలవోకగా 300 కొడుతుందనిపించింది. కానీ, డెత్ ఓవర్లలో పుంజుకున్న దీప్తి శర్మ (4-51), శ్రీచరణి(2-68) .. వరుసగా వికెట్లు తీశారు. వీరిద్దరి విజృంభణతో టెయిలెండర్లు చకచకా పెవిలియన్ చేరడంతో ఇంగ్లండ్ 8 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది. ఇండోర్ వేదికగా జరగనున్న మ్యాచ్‌లో భారత్, ఇంగ్లండ్ గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగాయి. అయితే.. టాస్ గెలిచిన బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌కు ఓపెనర్లు టమ్మీ బ్యూమంట్(22), అమీ జోన్స్ (56) అదిరే ఆరంభమిచ్చారు. భారత బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వని ఈ ద్వయం నిదానంగా ఆడుతూ పవర్ ప్లేలో 44 రన్స్ రాబట్టింది. ఓవర్‌కు 5లోపు రన్‌రేటుతో సాగినప్పటికీ ఆ తర్వాత ఇద్దరూ బ్యాట్ ఝులిపించారు. అయితే.. ప్రమాదకరమైన ఈ ద్వయాన్ని విడదీసింది దీప్తి శర్మ. డేంజరస్ బ్యూమంట్‌ను బౌల్డ్ చేసి తొలి వికెట్ 73 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. వికెట్ పడిన జోరు తగ్గించని జోన్స్ అర్ధ శతకం పూర్తి చేసింది. కానీ, కాసేపటికే ఆమె దీప్తి ఓవర్లో స్మృతి మంధాన చేతికి చిక్కింది.

## సీఎం రేవంత్ రెడ్డి,పేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం..

డిగ్రీ కళాశాలకు నిధులు మంజూరుపై పాలాభిషేకం..



**నారాయణపేట,అక్టోబర్19(సూర్యరేఖ)**నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రానికి పేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.6.10 కోట్లు మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెంపర్నికరెడ్డి చిత్రపటాలకు ఆదివారం చిట్టెం నర్సిరెడ్డిచౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పేట ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, చిట్టెం మాధవరెడ్డి,ఉంగరాల వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి దామోదర్ రెడ్డి,ధన్వాడ మండల అధ్యక్షులు కావలి నరహరి రాజేందరెడ్డి,నాగేశ్వర్ రెడ్డి,మండల నాయ కులు ఉగ్గురాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్‌లో సత్తా చాటిన గంగిడీ పుల్లారెడ్డి






**రాజేంద్రనగర్,అక్టోబర్19 (సూర్యరేఖ)** టెన్త్ తెలంగాణ మాస్టర్స్ డిస్టిక్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ 2025 జీహెచ్ఎంసీ స్విమ్మింగ్ పూల్ హైదరాబాద్ అంబర్‌పేట్ లో నిర్వ హించారు.స్విమ్మింగ్ కాంపిటీషన్ లో గంగిడీ పుల్లారెడ్డి 400 మీటర్స్ ఫ్రీ స్టైల్,3 స్థానం,100 మీటర్స్ బెస్ట్ స్ట్రోక్ లో ఒకటవ మొదటి స్థానం,200 ఫ్రీ స్టైల్ 3మూడవ స్థానంలో మెడల్స్ సాధించారు.ఈ మేరకు మెడల్,లను అందుకున్నారు. ఈ పోటీలను తెలంగాణ స్విమ్మింగ్ మాస్టర్ అసోసియేషన్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కొండ మురళి,అంబర్పేట్ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ చైర్మెన్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...క్రీడల్లో చిన్నప్పటి నుంచే ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఈ మేరకు గంగిడీ పుల్లారెడ్డిని అభినందించారు.

## పెరిగిన యస్ బ్యాంక్ లాభం: రూ. 654 కోట్లు




**ముంబై:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రైవేట్ రంగ యస్ బ్యాంక్ నికర లాభం రూ. 654 కోట్లకు చేరింది. గత క్యూ2లో నమోదైన రూ. 553 కోట్లతో పోలిస్తే 18 శాతం పెరిగింది. ఇక లోన్‌బుక్ 6.4 శాతం వృద్ధి చెందడంతో కీలకమైన నికర వడ్డీ ఆదాయం 0.10 శాతం మెరుగుపడి 4.6 శాతానికి చేరింది. ఇతర ఆదాయం 16.9 శాతం పెరిగి రూ. 1,644 కోట్లుగా నమోదైంది. తాజా స్లిప్పేజీలు అంతక్రితం త్రైమాసికంలో ఉన్న రూ. 1,458 కోట్ల నుంచి రూ. 1,248 కోట్లకు దిగివచ్చాయి. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి పెద్దగా మార్పు లేకుండా 1.6 శాతం స్థాయిలో కొనసాగుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 10 శాతం స్థాయి రుణ వృద్ధి సాధించాలని నిర్దేశించుకున్నట్లు బ్యాంక్ ఎండీ ప్రశాంత్ కుమార్ చెప్పారు. ఇకనుంచి నికర వడ్డీ మార్జిన్లు మరింత మెరుగుపడగలవని ఆయన పేర్కొన్నారు. జపాన్ దిగ్గజం ఎస్ఎంబీసీ 24 శాతం పైగా వాటాను కొనుగోలు చేసినప్పటికీ, తక్షణమే వ్యాపార ప్రణాళికల్లో మార్పులేమీ ఉండబోవని కుమార్ వివరించారు. భవిష్యత్ ప్రణాళికలను నిర్దేశించే వార్షిక సర్వసభ్య సమావేశం యథా ప్రకారంగానే జరుగుతుందని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 80 శాఖలను ప్రారంభించే ప్రణాళికలు ఉన్నట్లు వివరించారు.

## స్కోడా ఒక్టావియా నయా మాడల్ ధర రూ.49.99 లక్షలు

**న్యూఢిల్లీ :** దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను పరిచయం చేసింది స్కోడా ఇండియా. ఒక్టావియా పరిధిని మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ నయా మాడల్‌ను తీసుకొచ్చింది. కేవలం 100 యూనిట్లు మాత్రమే విక్రయించనున్న ఈ కారు ధర రూ.49.99 లక్షలుగా నిర్ణయించింది. రెండు లీటర్ల టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో తయారైన ఈ కారు 6.4 సెకండ్లలోనే 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్నది. గంటకు 250 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది.

# రామాయంపేట ప్రెస్ క్లబ్ ప్రమాణ స్వీకార మహోత్సవం









**రామాయంపేట,అక్టోబర్19(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో జర్నలిస్టుల ఐక్యతకు నిదర్శనంగా టీయూడబ్ల్యూజే ఐజేయూ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం స్థానిక శ్రీకర ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాల్ చారి,రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కంది శ్రీనివాస్ రెడ్డి,ఐజేయూ రాష్ట్ర కమిటీ సభ్యులు బుక్కఅశోక్,మిన్పూర్ శ్రీనివాస్,లు హాజరయ్యారు.వీరి సమక్షంలో రామాయంపేట టీయూడబ్ల్యూజే ఐజేయూ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. అధ్యక్షుడిగా మద్దెల సత్యనారాయణ ఉపాధ్యక్షుడిగా ధర్పల్లి బైరవరెడ్డి,ప్రధాన కార్యదర్శిగా రాగి లింగం కోశాధికారిగా కట్ట ప్రభాకర్, సహాయ కార్యదర్శులుగా రామారావు యాదగిరి, కూస్తి నారాయణ ముఖ్యసలహాదారులుగా చంద్రపు అమరేందర్ రెడ్డి,పాతూరి రమేష్ గౌడ్ మర్కు నగేష్ కార్యవర్గ సభ్యులుగా తుజాల శ్రీనివాస్ గౌడ్, బోయిని రాజు,కమ్మరి వెంకట రాములు మేకల శివాజీ రాచపల్లి సురేష్ సిహెచ్. సుమన్ బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకారం అనంతరం అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ మాట్లాడుతూ. జర్నలిస్టులు సామాజిక మార్పుకు దారితీసే శక్తిగా రానున్న రోజుల్లో పత్రికారంగ అభివృద్ధి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం,సంఘ బలోపేతం దిశగా కృషిచేస్తామని ఆయన తెలిపారు.జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాల్ చారి మాట్లాడుతూ... రామాయంపేటలో ఏర్పడిన ఈ కొత్త బృందం ఐజేయూ విలువలను ముందుకు తీసుకెళ్లాలని, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం ఏకతాభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు.

# మంచిర్యాల జిల్లా అధ్యక్ష పదవి రేసులో బండి ప్రభాకర్ యాదవ్





**బెల్లంపల్లి,అక్టోబర్19(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి రేసులో ఉన్న బండి ప్రభాకర్ యాదవ్‌కి ప్రజలతో పాటు పార్టీ నాయకుల నుండి విస్తృత మద్దతులభిస్తోంది. ప్రజల్లోనూ,పార్టీ క్యాడర్‌లోనూ ఆయనకు ఉన్న విశ్వాసం,అందర్నీ కలుపుకునే సామర్థ్యం కారణంగా ప్రభాకర్ యాదవ్ బలమైన నాయకుడిగా ఎదిగారు.జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఆయనకు విశేష ఆదరణ ఉంది. పార్టీకి కొత్త ఊపు తీసుకురాగలిగే నాయకుడు, ప్రజలతో మమేకం అయ్యే స్వభావం కలిగిన బండి ప్రభాకర్ యాదవ్‌కి అధ్యక్ష పదవి దక్కితే ప్రజలకూ నాయకులకూ న్యాయం జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు.ఇలాంటి ప్రజానాయకుడికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆశీర్వాదం లభిస్తే మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ మరింత బలపడుతుందని కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.బండి ప్రభాకర్ యాదవ్ నాయకత్వంలో పార్టీ ఐక్యతతో ముందుకు సాగి,రాబోయే ఎన్నికల్లో విజయాన్ని సాధిస్తుందనే నమ్మకం ప్రజల్లో కనిపిస్తోంది.

## బ్యాటర్ల వైఫల్యం.. ఆసీస్ చేతిలో చిత్తైన టీమిండియా

ఆస్ట్రేలియా పర్యటనను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో 7 వికెట్ల తేడాతో పరాజయంపాలైంది. వరుణుడి ఆటంకాల నడుమ సాగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పలు అంతరాయాల తర్వాత మ్యాచ్‌ను 26 ఓవర్లకు కుదించారు. ఆసీస్ ఆహ్వానం మేరకు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 9 వికెట్ల నష్టానికి 136 పరుగులు మాత్రమే చేయగలిగింది. వికెట్‌కీపర్ కేఎల్ (38), అక్షర్ పటేల్ (31) ఓ మోస్తరు స్కోర్లు చేయడంతో ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. ఆఖరి ఓవర్‌లో అరంగేట్రం? ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి (19 నాటౌట్) రెండు సిక్సర్లు బాది గౌరవప్రదమైన స్కోర్ అందించాడు.

దారుణంగా విఫలమైన రోహిత్, కోహ్లి

నాలుగు నెలల విరామం తర్వాత (ఛాంపియన్స్ ట్రోఫీ) రీఎంట్రీ ఇచ్చిన రోహిత్ శర్మ (8), విరాట్ కోహ్లి (0) దారుణంగా విఫలమయ్యారు. ఫుల్‌టైమ్ వన్డే కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే శుభ్‌మన్ గిల్ (10) నిరాశపరిచాడు. శ్రేయస్ అయ్యర్ (11) పరుగులు చేసేందుకు చాలా ఇబ్బంది పడ్డాడు. వాషింగ్టన్ సుందర్ 10, హర్షిత్ రాణా 1, అర్షదీప్ సింగ్ డకౌటయ్యారు.

సత్తా చాటిన ఆసీస్ బౌలర్లు

ఆసీస్ బౌలర్లలో జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ ఓవెన్, కుహ్నేమన్ తలో 2 వికెట్లు తీయగా.. స్టార్క్, ఎల్లిస్ చెరో వికెట్ పడగొట్టారు.

సునాయాసంగా ఛేదించిన ఆసీస్

26 ఓవర్లలో భారత్ 136 పరుగులు చేసినప్పటికీ.. డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఆసీస్ లక్ష్యాన్ని అన్నే ఓవర్లలో 131 పరుగులకు కుదించారు. ఆసీస్ 21.1 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

# దీపావళి పండుగ రోజు ప్రజలు పలు జాగ్రత్తలు వహించాలి.."






**నారాయణపేట,అక్టోబర్19(సూర్యరేఖ)**దీపావళి వండుగను పురస్కరించుకొని పౌరులందరూ టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని పలు ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని గ్రీన్ హెల్త్ సర్వీస్108 సీఈవో సుధాకర్ ఆదేశాలతో ఉమ్మడి జిల్లా మేనేజర్ సామ్రాట్ ముందస్తు చర్యలలో భాగంగా ప్రజలకు కొన్ని ముందు జాగ్రత్త చర్యలను సూచించారు.టపాసులు కాల్చుతున్నప్పుడు ఇంటికి బయట దూరంగా పేల్చాలి,ధ్వని అధికంగా వచ్చే టపాసులు కాల్చకపోవడం మంచిది.టపాసులు వెలిగిస్తున్న ప్పుడు శరీరానికి వదులుగా ఉండే నూలు దుస్తులను ధరించాలి, కాళ్లకు చెప్పులు ధరించాలి, కంటి అద్దాలు మాస్కును ధరించాలి చేతులలో టపాసులు పేలకుండా జాగ్రత్త వహించాలి.ఈ దీపావళికి అత్యవసర పరిస్థితులు 5శాతం నుండి 10 శాతం వరకు పెరుగుతాయని అంచన,మద్యం తాగి వాహనాలు నడవ కూడదని సూచించారు. కేవలం అగ్ని ప్రమాదాలే కాక రోడ్డు యాక్సి డెంట్లు,విద్యుత్ షాక్,గర్భిణీ స్త్రీలు,ఇతర అత్యవస ర పరిస్థితుల్లో మా 108 అత్యవసర స్పందన బృందం రాష్ట్రవ్యాప్తంగా హాట్స్ స్పాట్ ప్రాంతాల్లో అంబులెన్సులు సిద్ధంగా ఉంచి ఘటనా స్థలానికి వీలైనంత త్వరగా చేరుకునేందుకు సిద్ధంగ ఉన్నా మని అత్యవసర పరిస్థితులలో 108 టోల్ ఫ్రీనెంబర్ కుకాల్ చేసి సహాయం కోరాలని సూచించారు.

సూర్య



# దీపావళి అమ్మకాల సందడి ప్రారంభం





**బెల్లంపల్లి,అక్టోబర్19(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణం మొత్తం దీపావళి పండుగ వాతావరణంలో నిండిపోయింది.పండుగ సమీపిస్తుండటంతో ముందుగానే కొనుగోళ్లు, అమ్మకాల జోరు మొదలైంది.పట్టణంలోని ప్రధాన వీధులు,మార్కెట్ ప్రాంతాలు,బజార్లు ప్రజలతో కిక్కిరిసిపోయాయి. కొత్త దుస్తులు,బంగారు ఆభరణాలు బాణాసంచా బొమ్మలు, గృహెూపకరణాలు,స్వీట్లు కొనుగోలు చేసేందుకు ప్రజలు విస్తారంగా వచ్చి సందడి సృష్టిస్తున్నారు. దూర ప్రాంతాలైన కాసిపేట, తాండూర్ తదితర ప్రాంతాల నుండి వ్యాపారులు బెల్లంపల్లికి వచ్చి తాత్కాలిక స్టాళ్లు,దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈసారి అమ్మకాలు బాగున్నాయి, ప్రజలు ఉత్సాహంగా వస్తువులు కొంటున్నారని విక్రేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కొందరు వ్యాపారులు చెబుతూ,దీపావళి ముందు మూడు రోజులే మా కోసం ప్రధాన కాలం.ఈ సమయంలో ఎక్కువగా అమ్మకాలు జరుగుతాయన్నారు. పండుగ సమయాన్ని పురస్కరించుకొని పిల్లల కోసం బొమ్మలు రంగురంగుల దీపాలు,బాణాసంచా స్టాళ్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడంతో చిన్నారులు ఆనందోత్సాహంతో మునిగిపోయారు. మహిళలు కొత్త దుస్తులు,అలంకరణ వస్తువులు స్వీట్లు,నైవేద్య సామగ్రి కొనుగోలులో నిమగ్నమయ్యారు.దీపావళి పండుగ మన సంప్రదాయాలు,సాంస్కృతిక విలువలకు ప్రతీకగా ప్రతి ఇంటిని వెలుగులతో ప్రకాశింపజేస్తుంది. వ్యాపారులు మాత్రమే కాదు, పండుగ సన్నాహాల్లో బెల్లంపల్లి ప్రజలు సంతోషంగా, ఐక్యతతో ముందుకు సాగుతున్నారు. దీపాల పండుగతో వెలుగులు నిండిన బెల్లంపల్లి, ఆర్థికంగా కూడా చైతన్యం సంతరించుకుంటోంది.

# బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి



మాజీ డీసీఎంఎస్ చైర్మన్,మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్






**శంషాబాద్,అక్టోబర్19(సూర్యరేఖ)** రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ డీసీఎంఎస్ చైర్మన్,మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అన్నారు.ప్రజలు కాంగ్రెస్ బీజేపీ పార్టీలతో విసిగిపోయారని అన్నారు.తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని వివరించారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ ఆయన కుమారుడు పెద్దషాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్,2018లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసిన అంజిబాబు దంపతులు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిపథంలో సాగిందని వివరించారు.ప్రజల్లో ప్రస్తుత పాలకుల పట్ల తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైందన్నారు.ప్రజలు సైతం తిరిగి బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు రావుల శ్రీధర్‌రెడ్డి,పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# చదువు సాగేదెలా..!

## సర్కారు బడులకు చేరని పార్ట్-2 పాఠ్య పుస్తకాలు

## సమీపిస్తున్న ఎస్ఏ-2 పరీక్షలు

## రవాణా చార్జీలు లేక గోదాములకే పరిమితం

## విద్యార్థులకు తప్పని తిప్పలు



ఆదిలాబాద్‌టౌన్: సర్కారు బడుల్లో చదువుతున్న విద్యార్థులకు సరఫరా చేయాల్సిన పార్ట్%-%2 పాఠ్య పుస్తకాలు ఇంకా గోదాముల్లోనే నిల్వ ఉన్నాయి. పార్ట్%-%1 పుస్తకాల సిలబస్ సెప్టెంబర్‌లో పూర్తయింది. అక్టోబర్ నుంచి పార్ట్%-%2 సిలబస్ బోధించాల్సి ఉంటుంది. సెప్టెంబర్‌కు ముందే సంబంధిత పాఠశాలలకు ఆయా పాఠ్య పుస్తకాలను సరఫరా చేయాల్సి ఉండగా, జాప్యం జరిగింది. ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు లేకపోవడంతో పాఠ్య పుస్తకాలు జిల్లా కేంద్రంలోని గోదాములకే పరిమితం అయ్యాయి. ఈనెల 24 నుంచి సమ్మెటీవ్ అసిస్మెంట్ (ఎస్ఏ%-%1)పరీక్షలు జరగనున్నాయి. ఇందులో పార్ట్-2కు సంబంధించిన సిలబస్ ఉంటుంది. కాగా, పాఠ్యపుస్తకాల సరఫరాలో జాప్యం కారణంగా విద్యార్థులకు ఇబ్బందులు తప్పేటట్లు కనిపించడం లేదు.

**గోదాముల్లోనే నిల్వ..**

జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలను సరఫరా చేస్తోంది. ఇదివరకు ఒకేసారి పాఠ్య పుస్తకాలను బడులకు సరఫరా చేసేది. అయితే బైలింగ్వల్ (తెలుగు, ఆంగ్ల భాష)లో పుస్తకాలను ప్రచురిస్తున్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం అమలు చేయడంతో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రచురిస్తున్న విషయం తెలిసిందే. జూన్‌లో పార్ట్%-%1కు సంబంధించి 4లక్షల 83వేల 110 పాఠ్య పుస్తకాలను బడులకు సరఫరా చేశారు. పార్ట్%-%2కు సంబంధించి తెలుగు, ఉర్దూ మీడియం విద్యార్థులకు 1లక్ష 36వేల 610 పాఠ్య పుస్తకాలను సరఫరా చేయాల్సి ఉంది. గత జూలై నుంచి ఈనెల 15వరకు జిల్లా కేంద్రంలోని పాఠ్య పుస్తకాల గోదాంకు పుస్తకాలు చేరుకున్నాయి. వీటిని సంబంధిత పాఠశాలలకు పంపించాల్సి ఉంది. 2 నుంచి 5వ తరగతి విద్యార్థులకు గణితం, ఈవీఎస్, 6,7 తరగతి విద్యార్థులకు గణితం, సామాన్య, సాంఘిక శాస్త్రం, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు గణితం, భౌతిక, జీవ, సాంఘిక శాస్త్రాల పుస్తకాలు పంపిణీ జరగాల్సి ఉంది.

నిధుల లేమితో ఇబ్బందులు..

పాఠ్య పుస్తకాలను సంబంధిత మండలాలకు సరఫరా చేసేందుకు ట్రాన్స్‌పోర్ట్ చార్జీలను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ సమగ్ర శిక్ష నుంచి రూ.3లక్షలు మంజూరు చేశారు. అయితే ఇవి కాగితాలకే పరిమితం అయ్యాయి. మొదటి విడతలో కలెక్టర్ ఆదేశాల మేరకు డీసీఈబీ ద్వారా రూ.లక్ష 50వేలు విడుదల చేయించారు. మరో రూ.1లక్ష 20వేలు పాఠ్య పుస్తకాల మేనేజర్ తన సొంత ఖర్చుతో సరఫరా చేశారు. ప్రస్తుతం రెండో విడత సరఫరాకు నిధులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆదిలాబాద్ అర్బన్, రూరల్, మావల మండలాలకు సంబంధించిన ఉపాధ్యాయులు గోదాంకు వచ్చి పాఠ్య పుస్తకాలను తీసుకెళ్తున్నారు. దూర మండలాలకు సంబంధించి ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విషయమై జిల్లా విద్యాశాఖ ఏడీ వేణుగోపాల్ గౌడ్‌ను వివరణ కోరగా.. రూ.3లక్షల నిధులు మంజూరైనప్పటికీ విడుదల కాలేదు. సంబంధిత మండలాల ఎంఈవోలు పాఠ్య పుస్తకాలను గోదాముల నుంచి తీసుకెళ్లాలని సూచించాం. నిధులు వచ్చిన తర్వాత వారికి చెల్లిస్తాం. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడతాం.

## నత్తనడకన కొరటా- చనాఖ బ్యారేజ్

ఇంకా పూర్తి కాని డిస్ట్రిబ్యూటరీలు

తొమ్మిదేళ్లుగా సా..గుతున్న పనులు

పాలకుల తీరుపై సర్వత్రా విమర్శలు



**సాత్నాల:** ఆదిలాబాద్ జిల్లాలో దిగువ పెన్‌గంగపై నిర్మిస్తున్న కొరటా%-% చనాఖ బ్యారేజ్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. 2016లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరంభించిన ఈ ప్రాజెక్టు మూడేళ్లలోనే పూర్తి కావాల్సి ఉంది. తొమ్మిదేళ్లవుతున్నా ఇప్పటికీ అందుబాటులోకి రాకపోవడం గమనార్హం. బ్యారేజ్ పూర్తయినా ఇంకా కాలువల పనులు మాత్రం పూర్తి కాలేదు. పెన్‌గంగ పరీవాహక ప్రాంతాల్లో వృథా అవుతున్న వరద నీటిని నిల్వ చేసి రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టు రాజకీయ హామీలకే పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పాలకుల నిర్లక్ష్యం, సాంకేతిక లోపాలు, అసంపూర్తి కాలువల కారణంగా జాప్యం అవుతున్నట్లు తెలుస్తోంది. ఎన్‌గంగ పరీవాహక ప్రాంతాల్లో వరద ప్రవాహంతో వృథాగా పోతున్న నీటిని ఒడిసిపట్టి రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2016లో ఈ బ్యారేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు రూ.1200 కోట్లు ఖర్చయినట్లు అధికారులు చెబుతున్నారు. మరో రూ.800 కోట్లు అవసరం ఉందని పేర్కొంటున్నారు. ఇందులో భూసేకరణ, డిస్ట్రిబ్యూటరీలు, పంప్‌హౌస్ నిర్మాణాలకు నిధులు అవసరం ఉంటాయని అంటున్నారు. ప్రధాన కాలువల నిర్మాణం పూర్తయినప్పటికీ డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. పిప్పల్‌కోటి నుంచి భీంపూర్ వరకు 14 గ్రామాల్లో, హత్తిఘాట్ నుంచి బేల వరకు కాలువల నిర్మాణానికి సైతం భూ సేకరణ చేపట్టాల్సి ఉంది. ఇందుకు గాను రైతులకు పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని చెబుతున్నారు. కాగా కొన్నేళ్లుగా ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో పనులు నిలిచిపోయినట్లు పేర్కొంటున్నా రు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పనులు త్వరి తగతిన పూర్తిచేసి బ్యారేజ్‌ను అందుబాటులోకి తీ సుకురావాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

## పంటలకు మద్దతు ధర కల్పించాలి : నాగేశ్వరరావు



**కారేపల్లి :** రైతులకు మద్దతు ధర అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం బృందాలు ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాల్లో పంటలను పరిశీలించాయి. అధిక వర్షాలతో పత్తి పంట ఎదుగుదల లేక, గిట్టబాటు పోవటం, పత్తికాయ నల్లబడటంను వారు పరిశీలించారు. వరి పోలాలు చీడపీడలతో తాలు అధికంగా కనిపిస్తుందని రైతులు సీపీఐ(ఎం) నేతలకు వివరించారు. అధిక వర్షాలతో పెసర పంట చేతికి రాకుండా పోయిందనిరైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితి సరిగా లేక పంటలు రక్షించుకోవటానికి రైతులు అవస్థలు పడ్డారన్నారు. యూరియా కొరతతో రైతుకు పంట పెట్టుబడి విపరీతంగా పెరిగిందన్నారు. రైతుకు గిట్టుబాటు కావాలంటే పత్తి కొనుగోలు సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కారేపల్లిలో వెంటనే సీసీఐ కేంద్రాన్ని తెరిచి మద్దతు ధర రూ.7710తో కొనుగోళ్లు ప్రారంభించాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు పోతర్ల నాగేశ్వరరావు, నాయకులు కరపటి సీతారాములు, కుర్సం శ్రీను, బొజెడ్ల గోవిందరావు, వల్లపు లింగయ్య, కరపటి లక్ష్మయ్య, పాయం ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్‌లో అండర్-14, 17 జిల్లా స్థాయి చెస్ ఎంపిక పోటీలు



**తాండూర్ :** మంచిర్యాల జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-14,17 చెస్ బాలురు, బాలికల జిల్లాస్థాయి ఎంపిక పోటీలు ఆదివారం తాండూర్ మండల కేంద్రంలోని విద్యాభారతి హైస్కూల్‌లో నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు, గురుకులాల పాఠశాలలకు చెందిన 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడా కారులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ జోనల్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని క్రీడా సమాఖ్య ప్రతినిధి, ఎస్జీఎఫ్ సెక్రటరీ ఎండీ యాకూబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోటీల కన్వీనర్, పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్, పాఠశాల అకాడమీ డైరెక్టర్ సౌమ్య, ప్రినిపాల్ సరోజిని, పోటీల చెస్ ఆర్బిటర్స్ సమ్మయ్య, ఆకాష్, కార్తీక్, క్రీడల అబ్జర్వర్ పాశం శ్రీనివాస్, నిర్వాహక కార్యదర్శులు బాలకృష్ణ, రాజు, తారకేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయులు రాజమహమ్మద్, వహీదాబేగం, విశాల, వామన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ ఫ్రైయర్లు క్యాన్సర్‌కు కారణం అవుతాయా?

ప్రస్తుతం చాలా మంది ఎయిర్ ఫ్రైయర్లు కొనడానికే ఎక్కువ ఆస్తకి చూపిస్తున్నారు. ఎందుకంటే, ఇవి ఎక్కువ నూనె, కేలరీలు లేకుండా ఆరోగ్యకరమైన ఆహారాన్ని రెడీ చేసి ఇస్తాయి. అందుకే చాలా మంది వీటిని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. అయితే అధిక ఉష్ణోగ్రత వద్ద ఎయిర్ ఫ్రైయర్స్ ఉపయోగించడం వలన క్యాన్సర్ ప్రమాదం కలిగించే ప్రమాదం ఉంది అంటున్నారు ఆరోగ్య నిపుణులు. నిపుణులు అసలు ఎయిర్ ఫ్రైయర్స్ గురించి ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. నిజానికి చెప్పాలంటే ఎయిర్ ఫ్రైయర్స్ క్యాన్సర్‌కు కారణం కాదు,కానీ ఎయిర్ ఫ్రైయర్‌లు అక్రిలామైడ్‌లు అనే సమ్మేళనాలను విడుదల చేస్తాయి. ఇవి క్యాన్సర్ కారకాలు,వీటితోనే ప్రమాదం పొంచి ఉందని చెబుతున్నారు. దీని గురించి గట్ హెల్త్ నిపుణుడు,డాక్టర్ డింపుల్ జాంగ్డా మాట్లాడుతూ.. ప్రస్తుతం క్యాన్సర్ అనేది చాప కింద నీరులా వ్యాపిస్తుంది. చాలా మంది దీని బారిన పడుతున్నారు. దీనికి ముఖ్యకారణం తీసుకుంటున్న ఆహారం, జీవనశైలి. అయితే ఇప్పుడు అంతా ట్రెండ్‌కు అలవాటు పడిపోయి, అనారోగ్య సమస్యలు కొనితెచ్చుకుంటున్నారు.ముఖ్యంగా ఆధునాతనపరికరాల వాడకం ఎక్కువైపోంది. అందులో చాలా మంది ఇప్పుడు ఎయిర్ ఫ్రైయర్స్ ఉపయోగిస్తున్నారు.ఇది మంచిదే కానీ కొన్ని సార్లు ప్రమాదకరం కూడా కావచ్చు. నాన్ స్టిక్ పూత అనేది ఆహారంలోకి వివిధరకాల సమ్మేళనాలను విడుదల చేస్తుంది. అయితే ఎయిర్ ఫ్రైయర్స్ ఎక్కువగా నాన్ స్టిక్ పూతతో తయారు చేయబడి ఉంటాయి.వీటిని మనం ఉపయోగించినప్పుడు, వేడి వలన విషపూరిత పొగలను విడుదల చేస్తుంది. ఇది మీ ఆహారంలోకి కూడా వెళ్లి, అది విషపూరితమైనదిగా మారుతుంది. దీర్ఘకాలం దీనిని ఉపయోగించడం వలన ఇది కాలేయ సమస్యలు, మూత్రపిండాల సమస్యలపై తీవ్ర ప్రభావం చూపుతుందని వారు పేర్కొన్నారు. చాలా ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద వంట చేసే సమయంలో ఎయర్ ఫ్రైయర్స్ అక్రిలామైడ్, పాలీ సైక్లిక్, ఆరోమాటిక్ హైడ్రోకార్బన్స్ వంటి క్యాన్సర్ కారకాను ఇవి విడుదల చేస్తాయి. అయితే ఇవి ఎక్కువగా తృణధాన్యాలు, బంగాళ దుంపలు, మాసం, గుడ్లు , చేపలు వంటి ఉప్పత్తుల సమయంలో ఎక్కువగా వస్తాయంట. అందుకే వీటిని ఎయిర్ ఫ్రైయర్స్‌లో ఉడికించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. ముఖ్యంగా ఎయిర్ ఫ్రైయర్స్ ఉపయోగించే వారు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవడానికి కొన్ని చిట్కాలు పాటించాలంట. అందులో ముఖ్యంగా సిరామిక్ లేదా స్టీల్ పూతతో ఉన్న ఎయిర్ ఫ్రైయర్స్ కొనుగోలు చేయడం వలన క్యాన్సర్ ప్రమాదాన్ని కాస్త తగ్గించుకోవచ్చును. అలాగే మీరు ఎయిర్ ఫ్రైయర్స్ ఉపయోగించనప్పుడు, తక్కువ ఉష్ణోగ్రత పై ఉడికించడం మంచిదంట. మీ ఆహారం కోసం దాదాపు అర టీస్పూన్ నూనె మాత్రమే ఉపయోగించాలంట.





# చిలగడదుంపతో కంటిచూపు




చిలగడదుంప (స్వీట్ పొటాటో) కేవలం రుచికరమైన దుంప మాత్రమే కాదు, పోషకాల గని అని ఆహార నిపుణులు బలంగా చెబుతున్నారు. శరీరానికి అవసరమైన విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వలన దీనిని 'సూపర్‌ఫుడ్' అని కూడా పిలవవచ్చు. ముఖ్యంగా, ఒక మధ్యస్థాయి ఉడికించిన చిలగడదుంప, మన రోజువారీ విటమిన్ 'ఏ' అవసరాలను 100% కంటే ఎక్కువగా అందించి ఆరోగ్యానికి అపారమైన ప్రయోజనాలను చేకూరుస్తుంది. చిలగడదుంపలోని ఈ అపారమైన విటమిన్ 'ఏ' నిధి వెనుక ఉన్న రహస్యం– 'బీటా-కెరోటిన్'. ఈ శక్తిమంతమైన ప్లాంట్ పిగ్మెంట్ శరీరంలోకి వెళ్ళాక విటమిన్ 'ఏ'గా మారుతుంది. ఇది ఆరోగ్యకరమైన కంటిచూపుకు కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా, బలమైన రోగనిరోధక శక్తిని పెంచి, శరీరాన్ని అంటువ్యాధులు మరియు ఇతర అనారోగ్యాల నుండి కాపాడటంలో సహాయపడుతుంది. బీటా-కెరోటిన్ కేవలం విటమిన్ 'ఏ' ఉత్పత్తికి మాత్రమే పరిమితం కాదు. ఇది ఒక శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. మన దైనందిన జీవితంలో ఏర్పడే 'ఆక్సీకరణ ఒత్తిడి', శరీరంలో కలిగే 'మంట'ని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ఈ రెండు సమస్యలు గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు దారితీసే ప్రమాదాన్ని పెంచుతాయి. చిలగడదుంప వీటిని నియంత్రించడం ద్వారా గుండె, మూత్రపిండాల వంటి కీలక అవయవాల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ముఖ్యమైన విటమిన్ 'ఏ'తో పాటు, చిలగడదుంపలో ఫైబర్, విటమిన్ 'సి', మాంగనీస్, పొటాషియం వంటి అనేక ఇతర పోషకాలు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషక మిశ్రమం జీర్ణక్రియను మెరుగుపరచడం నుండి రక్తపోటును నియంత్రించడం వరకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కాబట్టి, చిలగడదుంపను క్రమం తప్పకుండా ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా పోషక విలువలతో కూడిన ఆరోగ్యకరమైన జీవనశైలిని పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# మెడ నలుపును పోగొట్టే అద్భుతమైన ఇంటి చిట్కాలు!



మెడ చుట్టూ నలుపు ఏర్పడటం అనేది చాలామందిలో కనిపించే ఒక సాధారణ సమస్య. హార్మోన్ల మార్పులు, ఊబకాయం, సరైన చర్మ సంరక్షణ లేకపోవడం లేదా కొన్ని ఆరోగ్య సమస్యల కారణంగా మెడ ప్రాంతం నల్లగా మారవచ్చు. అయితే, దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ వంటింట్లో సులభంగా లభించే పదార్థాలను ఉపయోగించి ఈ నలుపును సమర్థవంతంగా తొలగించుకోవచ్చు. ఈ సహజమైన చిట్కాలు మీ చర్మానికి ఎలాంటి హాని చేయకుండా మెడను కాంతివంతంగా మారుస్తాయి.పెరుగు మరియు నిమ్మరసం ఒక శక్తివంతమైన కలయిక. పెరుగులో ఉండే లాక్టిక్ ఆమ్లం చర్మాన్ని మృదువుగా చేసి, పాత కణాలను తొలగించడానికి సహాయపడుతుంది. నిమ్మరసంలో సహజమైన బ్లీచింగ్ గుణాలు ఉంటాయి, ఇవి చర్మం రంగును తేలికపరుస్తాయి. ఒక గిన్నెలో కొద్దిగా పెరుగు తీసుకుని, దానికి కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి మెడ చుట్టూ మసాజ్ చేస్తూ రాయండి. 15 నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేస్తే, క్రమంగా నలుపు తగ్గుముఖం పడుతుంది.పసుపు మరియు పాల మిశ్రమం కూడా మెడ నలుపును పోగొట్టడంలో చాలా బాగా పనిచేస్తుంది. పసుపులో యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ మరియు యాంటీఆక్సిడెంట్ గుణాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి చర్మానికి మెరుపునిస్తాయి. పాలలో ఉండే పోషకాలు చర్మాన్ని తేమగా ఉంచుతాయి. కొద్దిగా పసుపును పాలలో కలిపి పేస్ట్‌లా తయారుచేసి, మెడ ప్రాంతంలో అప్లై చేయండి. దాదాపు 20 నిమిషాలు ఆరిన తర్వాత శుభ్రం చేసుకుంటే, మెడ చర్మం కాంతివంతంగా తయారవుతుంది. కొద్దిగా శ్రద్ధ, సరైన సంరక్షణ ఉంటే మెడ నలుపును సులభంగా నివారించవచ్చు. చర్మ సంరక్షణలో భాగంగా ఎక్స్‌ఫోలియేషన్ (స్క్రబ్బింగ్) ముఖ్యం. అలోవెరా జెల్, కాఫీ పొడి మరియు చిటికెడు పసుపు కలిపి మెడకు అప్లై చేసి, అది ఆరిన తర్వాత సున్నితంగా స్క్రబ్ చేయడం వల్ల డెడ్ స్కిన్ సెల్స్ తొలగిపోతాయి. అలోవెరా చర్మాన్ని చల్లబరుస్తుంది, కాఫీ పొడి రక్త ప్రసరణను పెంచుతుంది, పసుపు మెరుపునిస్తుంది. ఈ చిట్కాలను క్రమం తప్పకుండా పాటించడం ద్వారా, నల్లబడిన మెడ ప్రాంతం కూడా ముఖంలాగే ప్రకాశవంతంగా, మెరుస్తూ తయారవుతుంది.

# బ్రేక్ ఫాస్ట్‌కి బ్రెడ్ ఆమ్లెట్ తినొచ్చా?



తగినంత సమయం లేకపోవడం వల్ల చాలా మంది అల్పాహారంగా బ్రెడ్ ఆమ్లెట్ లేదా మ్యాగీ వంటి త్వరగా తయారుచేసే ఆహారాలను తినడానికి ఆసక్తి చూపుతున్నారు. రోజంతా శక్తిని పొందడానికి బ్రేక్ ఫాస్ట్ చాలా ముఖ్యం. కాబట్టి అది పోషకమైనదిగా ఉండాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. నేటి వేగవంతమైన జీవితంలో సమయం లేకపోవడం వల్ల చాలా మంది అల్పాహారంగా బ్రెడ్ ఆమ్లెట్ లేదా మ్యాగీ వంటి త్వరగా తయారుచేసే ఆహారాలను తినడానికి ఆసక్తి చూపుతున్నారు. రోజంతా శక్తిని పొందడానికి బ్రేక్ ఫాస్ట్ చాలా ముఖ్యం. కాబట్టి అది పోషకమైనదిగా ఉండాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. బ్రెడ్ ఆమ్లెట్ కొంతవరకు పోషకాలతో కూడిన అల్పాహారం. దీనిలో ఉపయోగించే గుడ్లల్లో ప్రోటీన్ ఉంటుంది. గుడ్లలోని అధిక-నాణ్యత ప్రోటీన్ కండరాల మరమ్మత్తుకు సహాయపడుతుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం బ్రెడ్ ఆమ్లెట్లు తినడం ప్రధానంగా మీరు వాటిని ఎలా తయారు చేస్తారు, ఎంత తింటారు అనే దానిపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా వారానికి రెండుసార్లు మాత్రమే గుడ్లు తింటే సరిపోతుంది. గుడ్లలోని అమైనో ఆమ్లాలు ఆరోగ్యకరమైన జుట్టు, గోర్లు, చర్మానికి చాలా ముఖ్యం. బ్రెడ్‌లోని కార్బోహైడ్రేట్లు, గుడ్లలోని ప్రోటీన్, కొవ్వు కలయిక శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. వారానికి 7 కంటే ఎక్కువ గుడ్లు తినే ఆరోగ్యవంతులకు కూడా గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారికి ఇది మరింత ప్రమాదకరం. పోషకాలను పొందడానికి మల్టీ-గ్రెయిన్ బ్రెడ్‌ను ఉపయోగించడం మంచిది. ఎందుకంటే ఇందులో ఫైబర్ ఉంటుంది. జీర్ణక్రియకు ఇది సహాయపడుతుంది. పిండితో తయారు చేసిన సాదా బ్రెడ్‌లో ఫైబర్ ఉండదు. రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతుంది. ఆమ్లెట్ తయారు చేసేటప్పుడు సంతృప్త కొవ్వులు కలిగిన నూనె లేదా వెన్నను ఎక్కువ పరిమాణంలో ఉపయోగించడం ఆరోగ్యానికి హానికరం. బ్రెడ్ ఆమ్లెట్లు శరీరానికి త్వరిత శక్తిని అందించినప్పటికీ, బ్రెడ్‌లో తక్కువ పోషకాలు, అధిక కేలరీలు, అలాగే ఆమ్లెట్ తయారీలో ఉపయోగించే కొవ్వు అల్పాహారం పోషక విలువలను తగ్గిస్తాయి. అందువల్ల ప్రతిరోజూ అల్పాహారంగా బ్రెడ్ ఆమ్లెట్లు తినడం మంచిది కాదు. దీనివల్ల శరీరంలో పోషక లోపాలు ఏర్పడతాయి.


# బాత్రూమ్‌లో ఫోన్ వాడకం మంచిదేనా!



గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్‌లు పేగు ఆరోగ్యంపై ముఖ్యమైన హెచ్చరిక చేస్తున్నారు: బాత్రూమ్‌లో ఫోన్ వాడకాన్ని వెంటనే ఆపేయాలి. ఈ అలవాటు మనలో చాలా మందికి ఉన్నప్పటికీ, ఇది ఆరోగ్యానికి పెను ముప్పుగా మారుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.ముఖ్యంగా, ఫోన్‌లో నిమగ్నమై ఎక్కువ సమయం కమోడ్‌పై కూర్చోవడం వలన మలసిరలపై అనవసరమైన ఒత్తిడి పెరుగుతుంది. దీని ఫలితంగా పైల్స్ (మొలలు) వచ్చే ప్రమాదం 46% వరకు పెరుగుతున్నట్టు వైద్యులు అంచనా వేస్తున్నారు. కేవలం ఈ ఒక్క అలవాటును మానుకోవడం ద్వారా పేగు సంబంధిత సమస్యలను గణనీయంగా తగ్గించుకోవచ్చు.మలబద్ధకం లేదా కష్టం లేకుండా మలవిసర్జన చేయడం అనేది మెరుగైన పేగు ఆరోగ్యానికి ప్రాథమిక సూత్రం. దీనికి నివారణ చర్యలు కూడా సులభంగానే ఉన్నాయి. వైద్యులు సిఫారసు చేసిన ప్రధాన మార్గాలలో మొదటిది, బాత్రూమ్‌లో ఫోన్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడం. తద్వారా అనవసరంగా ఎక్కువసేపు కూర్చోవడం నివారించబడుతుంది. అలాగే, ఆహారంలో మార్పులు చేసుకోవడం చాలా ముఖ్యంబీ అధిక ఫైబర్ (పీచు పదార్థాలు) కలిగిన ఆహారాన్ని పుష్కలంగా తీసుకోవడం, మరియు శరీరాన్ని నిరంతరం హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం వలన మలం సులభంగా కదలడానికి సహాయపడుతుంది. ఈ రెండు పద్ధతులు మలబద్ధకాన్ని తగ్గించి, మలవిసర్జన సమయాన్ని తగ్గిస్తాయి.అంతేకాకుండా, సరైన భంగిమలో కూర్చోవడం కూడా పేగు ఆరోగ్యానికి కీలకం. వెస్ట్రన్ కమోడ్‌ను ఉపయోగించే వారు, పాదాల కింద ఒక చిన్న స్టూల్‌ను ఉంచుకోవడం మంచిది. ఈ చిన్న మార్పు, కూర్చునే భంగిమను కొద్దిగా మార్చి, సహజంగా మలవిసర్జన అయ్యేందుకు వీలు కల్పిస్తుంది, తద్వారా మలసిరలపై ఒత్తిడి తగ్గుతుంది. ఈ ఆరోగ్య చిట్కాలతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రత కూడా చాలా అవసరం. బాత్రూమ్ వాడకం తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం వలన వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. కాబట్టి, ఆరోగ్యవంతమైన జీవనశైలి కోసం బాత్రూమ్ అలవాట్లలో చిన్న మార్పులు చేసుకోవడం చాలా అవసరం. ఫోన్‌ను పక్కన పెట్టడం, పీచు పదార్థాలు తీసుకోవడం, తగినంత నీరు తాగడం, మరియు కూర్చునే భంగిమను సరి చేసుకోవడం ద్వారా పైల్స్ వంటి ఇబ్బందికరమైన సమస్యల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు. ఈ సులభమైన చిట్కాలు పాటించడం వలన పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడంతో పాటు, మొత్తం జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుచుకోవచ్చు.

# బిజినెస్

## పెరిగిన యస్ బ్యాంక్ లాభం: రూ. 654 కోట్లు



**ముంబై:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రైవేట్ రంగ యస్ బ్యాంక్ నికర లాభం రూ. 654 కోట్లకు చేరింది. గత క్యూ2లో నమోదైన రూ. 553 కోట్లతో పోలిస్తే 18 శాతం పెరిగింది. ఇక లోన్‌బుక్ 6.4 శాతం వృద్ధి చెందడంతో కీలకమైన నికర వడ్డీ ఆదాయం 0.10 శాతం మెరుగుపడి 4.6 శాతానికి చేరింది. ఇతర ఆదాయం 16.9 శాతం పెరిగి రూ. 1,644 కోట్లుగా నమోదైంది. తాజా స్లిప్పేజీలు అంతక్రితం త్రైమాసికంలో ఉన్న రూ. 1,458 కోట్ల నుంచి రూ. 1,248 కోట్లకు దిగివచ్చాయి. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి పెద్దగా మార్పు లేకుండా 1.6 శాతం స్థాయిలో కొనసాగుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 10 శాతం స్థాయి రుణ వృద్ధి సాధించాలని నిర్దేశించుకున్నట్లు బ్యాంక్ ఎండీ ప్రశాంత్ కుమార్ చెప్పారు. ఇకనుంచి నికర వడ్డీ మార్జిన్లు మరింత మెరుగుపడగలవని ఆయన పేర్కొన్నారు. జపాన్ దిగ్గజం ఎస్ఎంబీసీ 24 శాతం పైగా వాటాను కొనుగోలు చేసినప్పటికీ, తక్షణమే వ్యాపార ప్రణాళికల్లో మార్పులేమీ ఉండబోవని కుమార్ వివరించారు. భవిష్యత్ ప్రణాళికలను నిర్దేశించే వార్షిక సర్వసభ్య సమావేశం యథా ప్రకారంగానే జరుగుతుందని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 80 శాఖలను ప్రారంభించే ప్రణాళికలు ఉన్నట్లు వివరించారు.

## స్కోడా ఒక్టావియా నయా మాడల్ ధర రూ.49.99 లక్షలు

**న్యూఢిల్లీ :** దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను పరిచయం చేసింది స్కోడా ఇండియా. ఒక్టావియా పరిధిని మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ నయా మాడల్‌ను తీసుకొచ్చింది. కేవలం 100 యూనిట్లు మాత్రమే విక్రయించనున్న ఈ కారు ధర రూ.49.99 లక్షలుగా నిర్ణయించింది. రెండు లీటర్ల టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో తయారైన ఈ కారు 6.4 సెకండ్లలోనే 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్నది. గంటకు 250 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది.



# సామాన్యులు కన్నెత్తి చూడలేని స్థితిలో బంగారం

బంగారం ధరలు స్టాక్ మార్కెట్‌తో పోటీపడుతూ రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఆకాశాన్నంటిన ధరలతో కొనుగోళ్లు లేక బంగారం వ్యాపారస్తులు డీలా పడుతున్నారు. శనివారం ధనత్రయోదశి నాడైనా వ్యాపారం కళకళలాడుతుందని బంగారు దుకాణాల యజమానులు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు. భారతీయ సంప్రదాయంలో బంగారానికి ప్రత్యేక స్థానం. ఏ శుభకార్యం ఉన్నా బంగారం ప్రస్తావన లేకుండా ఆ కార్యక్ర మం పూర్తి కాదు. ప్రజలు వారివారి స్థాయిలో ఎంతో కొంత బంగారం ఆభరణాలను కొనుగోలు చేసి తమ హుందాతనాన్ని ప్రదర్శిస్తారు. అయితే గడిచిన కొన్ని మాసాలుగా బంగారం ధర ఊహించని స్థాయిలో పెరుగుతుండడంతో ఆ ప్రభావం వ్యాపారంపై పడింది. తత్ఫలితంగా ఉమ్మడి కృష్ణాజిల్లాలోని వందలాది బంగారు దుకాణాల్లో వ్యాపారం దారుణంగా పడిపోయిందని వ్యాపారులు వాపోతున్నారు.

**రెండేళ్లలో రెట్టింపైన ధర..**

దేశంలోనే విజయవాడ బంగారం విక్రయాలకు చాలా ముఖ్యమైన ప్రాంతంగా వ్యాపారులు చెబుతారు. ఇక్కడ వ్యాపారులు, బంగారం ఆభరణాలు చేసే కార్మికుల సంఖ్య వేలల్లోనే ఉంటుంది. ఇక్కడ బంగారం ధరలో మార్పులు ఆయా వర్గాలను సైతం తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. విజయవాడలో 2023 అక్టోబర్‌లో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.60వేలు ఉండగా 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.55,450గా ఉంది. తాజాగా శుక్రవారం అదే 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర రూ. 1,35,000 కాగా 22 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములు రూ.1,21,700గా ఉంది. గడిచిన వారం రోజు లుగా బంగారం పరుగులు పెడుతూనే ఉంది. కొద్దిగా తడబడినా పరుగులు కొనసాగిస్తోంది.

**ఉమ్మడి జిల్లాలో దిగజారిన వ్యాపారం**

ఉమ్మడి కృష్ణాజిల్లాలో ప్రతి రోజూ 150 నుంచి 200 కిలోల బంగారం వ్యాపారం జరుగుతుందని అంచనా. విజయవాడ, మచిలీపట్నం తదితర ప్రాంతాల్లో బంగారు ఆభరణాల



విక్రేతలకు సంబంధించి కార్పొరేట్ సంస్థలుగా ఉన్న దుకాణాలు సుమారుగా 30 నుంచి 40 వరకూ పని చేస్తున్నాయి. ఇవి కాకుండా విజయవాడ పాతబస్తీ, రాజగోపాలాచారివీధి, గవర్నరుపేట, సత్యనారా యణపురం, పటమట, బందరురోడ్డు తదితర ప్రాంతాల్లో సుమారుగా 800 నుంచి వెయ్యి వరకూ దుకాణాలు కొనసాగుతున్నాయి. ఇవి కాకుండా ఉమ్మడి జిల్లాలోని మిగిలిన ప్రాంతాల్లో మరో మూడు నుంచి నాలుగు వందల వరకూ దుకాణాలు ఉన్నాయి. మొత్తం మీద ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1300 నుంచి 1500 దుకాణాల్లో వ్యాపారం జరుగుతోంది. మామూలు కొనుగోలు దారులు కాకుండా సుమారు 20 వేల మంది బంగారు ఆభరణాల తయారీ కార్మికులు కూడా భారీగానే బంగారాన్ని కొనుగోలు చేస్తుంటారు. విజయవాడ నగరంలోని కార్పొరేట్, కొన్ని సంప్రదాయ దుకాణాల్లోనే 80 శాతం వ్యాపారం జరిగితే మిగిలిన దుకాణాల్లో పది నుంచి 20 శాతం వ్యాపారం జరుగుతుందని సంఘ నేతలు చెబుతున్నారు. అయితే గడిచిన కొద్ది మాసాలుగా వ్యాపారం భారీగా దిగజారిందని, పెళ్లిళ్ల సీజన్ ఉన్నప్పటికీ సగానికి పైగా పడిపోయిందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివాహాల సీజన్ ఉన్నా వ్యాపారం జరగకపోవటంపై వ్యాపారులు తీవ్ర నిరాశలో ఉన్నారు.

**భారీగా ఆఫర్లను ప్రకటిస్తున్నా...**

నగరంలోని పలు కార్పొరేట్ బంగారు ఆభరణాల దుకాణాలు భారీగా ఆఫర్లను ప్రకటిస్తున్నా వ్యాపారం జరగటం లేదని చెబుతున్నారు. ప్రధానంగా గ్రాముకు వాల్యూ యాడెడ్ చార్జీలు 10 నుంచి 30 శాతం వరకూ ఆయా ఆభరణాల రకా లను బట్టి వ్యాపారులు విధిస్తారు. అంటే గ్రాము 12 వేలు ఉంటే అత్యధికంగా రూ.3,600 వరకూ వీఏ పేరుతో చార్జీలను వ్యాపారులు వసూలు చేస్తారు. ఇది కాకుండా జీఎస్టీ ఉంటుంది. అయి తే తాజాగా వ్యాపారులు చాలా వరకూ ఈ వీఏ పేరుతో వసూలు చేసే చార్జీలను కొంతమంది సగానికి తగ్గించగా, మరికొంతమంది ఇంకా తగ్గించి ప్రకటనలు గుప్పిస్తున్నారు. మరికొంతమంది వ్యాపారులు గ్రాముకు వంద నుంచి రూ.500 వరకూ తగ్గింపు ఇస్తామని ప్రకటిస్తున్నా.. వ్యాపారం జరగటం లేదని వాపోతున్నారు.

**ధనత్రయోదశి సెంటిమెంట్ అయినా ఫలిస్తుందా..**

బంగారం వ్యాపారులు ధనత్రయోదశిపై భారీగా ఆశలు పెట్టుకున్నారు. ఈ నెల 18వ తేదీన ధనత్రయోదశి తిథి ఉన్నట్లుగా పండితులు చెబుతున్నారు. ధనత్రయోదశి రోజున బంగారం కొనుగోలు చేస్తే మంచి జరుగుతుంది అనే సెంటిమెంట్ బలంగా ఉంది. ఆ క్రమంలో గడిచిన దశాబ్ద కాలంగా బంగారం విక్రయాలు ధనత్రయోదశి రోజున నగరంలో భారీగా జరుగుతున్నాయి. వ్యాపారులు ఇప్పటికే ప్రత్యేకంగా ఆఫర్లను ప్రకటించి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. పెద్ద దుకాణాలు ఎలా ఉన్నా చిన్న వ్యాపారులు ధనత్రయోదశి రోజున ఎంతోకొంత వ్యాపారం పెరుగుతుందనే ఆశతో ఎదురు చూస్తున్నారు.

**వ్యాపారం దారుణంగా పడిపోయింది**

బంగారం ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో వ్యాపారం భారీగా దిగజారిపోయింది. అసలే కార్పొరేట్ దుకాణాల తాకిడికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న సాధారణ వ్యాపారులకు ఈ ధరల పెరుగుదల గోరుచుట్టుపై రోకటి పోటులా తయారైంది. బంగారం ధరల పెరుగుదలతో చాలా దుకాణాల్లో రోజుల తరబడి బోణీ సైతం కాని పరిస్థితులు ఉన్నాయి. ధనత్రయోదశి, దీపావళి పండుగలను పురస్కరించుకుని అయినా వ్యాపారాలు కోలుకుంటాయని ఆశగా ఎదురు చూస్తున్నాం.

# ఫన్ అండ్ ఫవర్‌ఫుల్ టీవీ!

ఇంట్లో కుటుంబం మొత్తానికి ఆనంద కేంద్రం టీవీ. కాని, దాని వలన ఎక్కువసార్లు సంతోషం కంటే సమస్యలే ఎదురవుతాయి. ఇప్పుడు ఈ చిన్న చిన్న సమస్యలకు పరిష్కారం ఇచ్చే అద్భుతమైన గాడ్జెట్లు ఇవీ!



**కామ్‌గా చూడొచ్చు!**

రాత్రి హాయిగా పిల్లలు పడుకొని ఉంటే, అప్పుడే పేరెంట్స్ 'ఇప్పుడు మనం ప్రశాంతంగా సినిమా చూడొచ్చు' అనుకుంటారు. కాని, టీవీలో వచ్చే ఒక్క మాస్ సీన్ సౌండ్‌తో మొత్తం ఇంటి సీనే రివర్స్ అవుతుంది. ఇలాంటి పరిస్థితి రాకుండా, బ్లూటూత్ అడాప్టర్‌తో టీవీని హెడ్‌సెట్ సాయంతో చూడవచ్చు. దీనిని టీవీకి జత చేస్తే, ఇక మీరు ఏ హెడ్‌సెట్‌నైనా కనెక్ట్ చేసుకునే వీలుంటుంది. ఒకేసారి నాలుగు హెడ్‌సెట్లను కూడా కనెక్ట్ చేసుకోవచ్చు. అలా మీరు సీరియస్‌గా సీరియల్ లేదా సినిమా చూస్తున్నప్పుడు పక్కన వాళ్లని 'ష్.' అని చెప్పాల్సిన అవసరం లేదు. బటన్లతో వాల్యూమ్‌ను తక్కువ లేదా ఎక్కువ చేయడం సులభం. ధర రూ. 1,799 మాత్రమే! సోఫాలో హాయిగా కూర్చుని, పక్కన స్నాక్స్ పెట్టుకుని, ఫ్యామిలీతో సినిమా చూడటానికి సిద్ధమయ్యే క్షణంలో 'రిమోట్ ఎక్కడ?' అనే ప్రశ్న! ఆ తర్వాత ఏసీ ఆన్ అవ్వకపోయినా, సెటప్‌బాక్స్ సిగ్నల్ రాకపోయినా, సేమ్ ప్రశ్నే రిపీట్! ఇలా పలు రకాల రిమోట్ల కోసం అవసరం లేకుండా చేస్తుంది. 'సోఫా బటన్ ఎక్స్‌వన్ యూనివర్సల్ రిమోట్'. ఇది ఒక్కటి ఉంటే చాలు, అన్ని పరికరాల రిమోట్లకు గుడ్‌బై చెప్పేయొచ్చు. టీవీ, ఏసీ, సెటప్ బాక్స్, లైట్స్ అన్నీ ఒక్క బటన్తోనే నియంత్రించవచ్చు. వాయిస్ కంట్రోల్‌తో కూడా ఆపరేట్ చేయవచ్చు. అంటే చేతులు బిజీగా ఉన్నపుడు 'రిమోట్, టీవీ ఆన్ చేయి' అని చెప్తే చాలు, వెంటనే చేసేస్తుంది. ఇన్ఫ్రారెడ్ కనెక్టివిటీతో అతి తక్కువ సమయంలో సులభంగా అమర్చుకోవచ్చు. ఒకేసారి ఐదు లక్షల పరికరాల వరకు కనెక్ట్ చేసుకునే వీలుంది. ధర రూ. 3,999 మాత్రమే!

**ఎక్కడినుంచైనా చూడొచ్చు!**

ఇక టీవీ చూడటానికి మెడ తిప్పే రోజులు పోయాయి! వంటగదిలో ఉన్నా, హాల్లో ఉన్నా, టీవీనే మీ వైపు తిరిగి 'కనిపిస్తున్నానా, ఇంకొంచెం జరగాలా?' అంటుంది. ఇదే 'రోబోస్టు టీవీ వాల్ మౌంట్ బ్రాకెట్' మ్యాజిక్. గోడపై తిప్పుతూ, వంచుతూ, టీవీని మీ చూపు కోణానికి సరిపడేలా సర్దేస్తుంది. ఇక వంట చేసేటప్పుడు సీరియల్ మిస్ కానివ్వదు, క్రికెట్ స్కోర్ కూడా బాల్కనీలో కాఫీతో కలిపి చూడొచ్చు. చిన్న నుంచి పెద్ద వరకు ఏ టీవీ అయినా, ఇది తన భుజాల మీద సేఫ్‌గా మోస్తుంది. మెటల్ బాడీ, తుప్పు, ధూళి భయం లేదు. ఇన్స్టాలేషన్ కూడా చాలా సులభం. ధర కేవలం రూ. 568 మాత్రమే!

# స్పోర్ట్స్

# టీమిండియా జైత్రయాత్రకు బ్రేక్

వన్డే క్రికెట్‌లో టీమిండియా జైత్రయాత్రకు బ్రేక్ పడింది. ఈ ఏడాది రోహిత్ శర్మ సారథ్యంలో వరుసగా 8 మ్యాచ్‌ల్లో గెలిచిన భారత జట్టు.. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలో తొలి పరాజయాన్ని ఎదుర్కొంది. పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో (డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో) ఓటమిపాలైంది. వన్డేల్లో దాదాపుగా రెండేళ్ల తర్వాత భారత్‌కు ఇది తొలి పరాజయం. భారత్ చివరిగా 2023 డిసెంబర్ 19న సౌతాఫ్రికా చేతిలో ఓడింది.

లేట్‌గా పలకరించిన పరాజయం

ఈ ఏడాది వన్డేల్లో భారత్‌ను పరాజయం చాలా లేట్‌గా పలకరించింది. 1991 తర్వాత ఓ ఏడాది అత్యంత లేట్‌గా పలకరించిన పరాజయం ఇది. నాడు భారత్‌కు తొలి వన్డే పరాజయం అక్టోబర్ 23న ఎదురైంది.

టీమిండియా జైత్రయాత్రకు బ్రేక్ వేసిన గిల్

వన్డేల్లో టీమిండియా జైత్రయాత్రకు శుభ్‌మన్ గిల్ బ్రేక్‌లు వేశాడు. భారత వన్డే జట్టుకు రెగ్యులర్ కెప్టెన్‌గా గిల్ తన ప్రయాణాన్ని ఓటమితో ప్రారంభించాడు.



**కోహ్లి సరసన గిల్**

ఈ ఓటమితో గిల్ మరో అప్రతిష్టను కూడా మూటగట్టుకున్నాడు. విరాట్ కోహ్లి తర్వాత మూడు ఫార్మాట్లలో తొలి మ్యాచ్‌లో ఓటమిపాలైన భారత కెప్టెన్‌గా చెత్త రికార్డును సొంతం చేసుకున్నాడు. మ్యాచ్ విషయానికొస్తే.. పెర్త్‌లో కొత్తగా నిర్మించిన ఓపస్ స్టేడియంలో ఆస్ట్రేలియా బోణీ కొట్టింది. వర్షం అంతరాయాల నడుమ 26 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసి 136 పరుగులకే పరిమితమైంది. అనంతరం ఆసీస్ 21.1 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మిచెల్ మార్ష్ (46 నాటౌట్) ఆసీస్‌ను విజయతీరాలకు చేర్చాడు. భారత్ తరఫున కేఎల్ రాహుల్ (38) టాప్ స్కోరర్‌గా నిలువగా.. ఆఖర్లో అరంగేట్రం? ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి (19 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. నాలుగు నెలల విరామం తర్వాత (ఛాంపియన్స్ ట్రోఫీ) రీఎంట్రీ ఇచ్చిన రోహిత్ శర్మ (8), విరాట్ కోహ్లి (0) ఈ మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యారు. ఫుల్‌టైమ్ వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ (10) కూడా తొలి మ్యాచ్‌లో నిరాశపరిచాడు. ఆసీస్ బౌలర్లలో జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ ఓవెన్, కుహ్నేమన్ తలో 2 వికెట్లు తీయగా.. స్టార్క్, ఎల్లిస్ చెరో వికెట్ పడగొట్టారు. ఈ సిరీస్‌లో రెండో వన్డే అక్టోబర్ 23న అడిలైడ్ వేదికగా జరుగనుంది. కాగా, భారత జట్టు 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్, 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

## బ్యాటర్ల వైఫల్యం.. ఆసీస్ చేతిలో చిత్తైన టీమిండియా



ఆస్ట్రేలియా పర్యటనను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో 7 వికెట్ల తేడాతో పరాజయంపాలైంది. వరుణుడి ఆటంకాల నడుమ సాగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పలు అంతరాయాల తర్వాత మ్యాచ్‌ను 26 ఓవర్లకు కుదించారు. ఆసీస్ ఆహ్వానం మేరకు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 9 వికెట్ల నష్టానికి 136 పరుగులు మాత్రమే చేయగలిగింది. వికెట్‌కీపర్ కేఎల్ (38), అక్షర్ పటేల్ (31) ఓ మోస్తరు స్కోర్లు చేయడంతో ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. ఆఖరి ఓవర్‌లో అరంగేట్రం? ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి (19 నాటౌట్) రెండు సిక్సర్లు బాది గౌరవప్రదమైన స్కోర్ అందించాడు.

దారుణంగా విఫలమైన రోహిత్, కోహ్లి

నాలుగు నెలల విరామం తర్వాత (ఛాంపియన్స్ ట్రోఫీ) రీఎంట్రీ ఇచ్చిన రోహిత్ శర్మ (8), విరాట్ కోహ్లి (0) దారుణంగా విఫలమయ్యారు. ఫుల్‌టైమ్ వన్డే కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే శుభ్‌మన్ గిల్ (10) నిరాశపరిచాడు. శ్రేయస్ అయ్యర్ (11) పరుగులు చేసేందుకు చాలా ఇబ్బంది పడ్డాడు. వాషింగ్టన్ సుందర్ 10, హర్షిత్ రాణా 1, అర్షదీప్ సింగ్ డకౌటయ్యారు.

సత్తా చాటిన ఆసీస్ బౌలర్లు

ఆసీస్ బౌలర్లలో జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ ఓవెన్, కుహ్నేమన్ తలో 2 వికెట్లు తీయగా.. స్టార్క్, ఎల్లిస్ చెరో వికెట్ పడగొట్టారు.

సునాయాసంగా ఛేదించిన ఆసీస్

26 ఓవర్లలో భారత్ 136 పరుగులు చేసినప్పటికీ.. డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఆసీస్ లక్ష్యాన్ని అన్నే ఓవర్లలో 131 పరుగులకు కుదించారు. ఆసీస్ 21.1 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మిచెల్ మార్ష్ (46 నాటౌట్), రెన్‌షా (21 నాటౌట్) ఆసీస్‌ను విజయతీరాలకు చేర్చారు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో ట్రవిస్ హెడ్ (8), మాథ్యూ షార్ట్ (8) విఫలం కాగా.. జోష్ ఫిలిప్ (37) పర్వాలేదనిపించాడు. భారత బౌలర్లలో అర్షదీప్, అక్షర్, సుందర్ తలో వికెట్ తీశారు. ఈ సిరీస్‌లో రెండో వన్డే అక్టోబర్ 23న అడిలైడ్ వేదికగా జరుగనుంది. కాగా, భారత జట్టు 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్, 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

# సెంచరీతో చెలరేగిన నైట్.. భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన ఇంగ్లండ్

సెమీఫైనల్ రేసులో వెనకబడిన భారత జట్టు ముందు ఇంగ్లండ్ భారీ లక్ష్యాన్ని ఉంచింది. ఓపెనర్లు శుభారంభమివ్వడంతో మిడిలార్డర్ బ్యాటర్లు దంచేసి జట్టుకు కొండంత స్కోర్ అందించారు. హీథర్ నైట్ (109) సెంచరీతో చెలరేగగా ఇంగ్లండ్ అలవోకగా 300 కొడుతుందనిపించింది. కానీ, డెత్ ఓవర్లలో పుంజుకున్న దీప్తి శర్మ (4-51), శ్రీచరణి(2-68) .. వరుసగా వికెట్లు తీశారు. వీరిద్దరి విజృంభణతో టెయిలెండర్లు చకచకా పెవిలియన్ చేరడంతో ఇంగ్లండ్ 8 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది. ఇండోర్ వేదికగా జరగనున్న మ్యాచ్‌లో భారత్, ఇంగ్లండ్ గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగాయి. అయితే.. టాస్ గెలిచిన బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌కు ఓపెనర్లు టమ్మీ బ్యూమంట్(22), అమీ జోన్స్ (56) అదిరే ఆరంభమిచ్చారు. భారత బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వని ఈ ద్వయం నిదానంగా ఆడుతూ పవర్ ప్లేలో 44 రన్స్ రాబట్టింది. ఓవర్‌కు 5లోపు రన్‌రేటుతో సాగినప్పటికీ ఆ తర్వాత ఇద్దరూ బ్యాట్ ఝులిపించారు. అయితే.. ప్రమాదకరమైన ఈ ద్వయాన్ని విడదీసింది దీప్తి శర్మ. డేంజరస్ బ్యూమంట్‌ను బౌల్డ్ చేసి తొలి వికెట్ 73 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. వికెట్ పడిన జోరు తగ్గించని జోన్స్ అర్ధ శతకం పూర్తి చేసింది. కానీ, కాసేపటికే ఆమె దీప్తి ఓవర్లో స్మృతి మంధాన చేతికి చిక్కింది.

**శతక భాగస్వామ్యంతో**

హీథర్ నైట్(87 నాటౌట్), నాట్ సీవర్ బ్రంట్(38)లు జట్టుకు భారీ స్కోర్ అందించే బాధ్యత తీసుకొని సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పారు. క్రాంతి గౌడ్ ఓవర్లో ఫోర్, సిక్సర్‌తో స్కోర్ 200 దాటించింది నైట్. అయితే.. ఈ మెగా టోర్నీలో గొప్పగా రాణిస్తున్న చరణి.. బ్రంట్‌ను వెనక్కి పంపి మూడో వికెట్ అందించింది. బౌండరీతో సెంచరీ పూర్తి చేసుకున్న నైట్ సింగిల్ తీయబోయి రనౌటయ్యింది. అక్కడితో ఇందగ్లండ్ వికెట్ల పతనం మొదలైంది. సోఫియా డంక్లే(15), అలిసే క్యాప్సీ(2), ఎమ్మా లాంబ్(11) వరుసగా పెవిలియన్ చేరారు. దాంతో.. 300లకు పైగా కొట్టాల్సిన ఇంగ్లండ్ 288 పరుగులకే పరిమితమైంది.



# బిజినెస్

## సామాన్యులు కన్నెత్తి చూడలేని స్థితిలో బంగారం

బంగారం ధరలు స్టాక్ మార్కెట్‌తో పోటీపడుతూ రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఆకాశాన్నంటిన ధరలతో కొనుగోళ్లు లేక బంగారం వ్యాపారస్తులు డీలా పడుతున్నారు. శనివారం ధనత్రయోదశి నాడైనా వ్యాపారం కళకళలాడు తుందని బంగారు దుకాణాల యజమానులు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు. భారతీయ సంప్రదాయంలో బంగారానికి ప్రత్యేక స్థానం. ఏ శుభకార్యం ఉన్నా బంగారం ప్రస్తావన లేకుండా ఆ కార్యక్ర మం పూర్తి కాదు. ప్రజలు వారివారి స్థాయిలో ఎంతో కొంత బంగారం ఆభరణాలను కొనుగోలు చేసి తమ హుందాతనాన్ని ప్రదర్శిస్తారు. అయితే గడిచిన కొన్ని మాసాలుగా బంగారం ధర ఊహించని స్థాయిలో పెరుగుతుండడంతో ఆ ప్రభావం వ్యాపారంపై పడింది. తత్ఫలితంగా ఉమ్మడి కృష్ణాజిల్లాలోని వందలాది బంగారు దుకాణాల్లో వ్యాపారం దారుణంగా పడిపోయిందని వ్యాపారులు వాపోతున్నారు.

**రెండేళ్లలో రెట్టింపైన ధర..**

దేశంలోనే విజయవాడ బంగారం విక్రయాలకు చాలా ముఖ్యమైన ప్రాంతంగా వ్యాపారులు చెబుతారు. ఇక్కడ వ్యాపారులు, బంగారం ఆభరణాలు చేసే కార్మికుల సంఖ్య వేలల్లోనే ఉంటుంది. ఇక్కడ బంగారం ధరలో మార్పులు ఆయా వర్గాలను సైతం తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. విజయవాడలో 2023 అక్టోబర్‌లో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.60వేలు ఉండగా 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.55,450గా ఉంది. తాజాగా శు క్రవారం అదే 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర రూ. 1,35,000 కాగా 22 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములు రూ.1,21,700గా ఉంది. గడిచిన వారం రోజు లుగా బంగారం పరుగులు పెడుతూనే ఉంది. కొద్దిగా తడబడినా పరుగులు కొనసాగిస్తోంది.

**ఉమ్మడి జిల్లాలో దిగజారిన వ్యాపారం**

ఉమ్మడి కృష్ణాజిల్లాలో ప్రతి రోజూ 150 నుంచి 200 కిలోల బంగారం వ్యాపారం జరుగుతుందని అంచనా. విజయవాడ, మచిలీపట్నం తదితర ప్రాంతాల్లో బంగారు ఆభరణాల



విక్రేతలకు సంబంధించి కార్పొరేట్ సంస్థలుగా ఉన్న దుకాణాలు సుమారుగా 30 నుంచి 40 వరకూ పని చేస్తున్నాయి. ఇవి కాకుండా విజయవాడ పాతబస్తీ, రాజగోపాలాచారివీధి, గవర్నరుపేట, సత్యనారా యణపురం, పటమట, బందరురోడ్డు తదితర ప్రాంతాల్లో సుమారుగా 800 నుంచి వెయ్యి వరకూ దుకాణాలు కొనసాగుతున్నాయి. ఇవి కాకుండా ఉమ్మడి జిల్లాలోని మిగిలిన ప్రాంతాల్లో మరో మూడు నుంచి నాలుగు వందల వరకూ దుకాణాలు ఉన్నాయి. మొత్తం మీద ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1300 నుంచి 1500 దుకాణాల్లో వ్యాపారం జరుగుతోంది. మామూలు కొనుగోలు దారులు కాకుండా సుమారు 20 వేల మంది బంగారు ఆభరణాల తయారీ కార్మికులు కూడా భారీగానే బంగారాన్ని కొనుగోలు చేస్తుంటారు. విజయవాడ నగరంలోని కార్పొరేట్, కొన్ని సంప్రదాయ దుకాణాల్లోనే 80 శాతం వ్యాపారం జరిగితే మిగిలిన దుకాణాల్లో పది నుంచి 20 శాతం వ్యాపారం జరుగుతుందని సంఘ నేతలు చెబుతున్నారు. అయితే గడిచిన కొద్ది మాసాలుగా వ్యాపారం భారీగా దిగజారిందని, పెళ్లిళ్ల సీజన్ ఉన్నప్పటికీ సగానికి పైగా పడిపోయిందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివాహాల సీజన్ ఉన్నా వ్యాపారం జరగకపోవటంపై వ్యాపారులు తీవ్ర నిరాశలో ఉన్నారు.

**భారీగా ఆఫర్లను ప్రకటిస్తున్నా...**

నగరంలోని పలు కార్పొరేట్ బంగారు ఆభరణాల దుకాణాలు భారీగా ఆఫర్లను ప్రకటిస్తున్నా వ్యాపారం జరగటం లేదని చెబుతున్నారు. ప్రధానంగా గ్రాముకు వాల్యూ యాడెడ్ చార్జీలు 10 నుంచి 30 శాతం వరకూ ఆయా ఆభరణాల రకా లను బట్టి వ్యాపారులు విధిస్తారు. అంటే గ్రాము 12 వేలు ఉంటే అత్యధికంగా రూ.3,600 వరకూ వీఏ పేరుతో చార్జీలను వ్యాపారులు వసూలు చేస్తారు. ఇది కాకుండా జీఎస్‌టీ ఉంటుంది. అయి తే తాజాగా వ్యాపారులు చాలా వరకూ ఈ వీఏ పేరుతో వసూలు చేసే చార్జీలను కొంతమంది సగానికి తగ్గించగా, మరికొంతమంది ఇంకా తగ్గించి ప్రకటనలు గుప్పిస్తున్నారు. మరికొంతమంది వ్యాపారులు గ్రాముకు వంద నుంచి రూ.500 వరకూ తగ్గింపు ఇస్తామని ప్రకటిస్తున్నా.. వ్యాపారం జరగటం లేదని వాపోతున్నారు.

**ధనత్రయోదశి సెంటిమెంట్ అయినా ఫలిస్తుందా..**

బంగారం వ్యాపారులు ధనత్రయోదశిపై భారీగా ఆశలు పెట్టుకున్నారు. ఈ నెల 18వ తేదీన ధనత్రయోదశి తిథి ఉన్నట్లుగా పండితులు చెబుతున్నారు. ధనత్రయోదశి రోజున బంగారం కొనుగోలు చేస్తే మంచి జరుగుతుంది అనే సెంటిమెంట్ బలంగా ఉంది. ఆ క్రమంలో గడిచిన దశాబ్ద కాలంగా బంగారం విక్రయాలు ధనత్రయోదశి రోజున నగరంలో భారీగా జరుగుతున్నాయి. వ్యాపారులు ఇప్పటికే ప్రత్యేకంగా ఆఫర్లను ప్రకటించి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. పెద్ద దుకాణాలు ఎలా ఉన్నా చిన్న వ్యాపారులు ధనత్రయోదశి రోజున ఎంతోకొంత వ్యాపారం పెరుగుతుందనే ఆశతో ఎదురు చూస్తున్నారు.

**వ్యాపారం దారుణంగా పడిపోయింది**

బంగారం ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో వ్యాపారం భారీగా దిగజారిపోయింది. అసలే కార్పొరేట్ దుకాణాల తాకిడికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న సాధారణ వ్యాపారులకు ఈ ధరల పెరుగుదల గోరుచుట్టుపై రోకటి పోటులా తయారైంది. బంగారం ధరల పెరుగుదలతో చాలా దుకాణాల్లో రోజుల తరబడి బోణీ సైతం కాని పరిస్థితులు ఉన్నాయి. ధనత్రయోదశి, దీపావళి పండుగలను పురస్కరించుకుని అయినా వ్యాపారాలు కోలుకుంటాయని ఆశగా ఎదురు చూస్తున్నాం.

### పెరిగిన యస్ బ్యాంక్ లాభం: రూ. 654 కోట్లు




**ముంబై:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రైవేట్ రంగ యస్ బ్యాంక్ నికర లాభం రూ. 654 కోట్లకు చేరింది. గత క్యూ2లో నమోదైన రూ. 553 కోట్లతో పోలిస్తే 18 శాతం పెరిగింది. ఇక లోన్‌బుక్ 6.4 శాతం వృద్ధి చెందడంతో కీలకమైన నికర వడ్డీ ఆదాయం 0.10 శాతం మెరుగుపడి 4.6 శాతానికి చేరింది. ఇతర ఆదాయం 16.9 శాతం పెరిగి రూ. 1,644 కోట్లుగా నమోదైంది. తాజా స్లిప్పేజీలు అంతక్రితం త్రైమాసికంలో ఉన్న రూ. 1,458 కోట్ల నుంచి రూ. 1,248 కోట్లకు దిగివచ్చాయి. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి పెద్దగా మార్పు లేకుండా 1.6 శాతం స్థాయిలో కొనసాగుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 10 శాతం స్థాయి రుణ వృద్ధి సాధించాలని నిర్దేశించుకున్నట్లు బ్యాంక్ ఎండీ ప్రశాంత్ కుమార్ చెప్పారు. ఇకనుంచి నికర వడ్డీ మార్జిన్లు మరింత మెరుగుపడగలవని ఆయన పేర్కొన్నారు. జపాన్ దిగ్గజం ఎస్ఎంబీసీ 24 శాతం పైగా వాటాను కొనుగోలు చేసినప్పటికీ, తక్షణమే వ్యాపార ప్రణాళికల్లో మార్పులేమీ ఉండబోవని కుమార్ వివరించారు. భవిష్యత్ ప్రణాళికలను నిర్దేశించే వార్షిక సర్వసభ్య సమావేశం యథా ప్రకారంగానే జరుగుతుందని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 80 శాఖలను ప్రారంభించే ప్రణాళికలు ఉన్నట్లు వివరించారు.

### స్కోడా ఒక్టావియా నయా మాడల్ ధర రూ.49.99 లక్షలు



**న్యూఢిల్లీ :** దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను పరిచయం చేసింది స్కోడా ఇండియా. ఒక్టావియా పరిధిని మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ నయా మాడల్‌ను తీసుకొచ్చింది. కేవలం 100 యూనిట్లు మాత్రమే విక్రయించనున్న ఈ కారు ధర రూ.49.99 లక్షలుగా నిర్ణయించింది. రెండు లీటర్ల టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో తయారైన ఈ కారు 6.4 సెకండ్లలోనే 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్నది. గంటకు 250 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది.

## ఫన్ అండ్ ఫవర్‌ఫుల్ టీవీ!



ఇంట్లో కుటుంబం మొత్తానికి ఆనంద కేంద్రం టీవీ. కాని, దాని వలన ఎక్కువసార్లు సంతోషం కంటే సమస్యలే ఎదురవుతాయి. ఇప్పుడు ఈ చిన్న చిన్న సమస్యలకు పరిష్కారం ఇచ్చే అద్భుతమైన గాడ్జెట్లు ఇవీ!

కామ్‌గా చూడొచ్చు!

రాత్రి హాయిగా పిల్లలు పడుకొని ఉంటే, అప్పుడే పేరెంట్స్ 'ఇప్పుడు మనం ప్రశాంతంగా సినిమా చూడొచ్చు' అనుకుంటారు. కాని, టీవీలో వచ్చే ఒక్క మాస్ సీన్ సౌండ్‌తో మొత్తం ఇంటి సీనే రివర్స్ అవుతుంది. ఇలాంటి పరిస్థితి రాకుండా, బ్లూటూత్ అడాప్టర్‌తో టీవీని హెడ్‌సెట్ సాయంతో చూడవచ్చు. దీనిని టీవీకి జత చేస్తే, ఇక మీరు ఏ హెడ్‌సెట్‌నైనా కనెక్ట్ చేసుకునే వీలుంటుంది. ఒకేసారి నాలుగు హెడ్‌సెట్లను కూడా కనెక్ట్ చేసుకోవచ్చు. అలా మీరు సీరియస్‌గా సీరియల్ లేదా సినిమా చూస్తున్నప్పుడు పక్కన వాళ్లని 'షష్..' అని చెప్పాల్సిన అవసరం లేదు. బటన్లతో వాల్యూమ్‌ను తక్కువ లేదా ఎక్కువ చేయడం సులభం. ధర రూ. 1,799 మాత్రమే! సోఫాలో హాయిగా కూర్చుని, పక్కన స్నాక్స్ పెట్టుకుని, ఫ్యామిలీతో సినిమా చూడటానికి సిద్ధమయ్యే క్షణంలో 'రిమోట్ ఎక్కడ?' అనే ప్రశ్న! ఆ తర్వాత ఏసీ ఆన్ అవ్వకపోయినా, సెటప్‌బాక్స్ సిగ్నల్ రాకపోయినా, సేమ్ ప్రశ్నే రిపీట్! ఇలా పలు రకాల రిమోట్ల కోసం అవసరం లేకుండా చేస్తుంది. 'సోఫా బటన్ ఎక్స్‌వన్ యూనివర్సల్ రిమోట్'. ఇది ఒక్కటి ఉంటే చాలు, అన్ని పరికరాల రిమోట్లకు గుడ్‌బై చెప్పేయొచ్చు. టీవీ, ఏసీ, సెటప్ బాక్స్, లైట్స్ అన్నీ ఒక్క బటన్తోనే నియంత్రించవచ్చు. వాయిస్ కంట్రోల్‌తో కూడా ఆపరేట్ చేయవచ్చు. అంటే చేతులు బిజీగా ఉన్నపుడు 'రిమోట్, టీవీ ఆన్ చేయి' అని చెప్తే చాలు, వెంటనే చేసేస్తుంది. ఇన్ఫ్రారెడ్ కనెక్టివిటీతో అతి తక్కువ సమయంలో సులభంగా అమర్చుకోవచ్చు. ఒకేసారి ఐదు లక్షల పరికరాల వరకు కనెక్ట్ చేసుకునే వీలుంది. ధర రూ. 3,999 మాత్రమే!

**ఎక్కడినుంచైనా చూడొచ్చు!**

ఇక టీవీ చూడటానికి మెడ తిప్పే రోజులు పోయాయి! వంటగదిలో ఉన్నా, హాల్లో ఉన్నా, టీవీనే మీ వైపు తిరిగి 'కనిపిస్తునున్నానా, ఇంకొంచెం జరగాలా?' అంటుంది. ఇదే 'రోబోస్టు టీవీ వాల్ మౌంట్ బ్రాకెట్' మ్యాజిక్. గోడపై తిప్పుతూ, వంచుతూ, టీవీని మీ చూపు కోణానికి సరిపడేలా సర్దేస్తుంది. ఇక వంట చేసేటప్పుడు సీరియల్ మిస్ కానివ్వదు, క్రికెట్ స్కోర్ కూడా బాల్కనీలో కాఫీతో కలిపి చూడొచ్చు. చిన్న నుంచి పెద్ద వరకు ఏ టీవీ అయినా, ఇది తన భుజాల మీద సేఫ్‌గా మోస్తుంది. మెటల్ బాడీ, తుప్పు, ధూళి భయం లేదు. ఇన్స్టాలేషన్ కూడా చాలా సులభం. ధర కేవలం రూ. 568 మాత్రమే!

# టీమిండియా జైత్రయాత్రకు బ్రేక్

# స్పోర్ట్స్




**కోహ్లి సరసన గిల్**

వన్డే క్రికెట్‌లో టీమిండియా జైత్రయాత్రకు బ్రేక్ పడింది. ఈ ఏడాది రోహిత్ శర్మ సారథ్యంలో వరుసగా 8 మ్యాచ్‌ల్లో గెలిచిన భారత జట్టు.. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలో తొలి పరాజయాన్ని ఎదుర్కొంది. పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో (డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో) ఓటమిపాలైంది. వన్డేల్లో దాదాపుగా రెండేళ్ల తర్వాత భారత్‌కు ఇది తొలి పరాజయం. భారత్ చివరిగా 2023 డిసెంబర్ 19న సౌతాఫ్రికా చేతిలో ఓడింది.

లేట్‌గా పలకరించిన పరాజయం

ఈ ఏడాది వన్డేల్లో భారత్‌ను పరాజయం చాలా లేట్‌గా పలకరించింది. 1991 తర్వాత ఓ ఏడాది అత్యంత లేట్‌గా పలకరించిన పరాజయం ఇది. నాడు భారత్‌కు తొలి వన్డే పరాజయం అక్టోబర్ 23న ఎదురైంది.

టీమిండియా జైత్రయాత్రకు బ్రేక్ వేసిన గిల్

వన్డేల్లో టీమిండియా జైత్రయాత్రకు శుభ్‌మన్ గిల్ బ్రేక్‌లు వేశాడు. భారత వన్డే జట్టుకు రెగ్యులర్ కెప్టెన్‌గా గిల్ తన ప్రయాణాన్ని ఓటమితో ప్రారంభించాడు.

ఈ ఓటమితో గిల్ మరో అప్రతిష్టను కూడా మూటగట్టుకు న్నాడు. విరాట్ కోహ్లి తర్వాత మూడు ఫార్మాట్లలో తొలి మ్యాచ్‌లో ఓటమిపాలైన భారత కెప్టెన్‌గా చెత్త రికార్డును సొంతం చేసుకున్నాడు. మ్యాచ్ విషయానికొస్తే.. పెర్త్‌లో కొత్తగా నిర్మించిన ఓపస్ స్టేడియంలో ఆస్ట్రేలియా బోణీ కొట్టింది. వర్షం అంతరాయాల నడుమ 26 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసి 136 పరుగులకే పరిమితమైంది. అనంతరం ఆసీస్ 21.1 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మిచెల్ మార్ష్ (46 నాటౌట్) ఆసీస్‌ను విజయతీరాలకు చేర్చాడు. భారత్ తరఫున కేఎల్ రాహుల్ (38) టాప్ స్కోరర్‌గా నిలువగా.. ఆఖర్లో అరంగేట్రం? ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి (19 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. నాలుగు నెలల విరామం తర్వాత (ఛాంపియన్స్ ట్రోఫీ) రీఎంట్రీ ఇచ్చిన రోహిత్ శర్మ (8), విరాట్ కోహ్లి (0) ఈ మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యారు. ఫుల్‌టైమ్ వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ (10) కూడా తొలి మ్యాచ్‌లో నిరాశపరిచాడు. ఆసీస్ బౌలర్లలో జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ ఓవెన్, కుహ్నెమన్ తలో 2 వికెట్లు తీయగా.. స్టార్క్, ఎల్లిస్ చెరో వికెట్ పడగొట్టారు. ఈ సిరీస్‌లో రెండో వన్డే అక్టోబర్ 23న అడిలైడ్ వేదికగా జరగనుంది. కాగా, భారత జట్టు 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్, 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

### బ్యాటర్ల వైఫల్యం.. ఆసీస్ చేతిలో చిత్తైన టీమిండియా



ఆస్ట్రేలియా పర్యటనను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో 7 వికెట్ల తేడాతో పరాజయంపాలైంది. వరుణుడి ఆటంకాల నడుమ సాగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పలు అంతరాయాల తర్వాత మ్యాచ్‌ను 26 ఓవర్లకు కుదించారు. ఆసీస్ ఆహ్వానం మేరకు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 9 వికెట్ల నష్టానికి 136 పరుగులు మాత్రమే చేయగలిగింది. వికెట్‌కీపర్ కేఎల్ (38), అక్షర్ పటేల్ (31) ఓ మోస్తరు స్కోర్లు చేయడంతో ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. ఆఖరి ఓవర్‌లో అరంగేట్రం? ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి (19 నాటౌట్) రెండు సిక్సర్లు బాది గౌరవప్రదమైన స్కోర్ అందించాడు.

దారుణంగా విఫలమైన రోహిత్, కోహ్లి

నాలుగు నెలల విరామం తర్వాత (ఛాంపియన్స్ ట్రోఫీ) రీఎంట్రీ ఇచ్చిన రోహిత్ శర్మ (8), విరాట్ కోహ్లి (0) దారుణంగా విఫలమయ్యారు. ఫుల్‌టైమ్ వన్డే కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే శుభ్‌మన్ గిల్ (10) నిరాశపరిచాడు. శ్రేయస్ అయ్యర్ (11) పరుగులు చేసేందుకు చాలా ఇబ్బంది పడ్డాడు. వాషింగ్టన్ సుందర్ 10, హర్షిత్ రాణా 1, అర్షదీప్ సింగ్ డకౌటయ్యారు.

సత్తా చాటిన ఆసీస్ బౌలర్లు

ఆసీస్ బౌలర్లలో జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ ఓవెన్, కుహ్నెమన్ తలో 2 వికెట్లు తీయగా.. స్టార్క్, ఎల్లిస్ చెరో వికెట్ పడగొట్టారు.

సునాయాసంగా ఛేదించిన ఆసీస్

26 ఓవర్లలో భారత్ 136 పరుగులు చేసినప్పటికీ.. డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఆసీస్ లక్ష్యాన్ని అన్నే ఓవర్లలో 131 పరుగులకు కుదించారు. ఆసీస్ 21.1 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మిచెల్ మార్ష్ (46 నాటౌట్), రెన్‌షా (21 నాటౌట్) ఆసీస్‌ను విజయతీరాలకు చేర్చారు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో ట్రవిస్ హెడ్ (8), మాథ్యూ షార్ట్ (8) విఫలం కాగా.. జోష్ ఫిలిప్ (37) పర్వాలేదనిపించాడు. భారత బౌలర్లలో అర్షదీప్, అక్షర్, సుందర్ తలో వికెట్ తీశారు. ఈ సిరీస్‌లో రెండో వన్డే అక్టోబర్ 23న అడిలైడ్ వేదికగా జరగనుంది. కాగా, భారత జట్టు 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్, 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

## సెంచరీతో చెలరేగిన నైట్.. భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన ఇంగ్లండ్




సెమీఫైనల్ రేసులో వెనకబడిన భారత జట్టు ముందు ఇంగ్లండ్ భారీ లక్ష్యాన్ని ఉంచింది. ఓపెనర్లు శు భారంభమివ్వడంతో మిడిలార్డర్ బ్యాటర్లు దంచేసి జట్టుకు కొండంత స్కోర్ అందించారు. హీథర్ నైట్ (109) సెంచరీతో చెలరేగగా ఇంగ్లండ్ అలవోకగా 300 కొడుతుందనిపించింది. కానీ, డెత్ ఓవర్లలో పుంజుకున్న దీప్తి శర్మ (4-51), శ్రీచరణి(2-68) .. వరుసగా వికెట్లు తీశారు. వీరిద్దరి విజృంభణతో టెయిలెండర్లు చకచకా పెవిలియన్ చేరడంతో ఇంగ్లండ్ 8 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది. ఇండోర్ వేదికగా జరగనున్న మ్యాచ్‌లో భారత్, ఇంగ్లండ్ గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగాయి. అయితే.. టాస్ గెలిచిన బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌కు ఓపెనర్లు టమ్మీ బ్యూమంట్(22), అమీ జోన్స్ (56) అదిరే ఆరంభమిచ్చారు. భారత బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వని ఈ ద్వయం నిదానంగా ఆడుతూ పవర్ ప్లేలో 44 రన్స్ రాబట్టింది. ఓవర్‌కు 5లోపు రన్‌రేటుతో సాగినప్పటికీ ఆ తర్వాత ఇద్దరూ బ్యాట్ ఝులిపించారు. అయితే.. ప్రమాదకరమైన ఈ ద్వయాన్ని విడదీసింది దీప్తి శర్మ. డేంజరస్ బ్యూమంట్‌ను బౌల్డ్ చేసి తొలి వికెట్ 73 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. వికెట్ పడిన జోరు తగ్గించని జోన్స్ అర్ధ శతకం పూర్తి చేసింది. కానీ, కాసేపటికే ఆమె దీప్తి ఓవర్లో స్మృతి మంధాన చేతికి చిక్కింది.

**శతక భాగస్వామ్యంతో**

హీథర్ నైట్(87 నాటౌట్), నాట్ సీవర్ బ్రంట్(38)లు జట్టుకు భారీ స్కోర్ అందించే బాధ్యత తీసుకొని సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పారు. క్రాంతి గౌడ్ ఓవర్లో ఫోర్, సిక్సర్‌తో స్కోర్ 200 దాటించింది నైట్. అయితే.. ఈ మెగా టోర్నీలో గొప్పగా రాణిస్తున్న చరణి.. బ్రంట్‌ను వెనక్కి పంపి మూడో వికెట్ అందించింది. బౌండరీతో సెంచరీ పూర్తి చేసుకున్న నైట్ సింగిల్ తీయబోయి రనౌటయ్యింది. అక్కడితో ఇందగ్లండ్ వికెట్ల పతనం మొదలైంది. సోఫియా డంక్లే(15), అలిసే క్యాప్సీ(2), ఎమ్మా లాంబ్(11) వరుసగా పెవిలియన్ చేరారు. దాంతో.. 300లకు పైగా కొట్టాల్సిన ఇంగ్లండ్ 288 పరుగులకే పరిమితమైంది.



## 'అరి'కి పదో రోజూ అద్భుతమైన రెస్పాన్స్.. థియేటర్‌లో మూవీ చూస్తున్నానని దర్శకుడి పోస్టు

ప్రస్తుతం ఓ సినిమా ఒక వారం ఆడితేనే గొప్ప అని చెప్పుకునేలా మారింది. పెద్ద చిత్రాలు కూడా వీకెండ్ వరకే హవాను చూపిస్తున్నాయి. పాజిటివ్ మౌత్ టాక్ వస్తే గానీ ఓ వారం, రెండు వారాలు చిత్రాలు ఆడటం లేదు. అలాంటిది గత వారం వచ్చిన నాలుగు చిత్రాల్లో 'అరి' మూవీ రెండో వారంలోకి కూడా అడుగు పెట్టేసింది. ఏసియన్ సురేష్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా థియేటర్లోకి వచ్చిన ఈ చిత్రానికి సూపర్ టాక్ వచ్చిన సంగతి తెలిసిందే. మీడియా, సోషల్ మీడియాలో అరి సినిమా మీద పాజిటివ్ టాక్ వచ్చింది. దీంతో మెల్లిగా ఈ మూవీ పికప్ అవుతోందని సమాచారం. అందుకే ఈ చిత్రాన్ని రెండో వారం కూడా కంటిన్యూ చేస్తున్నారు. దీపావళి సందర్భంగా నాలుగు కొత్త చిత్రాలు (మిత్ర మండలి, డ్యూడ్, తెలుసు కదా, కె ర్యాంప్) బరిలోకి దిగాయి. అయినా కూడా అరి ఈ రెండో వారంలో కొనసాగుతోంది. పదో రోజు కూడా అరికి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోందని దర్శకుడు జయ శంకర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పదో రోజు సినిమాని వీక్షిస్తున్నట్టు జయ శంకర్ వేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. అరి కంటెంట్ బేస్డ్ మూవీ కావడంతో రెండో వారం కూడా కొనసాగించాలని మేకర్లు ఫిక్స్ అయ్యారు. అసలు ఈ మూవీ కోసం ఆర్టిస్టులంతా కలిసి ముందుకు వచ్చి ప్రమోట్ చేస్తే నెక్స్ట్ లెవెల్లో ఉండేది. ఆడియెన్స్‌లోకి మరింత ఎక్కువగా వెళ్లే అవకాశం ఉండేది. మరి ఈ రెండో వారంలోనూ అరిని మేకర్లు ప్రమోట్ చేసి ఆడియెన్స్‌లోకి మరింతగా వెళ్తారా? లేదా? అన్నది చూడాలి. 'పేపర్ బాయ్' లాంటి ఓ సెన్సిబుల్ లవ్ స్టోరీతో మెప్పించిన జయ శంకర్.. ఇప్పుడు 'అరి' అని ఆకట్టుకున్నాడు. ఇంత వరకు రానటువంటి అరిషడ్వర్గాల కాన్సెప్ట్‌ను తీసుకుని మంచి సందేశాన్ని ఇస్తూ అరి చిత్రాన్ని రూపొందించాడు.

## ఆర్యన్- ఎ పర్ఫెక్ట్ క్రైమ్ స్టోరీ.. ట్రైలర్ చూశారా?



తమిళ నటుడు విష్ణు విశాల్ నటిస్తున్న కొత్త చిత్రం ఆర్యన్.. ఎ పర్ఫెక్ట్ క్రైమ్ స్టోరీ అనేది ట్యాగ్‌లైన్. తాజాగా ఈ మూవీ నుంచి ట్రైలర్ విడుదలైంది. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా దర్శకుడు కె ప్రవీణ్ తెరకెక్కిస్తున్నారు. ఇందులో శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్‌గా నటిస్తుంది. అక్టోబర్ 31న విడుదల కానున్న ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల హక్కులను హీరో నితిన్ తండ్రి, ప్రముఖ పంపిణీదారుడు సుధాకర్‌రెడ్డి పొందారు. ఆర్యన్ సినిమాలో విష్ణు విశాల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. ప్రముఖ నటుడు, దర్శకుడు సెల్వరాఘవన్ కీలకమైన పాత్రలో కనిపించనున్నారు. సంగీతం జిబ్రాన్ అందించగా.. విష్ణు విశాల్ స్టూడియోస్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుంది. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో ఒక సీరియల్ కిల్లర్ కోసం పోలీసులు వేస్తున్న ప్లాన్‌లు ఎలా ఉంటాయో చూపించారు. వాటి నుంచి ఆ కిల్లర్ ఏ విధంగా తప్పించుకుంటున్నాడో చెప్పారు. చాలా ఆసక్తిగా ఆర్యన్ ట్రైలర్ ఉంది.

## ఓటీటీలోకి దృశ్యం డైరెక్టర్ ఫ్లాప్ మూవీ ఆడియెన్స్ రియాక్షన్ ఏంటో మరి?




కొత్తదనంతో కూడిన కథలతో ప్రేక్షకులకు థ్రిల్ అందించడంలో ఎప్పుడూ ముందుండే ఈ డైరెక్టర్ ఇటీవలే సైకలాజికల్ థ్రిల్లర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. Mirage టైటిల్‌తో తెరకెక్కిన ఈ మూవీలో అసిఫ్ అలీ, అపర్ణా బాలమురళి హీరోహీరోయిన్లుగా నటించారు. కాగా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్‌తో సరిపెట్టుకుంది.

థియేటర్లలో మిస్సయిన వారి కోసం ఇప్పుడు పాపులర్ ఓటీటీ ప్లాట్ ఫాం సోనీలివ్‌లో Mirage అందుబాటులో ఉంది. మలయాళం, తెలుగు, హిందీతోపాటు పలు భాషల్లో వీక్షించే వీలు కల్పించారు మేకర్స్. అయితే థియేటర్లలో ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయిన ఈ సినిమా ఓటీటీలో మాత్రం ఇంప్రెస్ చేసే అవకాశాలున్నాయంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. మరి ఓటీటీలో ఈ మూవీ మరింత మంది ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుందా.. ? అనేది చూడాలి. నాడ్ స్టూడియోస్,, ఈ4 ఎక్స్‌పరిమెంట్స్, సరిగమ సెవెన్ 1 సెవెన్ ప్రొడక్షన్స్, బెడ్‌టైం స్టోరీస్ బ్యానర్లపై ముఖేశ్ ఆర్ మెహతా, జతిన్ ఎం సేతి,, సీవీ సారథి, విక్రమ్ మెహ్రా,, సిద్దార్థ్ ఆనంద్ కుమార్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి విష్ణు శ్యామ్ మ్యూజిక్ అందించాడు.



## దీపావళి సినిమాల పరిస్థితి.. ఏ సినిమా కలెక్షన్స్ ఎంతంటే?

ఈసారి దీపావళి పండగ అక్టోబర్ 20వ తారీఖున వస్తోంది. కానీ బాక్సాఫీస్ వద్ద మాత్రం అప్పుడే పండగ మొదలైంది. తెలుగులో పోటాపోటీగా సినిమాలు రిలీజయ్యాయి. అందులో ఒకటి ఉల్లిగడ్డ బాంబ్‌లా సౌండ్ చేస్తుంటే మరోటి చిచ్చుబుడ్డిలా వెలుగుతోంది. ఒకటైతే మందుగుండు లేని పటాకాలా మిగిలిపోయింది. అవేంటి? వాటి కలెక్షన్స్ ఏంటో చూద్దాం..

### రేసులో లేని మిత్రమండలి

ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం మిత్రమండలి. అక్టోబర్ 16న రిలీజైన ఈ మూవీ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది అన్న చందంగా మారింది పరిస్థితి! మొదటిరోజే ఈ పటాకా ఎవరికీ నచ్చలేదు. ఇప్పుడిక వేరే సినిమాల ఆప్షన్స్ ఉండటంతో రేసులో చివరి స్థానానికి వెళ్లిపోయింది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన మూవీ తెలుసు కదా. ఈ మూవీ అక్టోబర్ 17న విడుదలైంది. కథ బాగున్నా కాస్త ల్యాగ్ అవడంతో మిక్స్‌డ్ టాక్ అందుకుంటోంది.

### స్పీడు మీదున్న డ్యూడ్

తొలి రోజు ఈ సినిమా రూ.3 కోట్ల మేర వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఇది జాక్ కంటే కూడా తక్కువ! అయితే మొదటి రోజు కంటే రెండో రోజు వసూళ్లు కాస్త మెరుగయ్యాయని చెప్తున్నారు. ఇక అక్టోబర్ 17న తమిళ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన డ్యూడ్ (%ణబసవ వీశీజఅవ%) కూడా రిలీజైంది. ఈ మూవీ సెకండాఫ్‌పై కాస్త అసంతృప్తి ఉన్నప్పటికీ ప్రేక్షకులు ఎగబడి మరీ చూస్తున్నారు. ఈ సినిమా రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.45 కోట్లు రాబట్టిందని అధికారిక ప్రకటన విడుదల చేశారు.

### కె-ర్యాంప్ ఫస్ట్ డే కలెక్షన్స్

అన్నిటికంటే ఆలస్యంగా (అక్టోబర్ 18న) వచ్చిన మూవీ కె-ర్యాంప్ ఎప్పుడొచ్చామన్నది కాదు, బుల్లెట్టు దిగిందా? లేదా? అంటూ బరిలోకి దిగిన కిరణ్ అబ్బవరం సినిమాకు హిట్ టాక్ వస్తోంది. తొలిరోజు ఈ చిత్రానికి రూ.4.5 కోట్ల కలెక్షన్స్ వచ్చాయని చిత్రయూనిట్ ప్రకటించింది. మరి ఏ సినిమా వసూళ్లు పెరగబోతున్నాయి? దీపావళి హిట్ బొమ్మ ఏదనేది చూడాలి!

## నేషనల్ అవార్డ్ వచ్చినా సరే చెత్తకుండిలో పడేస్తా



నటుడు విశాల్‌కు తమిళ, తెలుగు రాష్ట్రాల్లో అభిమానులు ఉన్నారు. ఈ ఏడాదిలో మదగజరాజ చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్నారు. ఆపై నటి ధన్సికతో నిశ్చితార్థం కూడా జరిగింది. త్వరలోనే కొత్త జీవితాన్ని ప్రారంభించనున్నారు. ప్రస్తుతం మకుటం చిత్రం కోసం పనిచేస్తున్న విషయం తెలిసిందే. దర్శకుడు రవి అరసుతో పలు విభేదాలు రావడంతో ఈ మూవీని తానే తెరకెక్కిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఆయన ఒక పాడ్‌కాస్ట్‌లో ఇంటర్వ్యూ ఇచ్చారు. అయితే, అవార్డ్స్ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు కోలీవుడ?లో దుమారం అవుతున్నాయి. సినిమా, నటీనటులకు వచ్చే అవార్డ్స్ గురించి విశాలు ఇలా అన్నారు. కోట్ల మంది ప్రజలున్న ఈ దేశంలో కేవలం ఏడెనిమిది మంది కలిసి ఒక జ్యూరీగా ఏర్పడి ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు అంటూ అవార్డుల కోసం ఎలా ఎంపిక చేస్తారని విశాల్ అభిప్రాయపడ్డారు. ఇదంతా నాన్సెన్స్ అంటూనే తనకు జాతీయ పురస్కారం దక్కినా సరే చెత్తబుట్టలోనే పారేస్తానని ఆ ఇంటర్వ్యూలో అన్నారు. అవార్డులను తానంతగా నమ్మనని, అవి పనికిరాని విషయం అంటూ పేర్కొన్నారు. ఇది కేవలం తనకు అవార్డు రాకపోవడం వల్ల చేస్తున్న కామెంట్ కాదన్నారు. ఒకవేళ భవిష్యత్‌లో తనకు అవార్డ్ వచ్చినా సరే ఇదే మాటపై కట్టుబడి ఉంటానన్నారు. నిజమైన గుర్తింపు అనేది ప్రేక్షకుల నుంచి మాత్రమే వస్తుందనే క్లారిటీ తనకు ఉందన్నారు. తాను ఎప్పటికీ అది మాత్రమే నమ్ముతానని విశాల్ చెప్పారు. దీంతో ఆయన చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సినిమా కోసం ఎలాంటి స్టంట్స్ అయినా సరే తానే స్వయంగా చేస్తానని విశాల్ అన్నారు. దీంతో ఇప్పటి వరకు చాలా గాయాలు అయ్యాయి అన్నారు. ఇప్పటివరకూ 119 కుట్లు పడ్డాయని విశాల్ చెప్పారు. తన సినిమాలకు డూప్ ఉండరని క్లారిటీ ఇచ్చారు. డూప్‌తో చేయించడం తనకు ఇష్టం లేదన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,